
గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సీ ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 93, ఎడిటర్,భీముడు నాయక్ పేజీలు : 12, వెల రూ. 1 శుక్రవారం - 03 - మే - 2024
PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


2

## తాజా ఫొటోలు విడుదల చేసిన ఇస్రో

జాబిల్లిపై మన ల్యాండర్, రోవర్ ఇప్పుడు ఎలా ఉన్నాయంటే..

చంద్రయాన్ -3 ప్రాజెక్టులో భాగంగా విక్రమ్, ప్రగ్యాన్ ల ప్రయోగం

చంద్రుడి ఉపరితలంపై సేఫ్ గా దిగిన ల్యాండర్

మిషన్ ను విజయవంతంగా పూర్తిచేసిన రోవర్


2

## సీబీఐ భారత ప్రభుత్వ నియంత్రణలో లేదు

సుప్రీంకోర్టుకు తెలిపిన కేంద్రం

పశ్చిమబెంగాల్‌లో సీబీఐ నమోదు చేసిన కేసులను సవాలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం

## నేటి నుంచి యథావిధిగా గులాబీ దళపతి కేసీఆర్ రోడ్ షో


మహబూబాబాద్‌లో రోడ్‌షో నిర్వహించి.. వరంగల్‌లో బస చేయాల్సి ఉంది.


2

హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు రోడ్‌షో శుక్రవారం నుంచి యథావిధిగా కొనసాగనున్నది. కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై కేంద్ర ఎన్నికల సంఘం 48 గంటల పాటు నిషేధం విధించిన విషయం తెలిసిందే. బుధవారం రాత్రి 8 గంటల నుంచి 48 గంటలు పాటు వర్తించేలా

# బాద్ షా ఎవరు..?

- ఆదివాసీల పట్టం కట్టేదెవరికి..
- ఆందరి చూపూ ఆ సామాజిక వర్గం వైపే..
- లక్ష ఓట్లు అటు ఇటైనా.. లక్ష్యం గోవిందా..
- పార్లమెంట్ ఎన్నికల పోరు రసవత్తరం
- పోటాపోటీ ప్రచారంతో ముచ్చటగా మూడు పార్టీలు






హైదరాబాద్: అడవుల జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల పోరు రసవత్తరంగా సాగుతోంది. పోటాపోటీ ప్రచారంతో ముచ్చటగా మూడు పార్టీలు సుడిగాలి పర్యటనలు చేస్తుండటంతో త్రిముఖ పోరు తప్పదన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. సిట్టింగ్ సీటును కాపాడుకునేందుకు బీజేపీ, గెలిచి నిలిచేందుకు బీఆర్ఎస్ , కొత్త ఆశలతో కాంగ్రెస్.. ముచ్చటగా మూడు పార్టీలు సై అంటే సై అంటూ దూసుకుపోతున్నాయి. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా ఆ రెండు సామాజిక వర్గాల ఆశీస్సులు గంప గుత్తగా దక్కితేనే విజయం సొంతమవుతుందన్న నేపథ్యంలో ఆ రెండు వర్గాల మద్దతుకోసం మూడు ప్రధాన పార్టీలు విశ్వప్రయత్నాలే చేస్తున్నాయి. ఇంతకీ ఆదివాసీల ఖిల్లా ఆదిలాబాద్ లో అభ్యర్థుల తలరాతలు మార్చే ఆ రెండు సామాజిక వర్గాలేవి.. గెలిపించి నిలబెట్టే తంత్రాలేవి. ఆదివాసీల ఖిల్లా ఆదిలాబాద్.. పేరుకు తగ్గట్టుగానే ఆదివాసీ ఓటు బ్యాంక్ ఆధిక్యంతో ఎస్టీ నియోజక వర్గంగా సాగుతోంది. 16,50,175 ఓట్లలో 25 శాతం ఓటు బ్యాంక్?తో నేతల తలరాతలు మార్చే సత్తాతో సాగితోంది గిరిజనం. ఇందులో తొమ్మిది తెగల ఆదివాసీల బలం 2.20 లక్షలైతే.. బంజారా సామాజిక వర్గ బలం 1.50 లక్షలుగా

## రాహుల్ గాంధీని ప్రధానిగా చేసేందుకు పాకిస్థాన్ తహతహలాడుతోంది

ప్రచార వీడియోను షేర్ చేస్తూ 'రాహుల్ గాంధీ ఆన్ ఫైర్' అని ట్వీట్ చేసిన పాక్ మాజీ మంత్రి

ఫవాద్ హుస్సేన్ వ్యాఖ్యల నేపథ్యంలో స్పందించిన ప్రధాని మోదీ


కాంగ్రెస్ యువరాజు కోసం పాక్ నేతలు ప్రార్థిస్తున్నారని ఎద్దేవా



ఢిల్లీ: రాహుల్ గాంధీని ప్రధానిని చేసేందుకు పాకిస్థాన్ తహతహలాడుతోందని ప్రధాని నరేంద్ర మోదీ ఎద్దేవా చేశారు. నిన్న రాహుల్ గాంధీపై పాక్ మాజీ మంత్రి ప్రశంసలు కురిపించారు. ఆయన వ్యాఖ్యల నేపథ్యంలో **మిగతా 2లో..**

## తెలుగు రాష్ట్రాల్లో పెరగనున్న ఎండ తీవ్రత, వడగాల్పులు..

పిల్లలు, గర్భిణీ స్త్రీలు జాగ్రత్త తీసుకోవాలని హెచ్చరిక..


2లో

అమరావతి/హైదరాబాద్: రోజు రోజుకీ భానుడు భగభగ మండుతున్నాడు. తెలుగు రాష్ట్రాలు నిప్పులకొలిమిని తలపిస్తున్నాయి. ఎన్నడూ లేనంతగా రికార్డ్ స్థాయిలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదౌతున్నాయి.

## రాహుల్ గాంధీని పొగిడిన పాక్ మాజీ మంత్రి..


2లో

పాక్ లో పోటీ చేస్తున్నాడా ఏంటి? అంటూ బీజేపీ ఎద్దేవా

రాహుల్ మాంచి ఫైర్ మీదున్నాడంటూ పాక్ నేత ట్వీట్

భారత్ లో ప్రస్తుత పరిస్థితిని చక్కగా వివరించాడని మెచ్చుకోలు

ఈ ట్వీట్ పై మండిపడుతున్న బీజేపీ వర్గాలు

# 'కూటమి' కోసమా..?
# బీజేపీ కోసమా?

- నిజానికి మోడీ వస్తే.. కూటమికి బలం పెరగాలి. కానీ.. సందేహాలు పెరిగేలా చేస్తున్నారు
- ఈ నెల 7న నేరుగా రాజమండ్రికి
- ఏడున దేశవ్యాప్తంగా మూడో దశ పోలింగ్ ఉంది
- సీఎం రమేష్ తరపున మోడీ ప్రచారం
- ప్రధాని స్పందిస్తారా? లేక.. చేతులు దులుపుకొంటారా?




అమరావతి: ఏపీలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రచారం చేసేందుకు.. ప్రధాని నరేంద్ర మోడీ వస్తున్నారు. ఆయన షెడ్యూల్‌పై డేట్లు కూడా ఖరారయ్యాయి. వాస్తవానికి ఈ నెల 5వ తేదీనే ఆయన వస్తున్నట్టు బీజేపీ నేతలు.. కూటమి అధినేత చంద్రబాబు కూడా ప్రకటించారు. కానీ, ఎందుకో.. షెడ్యూల్ మారింది. ఏడున దేశవ్యాప్తంగా మూడో దశ పోలింగ్ ఉందని చెబుతున్నారు. **మిగతా 2లో..**

## 'నవ సందేహాల' పేరుతో జగన్‌కు మరో లేఖ రాసిన షర్మిల


2లో

- నవ సందేహాల పేరుతో షర్మిల రెండో లేఖ
- 2.30 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న మీ హామీ ఏమయిందన్న షర్మిల

## శ్రీశైల క్షేత్రం పరిధిలో అమల్లోకి పూర్తిస్థాయి ప్లాస్టిక్ నిషేధం


2లో

- ప్లాస్టిక్ వాటర్ బాటిళ్ల స్థానంలో గాజు సీసాల విక్రయం
- ప్లాస్టిక్ కవర్లకు బదులు జ్యూట్ బ్యాగ్ లు, గుడ్డ సంచులు, కాగితపు కవర్లు
- భక్తుల వాహనాల తనిఖీ.. ఆలయ క్షేత్రంలో ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు

## నా ఊరికి వచ్చి నన్నే బెదిరిస్తావా?

# ఖబడ్దార్ ప్రధానమంత్రి

**- మోదీపై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్**



హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ఫైర్ అయ్యారు. ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. నా ఊరికి వచ్చి నన్నే బెదిరిస్తావా అంటూ మండిపడ్డారు. ఇంకా ఎంతకాలం భయపెట్టించి బతుకుతారని ప్రశ్నించారు. భయపెడితే భయపడడానికి ఎవరు సిద్ధంగా లేరు. భయపెట్టి పెత్తనం చెలాయించాలంటే నిజాం నవాబుకు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు.పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని జగిత్యాల జిల్లా కోరుట్లలో జరిగిన కాంగ్రెస్ జనజాతర బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. మండే ఎండలను సైతం లెక్కచేయకుండా భారీ సంఖ్యలో జనం హాజరయ్యారు. ప్రజల్ని ఉద్దేశించి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ తీరు, మోదీ, అమిత్ షా వైఖరిపై మండిపడ్డారు. రాజ్యాంగాన్ని మార్చొద్దని మాట్లాడితే కేసు పెట్టి భయపెట్టిస్తారా?

## జనసేనకు ఈసీ ఊరట- ఆ స్థానాల్లో గ్లాసు గుర్తు ఉండదు..




అమరావతి : ఏపీలో కూటమి పార్టీలకు కాస్త ఊరటనిచ్చే విషయం చెప్పింది ఈసీ. జనసేన గాజు గ్లాసు గుర్తు కేటాయింపుపై కీలక నిర్ణయం తీసుకుంది. గాజు గ్లాసు గుర్తు కేటాయింపుపై జనసేన హైకోర్టును ఆశ్రయించింది. మంగళవారం ఈ పిటిషన్ పై విచారణ జరగగా...ఈ విషయంపై 24 గంటల్లో ఈసీ తన నిర్ణయాన్ని తెలియజేస్తుందని హైకోర్టుకు ఈసీ న్యాయవాది చెప్పారు. తాజాగా బుధవారం ఈసీ గాజు గ్లాసు గుర్తు కేటాయింపుపై హైకోర్టుకు నివేదిక అందించింది.

# తాజా ఫొటోలు విడుదల చేసిన ఇస్రో

ఢిల్లీ: చంద్రయాన్ –3 మిషన్ లో భాగంగా భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) విక్రమ్ ల్యాండర్ ను, అందులో ప్రగ్యాన్ రోవర్ ను జాబిల్లిపైకి పంపించిన విషయం తెలిసిందే. చంద్రుడిపై విజయవంతంగా దిగి విక్రమ్ ల్యాండర్ చరిత్ర సృష్టించింది. ప్రగ్యాన్ రోవర్ బయటకు వచ్చి జాబిల్లి ఉపరితలం ఫొటోలను తీసి పంపించింది. చంద్రుడి ఉపరితలంపై నిర్ణీత ప్రదేశాన్ని చుట్టిరావడం కూడా సక్సెస్ ఫుల్ గా పూర్తిచేసింది. దీంతో చంద్రయాన్ – 3 విజయవంతమైందని ఇస్రో సైంటిస్టులు ప్రకటించారు. సుమారు పద్నాలుగు రోజుల పాటు విక్రమ్, ప్రగ్యాన్ లతో టచ్ లో ఉన్న ఇస్రో.. చంద్రుడిపై రాత్రి కాగానే వాటిని స్లీప్ మోడ్ లోకి పంపించింది. పక్షం రోజుల తర్వాత తిరిగి కాంటాక్ట్ అయ్యేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. జాబిల్లి ఉపరితలంపై రాత్రిపూట మైనస్ 200 డిగ్రీల దాకా ఉష్ణోగ్రతలు పడిపోతాయని, దీంతో విక్రమ్ ల్యాండర్, ప్రగ్యాన్ రోవర్ ల లోపల అమర్చిన పలు పరికరాలు దెబ్బతిన్నాయని తెలిపారు. సూర్యరశ్మితో సోలార్ ప్యానెళ్ల ద్వారా వాటిని రీచార్జ్ చేసేందుకు ప్రయత్నించినా ఉపయోగం లేకుండా పోయిందన్నారు. అయితే, విక్రమ్, ప్రగ్యాన్ ల ప్రయోగం వెనక తమ లక్ష్యం జాబిల్లిపై సేఫ్ గా ల్యాండవడమేనని, రోవర్ తో చిన్నపాటి ప్రయోగాలను విజయవంతంగా చేశామని వివరించారు. దీంతో చంద్రయాన్ – 3 ప్రయోగ లక్ష్యం నెరవేరిందన్నారు. ఇస్రో విజయానికి గుర్తుగా అవి రెండూ చంద్రుడి ఉపరితలంపై ఎప్పటికీ ఉండిపోతాయని తెలిపారు. తాజాగా విక్రమ్ ల్యాండర్ తో పాటు ప్రగ్యాన్ రోవర్ ను ఫొటోలు తీసినట్లు ఇస్రో వెల్లడించింది. గత నెల 15న అంతరిక్షంలో తిరుగుతున్న ఓ ఉపగ్రహం సాయంతో సుమారు 65 కిలోమీటర్ల దూరం నుంచి ఫొటోలు తీసినట్లు తెలిపింది. ఈ ఫొటోలను గురువారం మీడియాకు రిలీజ్ చేసింది. తమకు అప్పగించిన పనిని విజయవంతంగా పూర్తిచేసిన విక్రమ్ ల్యాండర్, ప్రగ్యాన్ రోవర్ లు జాబిల్లిపై శాశ్వతంగా రెస్ట్ తీసుకుంటున్నాయని క్యాప్షన్ జతచేసింది.

# సీబీఐ భారత ప్రభుత్వ నియంత్రణలో లేదు

ఢిల్లీ: కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ (సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్) భారత ప్రభుత్వ నియంత్రణలో లేదని సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుకు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వ నుంచి ముందస్తు అనుమతి తీసుకోకుండా అనేక కేసుల్లో సీబీఐ దర్యాప్తు జరపడాన్ని సవాలు చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసింది. సీబీఐకి సాధారణ సమ్మతిని రద్దు చేసినప్పటికీ రాష్ట్ర పరిధిలో సీబీఐ ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడంతో పాటు దర్యాప్తులు జరుపుతోందంటూ పేర్కొంది. ఈ పిటిషన్‌పై కేంద్ర ప్రభుత్వం ప్రాథమిక అభ్యంతరాన్ని వ్యక్తం చేసింది. కేంద్రం, రాష్ట్రాల మధ్య వివాదం విషయంలో సుప్రీంకోర్టు అసలు అధికార పరిధికి కట్టుబడి ఉండాలని సూచించే ఆర్టికల్ 131 ప్రకారం పశ్చిమ బెంగాల్ ఈ పిటిషన్ దాఖలు చేసింది. కేంద్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 131 సుప్రీంకోర్టుకు అత్యంత పవిత్రమైన అధికార పరిధి అందించిందని, దీనిని అతిక్రమణ, దుర్వినియోగానికి అనుమతించబోమని తుషార్ మెహతా చెప్పారు.పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తన పిటిషన్‌లో పేర్కొన్న కేసులను భారత ప్రభుత్వం నమోదు చేయలేదని, సీబీఐ నమోదు చేసిందని అన్నారు. దర్యాప్తు సంస్థ సీబీఐ.. కేంద్ర ప్రభుత్వం పరిధిలో లేదని వాదించారు. కాగా పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో దర్యాప్తు లేదా దాడులు నిర్వహించేందుకు సీబీఐకి ఉన్న సాధారణ సమ్మతిని పశ్చిమబెంగాల్ ప్రభుత్వం నవంబర్ 2018లో ఉపసంహరించుకుంది.

# రాహుల్ గాంధీని పొగిడిన పాక్ మాజీ మంత్రి..

ఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత, వయనాడ్ ఎంపీ రాహుల్ గాంధీపై పాకిస్థాన్ మాజీ మంత్రి సీహెచ్ ఫవాద్ హుస్సేన్ పొగడ్తలు కురిపించారు. రాహుల్ మాంచి ఫైర్ మీదున్నాడంటూ ట్వీట్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల వేళ భారత్ లో ఏం జరుగుతోందనేది ఆయన చాలా చక్కగా వివరించాడని ఫవాద్ హుస్సేన్ మెచ్చుకున్నారు. ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ కావాలని ఆయన చెప్పారు. ఇక ఈ ట్వీట్ పై బీజేపీ నేతలు మండిపడుతున్నారు. రాహుల్ గాంధీ పాకిస్థాన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారా ఏంటి..? అంటూ వ్యంగ్యంగా స్పందిస్తున్నారు. ఈ వీడియో క్లిప్ లో రాహుల్ గాంధీ ప్రధాని మోదీని విమర్శించడం కనిపించింది. అయోధ్య రామ మందిర నిర్మాణాన్ని ప్రశ్నిస్తూ రాహుల్ గాంధీ మాట్లాడిన వీడియో క్లిప్ కూడా ఉంది. కాగా, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో నుంచి, ఎన్నికల ప్రసంగాల దాకా అన్నింట్లోనూ ముస్లింలీగ్ అవశేషాలు కనిపిస్తున్నాయంటూ బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవీయ మండిపడ్డారు. మరో నేత ఇంకో అడుగు ముందుకేసి.. 'కాంగ్రెస్ కే హాత్, పాకిస్థాన్ కే సాథ్' అంటూ ట్వీట్ చేశారు. బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా ఈమేరకు ట్వీట్ చేస్తూ.. "కాంగ్రెస్ పార్టీ అభిమానిని అంటూ హఫీజ్ సయీద్ గతంలో వెల్లడించాడు, మణి అయ్యర్ పాకిస్థాన్ కు వెళ్లి మరీ మన ప్రధాని మోదీని కించపరిచారు.. పాకిస్థాన్ జిందాబాద్ అంటూ కాంగ్రెస్ లీడర్లు నినదించడం కూడా మనమంతా చూశాం.. బీకే హరిప్రసాద్ వంటి నేతలు బహిరంగంగానే పాకిస్థాన్ తరఫున వకాల్తా పుచ్చుకుని మాట్లాడుతారు.. సమయం, సందర్భం వస్తే పాకిస్థానీ ఉగ్రవాదులను కూడా సపోర్ట్ చేస్తారు" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ తో కాంగ్రెస్ పార్టీకి ఉన్న బంధం, ఒప్పందాల వివరాలను బయటపెట్టాలంటూ డిమాండ్ చేశారు.

# 'నవ సందేహాల' పేరుతో జగన్‌కు మరో లేఖ రాసిన షర్మిల

అమరావతి: తన సోదరుడు, సీఎం జగన్ కు ఏపీసీసీ చీఫ్ షర్మిల మరో బహిరంగ లేఖను రాశారు. 'నవ సందేహాలు' పేరుతో ఇప్పటికే షర్మిల ఒక లేఖ రాసిన సంగతి తెలిసిందే. తాజాగా ఆమె మరో లేఖను సంధించారు. లేఖలో తాను లేవనెత్తిన తొమ్మిది ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.

షర్మిల నవ సందేహాలు ఇవే... 25 మంది ఎంపీలను ఇస్తే ప్రత్యేక హోదా తెస్తామని అన్నారు. మీరు చేసిందేమిటి?, 2.30 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న మీ హామీ ఏమయింది?, ప్రతి ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ ఇస్తామన్నారు. ఎందుకు ఇవ్వలేదు?, నిరుద్యోగులు 7.7 శాతం పెరగడం మీ ప్రభుత్వ వైఫల్యం కాదా?, 23 వేలతో మెగా డీఎస్సీ అన్నారు. 6 వేలతో దగా డీఎస్సీ ఎందుకు వేశారు?, యూనివర్శిటీల్లో ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టులు ఎందుకు భర్తీ చేయలేదు?, గ్రూప్–2 కింద ఒక్క ఉద్యోగం కూడా ఎందుకు భర్తీ చేయలేదు?, యువత ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు ఎందుకు వెళ్తున్నారు?, జాబు రావాలంటే మీ పాలన పోవాలి అని అంగీకరిస్తారా?.

## శ్రీశైల క్షేత్రం పరిధిలో అమల్లోకి
# పూర్తిస్థాయి ప్లాస్టిక్ నిషేధం

శ్రీశైలం: ఆంధ్రప్రదేశ్ లోని శ్రీశైల క్షేత్రం పరిధిలో పూర్తిస్థాయిలో ప్లాస్టిక్ నిషేధం అమల్లోకి వచ్చింది. నిన్నటి నుంచి అంటే మే ఒకటో తేదీ నుంచి అధికారులు ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని బ్యాన్ చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా శ్రీశైల మహాక్షేత్రాన్ని ప్లాస్టిక్ రహిత క్షేత్రంగా తీర్చిదిద్దాలని ఈ నిర్ణయం తీసుకున్నారు. దేవస్థానం బోర్డు ఆదేశంతో పారిశుధ్య సిబ్బంది రంగంలోకి దిగారు. చెక్‌పోస్టు పరిసరాల్లో పడి ఉన్న ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లతోపాటు చెత్తను తొలగించి ఆ ప్రాంతాన్ని శుభ్రపరుస్తున్నారు. అలాగే దైవ దర్శనానికి వచ్చే భక్తుల వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ప్లాస్టిక్ బాటిళ్లను ఎవరూ క్షేత్ర పరిధిలోకి తీసుకురాకుండా కట్టుదిట్టంగా ప్లాక్టిక్ బ్యాన్ ను అమలు చేస్తున్నారు. ప్లాస్టిక్ నిషేధంపై ఆలయ అధికారులు, అటవీ శాఖ ఉన్నతాధికారులు ఇప్పటికే స్థానిక వ్యాపారులు, హోటల్ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, అటవీ జంతువుల సంరక్షణ కోసం ప్లాస్టిక్ మంచినీటి సీసాలకు బదులుగా గాజు సీసాలనే విక్రయించాలని స్పష్టం చేశారు. అలాగే మట్టి, స్టీల్, రాగితో తయారైన బాటిళ్లను కూడా విక్రయించవచ్చని సూచించారు. అలాగే ప్లాస్టిక్ కవర్లకు బదులుగా కాగితపు కవర్లు, గుడ్డ సంచులు, జూట్ బ్యాగులు ఉపయోగించాలన్నారు. ప్లాస్టిక్ నిషేధంపై దేవస్థానానికి సహకరించాలని స్థానికులు, వ్యాపారులు, హోటళ్లు, సత్రాల నిర్వాహకులను కోరారు.

# నేటి నుంచి యథావిధిగా గులాబీ దళపతి కేసీఆర్ రోడ్ షో


మొదటి పేజి తరువాయి

ఉత్తర్వులు జారీ చేసింది. నిషేధం అమలులో ఉన్న సమయంలో బహిరంగ సభలు, ప్రదర్శనలు, ర్యాలీలు, ఇంటర్వ్యూలు, రోడ్‌షోలు, మీడియాలో బహిరంగంగా మాట్లాడొద్దని సూచించింది. అదే సమయంలో ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాలు, ప్రింట్ మీడియాల ద్వారా ఎక్కడా ఎలాంటి ప్రచారం నిర్వహించకూడదని చెప్పింది. మహబూబాబాద్ పట్టణంలో ప్రచారంలో ఉండగా ఎన్నికల సంఘం అధికారులు కేసీఆర్ బస్‌యాత్ర వద్దకు చేరుకొని ఉత్తర్వులు అందజేశారు. ఎన్నికల సంఘం సూచనల మేరకు బుధవారం రాత్రి 8 గంటలకు ముందుగానే కేసీఆర్ ముగించుకొని ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలోని నివాసానికి వెళ్లిపోయారు. షెడ్యూల్ ప్రకారం.. మహబూబాద్‌లో రోడ్‌షో నిర్వహించి.. వరంగల్‌లో బస చేయాల్సి ఉంది. వరంగల్ నుంచి తొమ్మిదో రోజు గురువారం కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో రోడ్ షో నిర్వహించి.. వీణవంకలో బస చేయాల్సింది. ఎన్నికల సంఘం విధించిన గడువు ముగిసిన అనంతరం శుక్రవారం నుంచి కేసీఆర్ యథావిధిగా రోడ్‌షో నిర్వహించనున్నారు. శుక్రవారం 8 గంటల తర్వాత పెద్దపల్లి జిల్లా రామగుండంలో బస్‌యాత్ర కొనసాగించి.. అదే రోజు రాత్రి రామగుండంలోనే బస చేయనున్నారు. శనివారం జగిత్యాల జిల్లాలో రోడ్ నిర్వహించి.. అక్కడే బస చేస్తారు.

# తెలుగు రాష్ట్రాల్లో పెరగనున్న ఎండ తీవ్రత, వడగాల్పులు..

మొదటి పేజి తరువాయి

ఇప్పటికే 46 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు మరో 4 రోజుల్లో 49కి చేరొచ్చని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. నెలాఖరు వరకు జాగ్రత్తగా ఉండాలని వైద్యశాఖలు కూడా హెచ్చరించాయి. ఎల్ నినో ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు రోజుకో రికార్డు సృష్టిస్తున్నాయి. భానుడు నిప్పులు చెరుగుతుండటంతో ఎండ తీవ్రత మరింత పెరిగింది. తెలంగాణలో పలుచోట్ల 46 డిగ్రీలకు మించి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏప్రిల్ 30వ తేదీ ఉష్ణోగ్రతల్లో పదేళ్ల కాలంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాబోయే 4 రోజుల్లో ఎండ తీవ్రత కొనసాగుతుందని, వడగాలులు వీస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఎండల తీవ్రత కారణంగా పిల్లలు, గర్భిణీ స్త్రీలు, వృద్ధులు బయటకు వెళ్లొద్దని వైద్యులు సూచిస్తున్నారు. వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు. మంచినీళ్లు, మజ్జిగ, ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచుకోవాలని సూచిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎండలు మండుతున్నాయి. వేడి, ఉక్కపోతతో జనం అల్లాడిపోతున్నారు. ఈ నెలలో 48 నుండి 49 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. వడగాల్పుల కారణంగా ఉదయం 11 నుంచి సాయంత్రం 4 వరకు ఇళ్లలోంచి బయటకు రావొద్దని సూచిస్తున్నారు.




# బాద్ షా ఎవరు..?

బంజారా సామాజిక వర్గ బలం 1.50 లక్షలుగా ఉండటంతో.. ఈ రెండు సామాజిక వర్గాలను ఒక్క తాటిపైకి తెచ్చి గంపగుత్తగా ఓటు బ్యాంకును తమ ఖాతాలో వేసుకోవడం అంత ఈజీ కాదన్న టాక్ నడుస్తోంది. కారణం ఆదివాసీ – బంజారా?ల మధ్య గత కొంత కాలంగా కోల్డ్ వార్ కొనసాగుతుండటం.. తాజా పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధాన పార్టీలేవి బంజారా నేతలకు అవకాశం కల్పించకపోవడం. దీంతో నివురుగప్పిన నిప్పులా సాగుతున్న బంజారా సామాజిక వర్గం ఉప్పెనలా ముంచి ఏ పార్టీ కొంప కొల్లేరు చేస్తుందో అన్న ఆందోళన రాజకీయ వర్గాల్లో కనిపిస్తోంది. మరో వైపు తొమ్మిది తెగలతో కొనసాగుతున్న ఆదివాసీలను ఐక్యం చేసి గంపగుత్తగా ఓటు బ్యాంకును సొంతం చేసుకోవడం కూడా అంత ఈజీ కాకపోవడంతో.. ఆదివాసీల ఖిల్లాను హస్తగతం చేసుకునేందుకు ఎర్రని ఎండలను సైతం లెక్క చేయకుండా చెమటోడ్చక తప్పని పరిస్థితి అన్ని పార్టీలది. అయితే ఈ ఎన్నికల్లో మూడు పార్టీలు కూడా ఆదివాసీ నేతకు.. అందులో గోండు సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థికే పట్టం కట్టడంతో.. ఏ నేతకు జై కొట్టాలో తెలియక ఆదివాసీ సమాజం అయోమయంలో పడిపోయింది. గత 2019 పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ తరుపున పోటీ చేసిన సోయం బాపురావును భుజాలపై మోసి గెలిపించుకున్న ఆదివాసీ సామాజిక వర్గం మారిన రాజకీయ పరిణామాలకు తోడు.. ప్రధాన పార్టీల అభ్యర్థులందరు ఆదివాసీ నేతలే కావడంతో గంపగుత్తగా ఒక వైపే నిలిచే అవకాశాలు కష్టమే అన్న టాక్ వినిపిస్తోంది. అయితే ఆదివాసీల కోసం పోరాటాలు చేసిన నేతల్లో ముందు వరుసలో ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కు వైపే ఆదివాసీ సమాజం నిలుస్తున్నట్టు తెలుస్తోంది. అయితే ఇదే సమయంలో బంజారా సమాజం మరో వైపు నిలుస్తుండటంతో గెలుపు అంత ఈజీ కాదన్న టాక్ నడుస్తోంది. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో ఆదిలాబాద్ పార్లమెంట్ పరిదిలోని ఏడునియోజక వర్గాల్లో బీఆర్ఎస్ కేవలం ఆసిఫాబాద్, బోథ్ నియోజకవర్గాలను మాత్రం సొంతం చేసుకోవడం.. ఆ రెండు నియోజక వర్గాలు కూడా ఎస్టీ రిజర్వ్ నియోజకవర్గాలే కావడంతో పార్లమెంట్ ఎన్నికల్లోను ఎస్టీ సామాజిక వర్గం తమ వైపే నిలుస్తుందన్న భారీ ఆశలతో ఉంది బీఆర్ఎస్. అయితే కాంగ్రెస్ మాత్రం ఒకే ఒక్క ఖానాపూర్ సీటును గెలుచుకున్నప్పటికి.. గెలిచిన ఆ ఒక్క నేత ఆదివాసీ ఉద్యమకారుడే కావడంతో గిరిజన ఓటర్ల బలం బలగం తమకే ఉందంటూ చెప్పుకొస్తోంది కాంగ్రెస్. మరో వైపు ఆదిలాబాద్ పార్లమెంట్ హస్తం గెలుపు బాధ్యతలు భుజానకెత్తుకున్న మంత్రి సీతక్క.. తమ సామాజిక వర్గ ఓట్లను గంప గుత్తగా కైవసం చేసుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తుండటం.. అభ్యర్థి ఆత్రం సుగుణ సైతం ఆదివాసీ ఉద్యమకారురాలు కావడంతో తమకే ఎక్కువ అవకాశాలు అన్న ఆశభావం వ్యక్తం చేస్తోంది కాంగ్రెస్. అయితే బీజేపీ నేత గోడెం నగేష్ బలమైన ఆదివాసీ నాయకుడే అయినా ఆదివాసీ ఉద్యమంలో అంటీముంటనట్టుగానే సాగాడన్న అపవాదుతో ఆ సామాజిక వర్గం దూరంగానే ఉంటూ వస్తోంది. అయితే అనూహ్యంగా మోడీమానియాతో బంజారా సామాజిక వర్గం బీజేపీ వైపు నిలుస్తుందన్న టాక్ నేపథ్యంలో ముచ్చటగా మూడు పార్టీలు ఆదివాసీ ఓట్లను చీల్చుకుని బంజారా ఓట్లు బీజేపీ చేజిక్కుంచుకుంటే కాషాయానికి ఆదివాసీల ఖిల్లాలో తిరుగుండదనే చర్చ సాగుతోంది. అయితే ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలోని 16,50,175 లక్షల ఓట్లలో మైనారిటీ బలం సైతం 1.50 లక్షల ఓటర్లు ఉండటం.. ఈ ఓట్లలలో ఒక్క శాతం ఓటు బ్యాంకు కూడా బీజేపీకి దక్కే అవకాశం లేదని తెలుస్తోంది. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో 4,48,961 ఓట్లను సాధించుకున్న బీజేపీ.. పార్లమెంట్ ఎన్నికల్లో ఈ టార్గెట్?ను క్రాస్ చేస్తుందా లేక మారిన పరిణామాలతో ఓట్లను నష్టం పోతుందో చూడాలి. మరో వైపు అసెంబ్లీ ఎన్నికల్లో 4,65,476 ఓట్లను సాధించిన బీఆర్ఎస్ కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్?తో క్యాడర్?ను కోల్పోయి ఢీలా పడగా.. శాసనసభ ఎన్నికల్లో కేవలం ఒక్క ఖానాపూర్?ను మాత్రమే కైవసం చేసుకుని ఏడు నియోజక వర్గాల్లో 2,25,286 ఓటు బ్యాంక్ ను మాత్రమే దక్కించుకున్న కాంగ్రెస్.. గోడ దూకొచ్చిన కీలక నేతల బలంతో ఆదివాసీల అండదండలతో గెలిచి నిలుస్తుందో చూడాలి.

# 'కూటమి' కోసమా..? బీజేపీ కోసమా?

మొదటి పేజి తరువాయి

ఇది కూడా కారణమే కావొచ్చు. ఏదేమైనా.. ప్రధాని మోదీ రాక అయితే ఖాయమైంది. ! మోదీ రాక షెడ్యూల్ ప్రకారం చూస్తే.. ఆయన ఈ నెల 7న నేరుగా రాజమండ్రి వస్తున్నారు. అది కూడా.. సాయంత్రం 4 గంటలకు వస్తారు. ఆ తర్వాత.. ఆయన బీజేపీ అభ్యర్థి, రాష్ట్ర చీఫ్ పురందేశ్వరి పక్షాన ప్రచారం చేయనున్నారు. అనంతరం.. అక్కడ నుంచి నేరుగా.. విశాఖకు వెళ్లనున్నారు. ఇక్కడ రెండు పార్లమెంటు నియోజకవర్గాలు ఉన్నాయి. ఒకటి విశాఖ, రెండు అనకాపల్లి. విశాఖలో టీడీపీ అభ్యర్థి శ్రీభరత్ పోటీ చేస్తున్నారు. అనకాపల్లిలో బీజేపీ అభ్యర్థి సీఎం రమేష్ పోటీలో ఉన్నారు. మరి ప్రధాని రెండు చోట్ల ప్రచారం చేయనున్నారా? అంటే.. షెడ్యూల్ ప్రకారం.. ఆయన అనకాపల్లికే పరిమితమయ్యారు. ఇక్కడ సీఎం రమేష్ తరపున మోదీ ప్రచారం చేస్తారు.8వ తేదీ షెడ్యూల్ లోనూ బీజేపీ నేతలకే ప్రచారానికి ఆయన పరిమితమయ్యారు. అనకాపల్లి నేరుగా ఆయన రాజంపేట ఎంపీ అభ్యర్థి, బీజేపీ నేత, మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి తరపున ప్రచారం చేస్తున్నారు. అనంతరం విజయవాడ వచ్చి.. బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి తరఫున ప్రచారం చేస్తారట. ప్రధాని వస్తున్నారు.. సరే.. కానీ.. ఇక్కడ కూటమి పక్షాన ఆయన ప్రచారం చేయకుండా.. కేవలం బీజేపీ అభ్యర్థుల ప్రచారానికే పరిమితం కావడంతో రాజకీయంగా ఇది చర్చనీయాంశంగా మారింది. నిజానికి మోదీ వస్తే.. కూటమికి బలం పెరగాలి. కానీ.. సందేహాలు పెరిగేలా చేస్తున్నారు. మరోవైపు.. మోదీ రాక నేపథ్యంలో మరో బిగ్ డౌట్ కూడా వస్తోంది. కూటమి ఇచ్చిన మేనిఫెస్టోపై ఆయన రియాక్ట్ అవుతారనేది ప్రశ్న. ఇప్పటి వరకు దీనిని బీజేపీ ఓన్ చేసుకోలేదు. ఈ క్రమంలో ప్రధాని స్పందిస్తారా? లేక.. చేతులు దులుపుకొంటారా? అనేది చూడాలి.

# రాహుల్ గాంధీని ప్రధానిగా చేసేందుకు పాకిస్థాన్ తహతహలాడుతోంది

ఢిల్లీ: రాహుల్ గాంధీని ప్రధానిని చేసేందుకు పాకిస్థాన్ తహతహలాడుతోందని ప్రధాని నరేంద్ర మోదీ ఎద్దేవా చేశారు. నిన్న రాహుల్ గాంధీపై పాక్ మాజీ మంత్రి ప్రశంసలు కురిపించారు. ఆయన వ్యాఖ్యల నేపథ్యంలో ప్రధాని గురువారం స్పందించారు. గుజరాత్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని మాట్లాడుతూ... కాంగ్రెస్ యువరాజు కోసం దాయాది పాక్ నేతలు కూడా ప్రార్థనలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, పాక్ మధ్య బంధం మరోసారి తేటతెల్లమైందన్నారు. దేశంలో కాంగ్రెస్ నానాటికి బలహీనపడుతోందని, ఇక్కడ కాంగ్రెస్ దిగజారిపోతుంటే పాకిస్థాన్ కన్నీళ్లు పెట్టుకుంటోందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ పాక్ అభిమాని అని... దీంతో రాహుల్ గాంధీని ప్రధానిగా చేయాలని ఉవ్విళ్లూరుతోందని చురక అంటించారు. భారత్ బలహీనంగా ఉండాలని మన శత్రువులు కోరుకుంటారని పేర్కొన్నారు. 2014కు ముందు ఉన్న ప్రభుత్వం మరోసారి రావాలని దాయాది దేశం కోరుకుంటోందన్నారు. రాహుల్ గాంధీపై పాకిస్థాన్ మాజీ మంత్రి ఫవాద్ హుస్సేన్ చౌదరి ప్రశంసలు కురిపించారు. ఎన్నికల ప్రచారంలో రాహుల్ ప్రసంగించిన వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ 'రాహుల్ ఆన్ ఫైర్' అని ట్వీట్ చేశారు. ఫవాద్ పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ కేబినెట్లో పని చేశారు.

# ఇదెక్కడి చోద్యం..ఎన్నికల సంఘమా.. నీకిది న్యాయమా..?



హైదరాబాద్ : ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన మన భారత దేశాన్ని ఏదో పెద్ద శనిగ్రహం పట్టి పీడిస్తోంది. ప్రపంచానికి ఓటు హక్కు విలువను తెలియజెప్పిన మన దేశం ఇప్పుడు ఏదో ఒక ఆశ చూపితే తప్ప ఓటు వేయని ఓటర్లతో నిండిపోయి సర్వనాశనమయ్యే దిశగా వెళ్తోంది. రాజకీయ నాయకులు ఓటర్లకి తాయిలాల ఎరచూపి ఓట్లు వేయించుకోవడంతో ప్రారంభమైన ఈ జాడ్యం, ఇప్పుడు తాయిలాలు ఇస్తే తప్ప ఓటు వేయం అని ఓటర్లు చెప్పే పరిస్థితి వరకు పరిస్థితి దిగజారింది. ఎవరో ఒక రాజకీయ నాయకుడు డబ్బు ఇస్తే, విశ్వాసంతో అతనికే ఓటు వేసే పరిస్థితి నుంచి, అందరి దగ్గర డబ్బు తీసుకుని వేస్తే ఏ ఒక్కరికో.. లేక ఎవరికీ ఓటు వేయకుండా ఊరుకునే పరిస్థితికి ఓటర్లు చేరుకున్నారు. ఓటు వేయడం అనేది హక్కు, బాధ్యత అనే విషయం మరచిపోయి పథకాలు ఇస్తేనే, తాయిలాలు ప్రకటిస్తేనే ఓటు వేస్తామని చెప్పే దౌర్భాగ్య స్థితికి ఎన్నికల వ్యవస్థ చేరుకుంది. ఇప్పుడు చాలామంది ఓటర్లు ఎలా తయారయ్యారంటే, పథకాల ద్వారా డబ్బు ఇవ్వాలి, ఎలక్షన్లు వచ్చినప్పుడు.ఓటు వేయడానికి డబ్బు ఇవ్వాలి. ఇందులో ఓటర్లకు డబ్బు ఎరచూపే రాజకీయ నాయకులది తప్పా.. ఓటుకోసం డబ్బు ఆశించే ఓటర్లది తప్పా అంటే, అది 'విత్తుముందా.. చెట్టుముందా' అనే ప్రశ్నకంటే సంక్లిష్టమైన ప్రశ్న అవుతుంది.ఎలక్షన్ల వ్యవస్థలో రాజకీయ నాయకులు, ఓటర్ల మధ్య ఇలాంటి కానుకల బంధం కొనసాగుతూ, ప్రజాస్వామ్య విలువలను ఒకవైపు ప్రశ్నార్థకంలో పడేస్తుంటే, మరోవైపు ఎన్నికల కమిషన్ కూడా ఓటర్లకు తాయిలాలు ఇచ్చే కార్యక్రమానికి తెరతీసింది. ఓటు వేసేలా ఓటర్లలో చైతన్యం కలిగించేలా కార్యక్రమాలు నిర్వహిస్తే ఓకేగానీ, ఓటు వేయండి, కానుకలు ఇస్తాం అని సాక్షాత్తూ ఎన్నికల కమిషనే అంటూ వుండటం ఘోరం.. దారుణం.. అన్యాయం.మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఓటర్లను ఓటు వేసేలా చేయడానికి ఆ రాష్ట్ర ఎన్నికల సంఘం 'ఓటు వేయండి.. బహుమతులు పొందండి' అటూ ఒక కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం ప్రకారం, ఓటు వేసిన ఓటర్లకు లక్కీ డ్రా ద్వారా డైమండ్ రింగ్‌లు గెలుచుకునే సదవకాశాన్ని ఇస్తోంది. ఓటర్లు ఓటు వేసిన తర్వాత పోలింగ్ కేంద్రం బయటకి వచ్చి, తమ చేతికి వున్న ఇంకు గుర్తును చూపించి, లాటరీలో తమ పేరు నమోదు చేసుకోవాలి. ఇలా రెండు గంటలకోసారి లాటరీ తీసి, ఈ రెండు గంటల్లో ఓటు వేసిన వారికి ఒక డైమండ్ రింగ్ ఇస్తారు. భోపాల్ నియోజకవర్గంలో ఈనెల 7వ తేదీన మూడో విడత పోలింగ్ జరగనుంది. రెండు విడతల్లో తక్కువ పోలింగ్ నమోదైన నేపథ్యంలో మూడో విడత పోలింగ్ శాతాన్ని పెంచడానికి అక్కడి ఎన్నికల కమిషన్ ఈ డైమండ్ రింగ్ కార్యక్రమాన్ని చేపట్టింది. ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టిన ఎన్నికల కమిషన్‌ని ఏమనాలో అర్థంకావడం లేదని ప్రజాస్వామ్యవాదులు అంటున్నారు.

# నా ఊరికి వచ్చి నన్నే బెదిరిస్తావా? ఖబడ్దార్ ప్రధానమంత్రి

అని ప్రశ్నించారు. తాను మాట్లాడింది నచ్చితే విను..నచ్చకపోతే నా ఇష్టం అని ప్రజల్ని ఓట్లడుగు అని సూచించారు. ప్రజలు ఎవరి పక్షాన నిలుస్తారో తెలుస్తుందన్నారు. గుజరాత్ ఆధిపత్యం..తెలంగాణ పౌరుషం గెలుస్తుందో చూస్తామన్నారు. అలా కాకుండా ఈడీ, సీబీఐలతో బెదిరిస్తున్నట్లు తనను కేసులతో బెదిరిస్తున్నారా? అని ప్రశ్నించారు.

**తెలంగాణకు బీజేపీ ఇచ్చింది గాడిద గుడ్డు**

కేసులకు రేవంత్ రెడ్డి భయపడతాడా?.. తనపై కేసులుపెట్టి జైల్ కు పంపిన కేసీఆర్ ను బొందపెట్టాం.. అక్రమ కేసులతో వేధిస్తే కేసీఆర్ నడుము ఇరగపడి ఇంట్లో పుడకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. మీకు దిల్లీలో ఈడీ, సీబీఐ ఉండవచ్చు కానీ తనకు నాలుగున్నర కోట్ల మంది తెలంగాణ ప్రజలు అండగా ఉన్నారని తెలిపారు. రిజర్వేషన్ లను రద్దు చేయాలని కుట్ర చేయలేదంటున్నారు.. ఆధారాలు మీడియాకు విడుదల చేస్తానని స్పష్టం చేశారు. రాష్ట్రపతి ప్రసంగంలో రిజర్వేషన్ రద్దు అంశాన్ని ప్రస్తావించారని స్పష్టం చేశారు. తెలంగాణకు వస్తున్న అమిత్ షా ...బీసీ జనగణను ఎందుకు అడ్డుకుంటున్నారో? బీసీ రిజర్వేషన్ లను ఎందుకు పెంచడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. నీవు భయపెడితే భయపడేవారు ఎవ్వరూ లేరు.. బీజేపీ తెలంగాణకు ఏమిచ్చిందంటే గాడిద గుడ్డు తప్ప ఏమీ ఇవ్వలేదన్నారు. మోదీతెలంగాణకు వచ్చి ఏం తెచ్చిందు అంటే గాడిద గుడ్డు అంటూ నినాదాలు చేయించారు రేవంత్ రెడ్డి.

**ఆశామాషీ ఎన్నికలు కాదు**

పార్లమెంట్ ఎన్నికలు ఆశామాషీ ఎన్నికలు కాదన్నారు సీఎం రేవంత్ రెడ్డి. 18వ పార్లమెంట్ ఎన్నికల్లో గతంలో కంటే ఈసారి ప్రత్యేక పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. 400 సీట్లు గెలిచి రాజ్యాంగాన్ని రిజర్వేషన్ లను రద్దు చేయాలని బీజేపీ చూస్తుందని



ఆరోపించారు. మోదీ హాయాంలో దళితులు, గిరిజనులకు బలహీన వర్గాలకు ఎలాంటి న్యాయం జరగలేదన్నారు. మోదీ దేశాన్ని అదానీ, అంబానీ కార్పొరేట్ శక్తులకు అమ్ముతున్నారని ఆరోపించారు. పార్లమెంట్ లో 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని సమూలంగా మార్చి రిజర్వేషన్ లను రద్దు చేయాలని బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ఆనాడు రిజర్వేషన్ లు కల్పించడంతోనే చాలామంది దళితులు గిరిజనులు ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు అయ్యారని తెలిపారు. వారి రహస్య ఏజెండా మీద తాను మాట్లాడితే దిల్లీలో కేసు పెట్టారని తెలిపారు. ఫిర్యాదుదారుడు కేంద్ర హోంమంత్రి అమిత్ షా అని చెప్పారు. తాను మాట్లాడింది తప్పు అయితే ఇక్కడి బీజేపీ నాయకులు ఎందుకు ఫిర్యాదు చేయలేదని ప్రశ్నించారు. తెలంగాణలో కేసు ఎందుకు పెట్టలేదన్నారు.

**కాంగ్రెస్ గెలిస్తే జీవన్ రెడ్డి కేంద్రమంత్రి**

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే బీసీ జనగనణ చేసి బీసీలకు న్యాయం చేస్తామని స్పష్టం చేశారు సీఎం రేవంత్ రెడ్డి. నిజామాబాద్ నుంచి ఎంపీగా పోటీ చేస్తున్న జీవన్ రెడ్డిని గెలిపిస్తే కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి అవుతారని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో జగిత్యాల నుంచి జీవన్ రెడ్డి గెలిస్తే రాష్ట్ర మంత్రివర్గంలోకి తీసుకునే వాడినని తెలిపారు. ఇప్పటికైనా పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్ రెడ్డిని ఎంపీగా గెలిపిస్తే కేంద్ర మంత్రిని చేస్తామని చెప్పారు. జీవన్ రెడ్డిని కరీంనగర్ నుంచి పోటీ చేయాలని చెప్పారు...కానీ ఆయన తనకు జన్మనిచ్చిన జగిత్యాల నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో ఉంటుందని అక్కడి నుంచి పోటీ చేస్తానని చెప్పడంతో నిజామాబాద్ నుంచి బరిలోకి దింపామని తెలిపారు.

**జగిత్యాలకు మామిడి పరిశోధన కేంద్రం**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పులివెందులకు దీటుగా అభివృద్ధి చేసిన జగిత్యాలకు రాష్ట్ర ప్రభుత్వం మామిడి పరిశోధన కేంద్రంతోపాటు ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి కోరారు. అదే విధంగా జగిత్యాలలో హార్టికల్చర్ కళాశాల ఏర్పాటు చేయాలని సీఎంకు విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి అంటే సిరిసిల్ల సిద్దిపేటే కాదు...ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పులివెందులకు ధీటుగా జగిత్యాలను అభివృద్ధి చేశానని చెప్పారు.

# జనసేనకు ఈసీ ఊరట- ఆ స్థానాల్లో గ్లాసు గుర్తు ఉండదు..

మొదటి పేజి తరువాయి




ఈ నివేదికలో జనసేన పార్టీ పోటీ చేసి ఎంపీ స్థానాల్లో(కాకినాడ, మచిలీపట్నం) అసెంబ్లీ స్థానాల్లో ఇతరులకు గాజు గ్లాసు గుర్తు కేటాయించబోమని కోర్టుకు తెలిపింది. అదేవిధంగా జనసేన పోటీ చేస్తున్న 21 అసెంబ్లీ స్థానాల పరిధిలోని పార్లమెంట్ స్థానాల్లో ఇతరులకు గాజు గ్లాసు గుర్తును కేటాయించబోమని ఈసీ తెలిపింది. గుర్తింపు పొందని పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులకు ఈ స్థానాల్లో గాజు గ్లాసు గుర్తు కేటాయించమని ఈసీ పేర్కొంది. దీంతో జనసేన ఇబ్బందులు తొలుగుతాయని ఈసీ అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ వివరాలు నమోదు చేసుకున్న హైకోర్టు విచారణను ముగించింది.అయితే తాము పోటీ చేసే స్థానాల్లో మాత్రమే కాకుండా మిగతా అన్ని పార్లమెంట్, అసెంబ్లీ స్థానాల్లో కూడా గాజు గ్లాసు గుర్తును ఇతరులకు కేటాయించొద్దని జనసేనహైకోర్టును అభ్యర్థించింది. గాజు గ్లాసు గుర్తును ఈసీ ఫ్రీ సింబల్ జాబితాలో చేర్చడంతో అలా అన్ని చోట్ల సాధ్యం కాదనే అభిప్రాయాన్ని కోర్టు వ్యక్తం చేసింది. ఈసీ నివేదిక మేరకు జనసేన పిటిషన్ పై విచారణను ముగించింది. అయితే ఈసీ నిర్ణయంపై జనసేనకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే మరో పిటిషన్ దాఖలు చేసుకోవాలని సూచించింది. దీంతో జనసేనకు కాస్త ఊరట లభించినట్లైంది.

జనసేన పోటీ చేసే చోట కామన్ సింబల్.... కేంద్ర ఎన్నికల సంఘం ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో జనసేనకు గాజు గ్లాసు గుర్తును కామన్ సింబల్ గా కేటాయించింది. అంటే జనసేన అభ్యర్థులు పోటీ చేసే స్థానాల్లో గాజు గ్లాసు గుర్తును కేటాయించారు. అయితే గాజు గ్లాసుగుర్తును ఈసీ ఫ్రీ సింబల్ జాబితాలో చేర్చింది. దీంతో ఈ సింబల్ కోసం స్వతంత్రులు, రెబల్ అభ్యర్థులు పోటీ పడ్డారు. నామినేషన్ల విత్ డ్రా ముగిసిన అనంతరం అభ్యర్థులకు ఎన్నికల అధికారులు గుర్తులను కేటాయించారు. ఈ సమయంలో ఫ్రీ సింబల్ జాబితాలో ఉన్న గాజు గ్లాసు గుర్తును స్వతంత్రులు, రెబల్ అభ్యర్థులకు కేటాయించారు. జనసేన ఎంపీ అభ్యర్థులు పోటీ చేస్తున్న చోట్ల స్వతంత్రులు, రెబల్ అభ్యర్థులకు అసెంబ్లీ స్థానాల్లో గాజు గ్లాసు గుర్తు కేటాయించారు. దీంతో కూటమి అభ్యర్థుల విజయావకాశాలపై ప్రభావం పడుతుందని భావించిన జనసేన హైకోర్టును ఆశ్రయించింది. హైకోర్టులో ఈ పిటిషన్ పై విచారణ సమయంలో ఈసీ 24 గంటల్లో తమ నిర్ణయాన్ని తెలియజేస్తుందని కోర్టుకు తెలిపారు ఈసీ న్యాయవాది. ఇవాళ విచారణలో జనసేన ఎంపీ అభ్యర్థులు, ఎమ్మెల్యే అభ్యర్థులు పోటీ చేస్తున్న చోట ఇతరులకు గాజు గ్లాసు గుర్తును కేటాయించమని ఈసీ స్పష్టం చేసింది.

# వనపర్తి లో పోలీసుల ఫ్లాగ్ మార్చ్





నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(**గౌతమ్ న్యూస్ ):** పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ఇప్పటినుంచి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లతో పాటు ప్రజలను ఆకట్టుకునే విధంగా వనపర్తి జిల్లా కేంద్రంలో ఫ్లాగ్ మార్చి నిర్వహించారు, వనపర్తి జిల్లా కేంద్రంలోని హరిజనవాడ గాంధీనగర్, మారెమ్మ కుంట, ఇంద్రనగర్, పేట గడ్డ తదితర ప్రాంతాలలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు వనపర్తి పట్టణ ఎస్సై జయన్న ఆధ్వర్యంలో స్థానిక సివిల్ పోలీసులతో పాటు కేంద్ర బలగాల ఆధ్వర్యంలో వార్డులలో ప్రతి గల్లి గల్లి లో ఫ్లాట్ మార్చు నిర్వహించారు, ఈ సందర్భంగా వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు వనపర్తి టౌన్ ఎస్ఐ జయన్న మాట్లాడుతూ ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలను సజావుగా ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకారం అందించాలని ముఖ్యంగా రాజకీయ పార్టీల నాయకులు పోలీసులకు సహకరించి ఎన్నికలను ఎలాంటి సంఘటనలు జరగకుండా నిర్వహించేందుకు కృషి చేయాలని కోరారు,

## వీరారం గ్రామంలో ప్రచారం నిర్వహించిన డోర్నకల్ ఎమ్మెల్యే



మరిపెడ (**గౌతమ్ న్యూస్ ):** మరిపెడ మండలం వీరారం డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ విస్తృత ప్రచారం నిర్వహించారు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హమినీ అమలు చేస్తోందాని అన్నారు కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు తదితరు పాల్గొన్నారు

### సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఎంపీ అభ్యర్థి
## మోకాళ్ళ మురళీకృష్ణ గెలిపించండి
సాదినేని పిలుపు




బయ్యారం(**గౌతమ్ న్యూస్ ):** మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గ సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ అభ్యర్థి మోకాళ్ళ మురళీకృష్ణ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని సిపిఐ(ఎంఎల్)



న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ కార్యదర్శి సాదినేని వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. బయ్యారం గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన బయ్యారం మండల న్యూడెమోక్రసీ రెండు సంస్థల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ దేశంలో హిందుత్వ ఫాసిజం ఛాయలు అలుముకుంటున్నాయని, పాలకవర్గ పార్టీలు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఫాసిజానికి మద్దతు నిస్తున్నాయని, ఆర్ఎస్ఎస్ బీజేపీల ఫాసిస్టు భావజాలాన్ని ఓడించడానికి విప్లవ పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని ఆయన అన్నారు. రాజకీయాల్లో డబ్బు, కులం, ఆధిపత్యవాద ప్రభావాలు బాగా పెరిగిపోయాయని, వాటిని ఎదుర్కొని నిలబడడం సామాన్యులకు, విప్లవ సంస్థలకు కష్ట సాధ్యమవుతుందని ఆయన అన్నారు. పాసిజాన్ని కేవలం పార్లమెంటు ద్వారానే ఓడించడం సాధ్యం కాదని, ఫాసిస్టు భావజాలాన్ని పార్లమెంటు వెలుపల క్షేత్రస్థాయిలో ఓడించడానికి పూనుకోవాలని ఆయన అన్నారు. మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలో ఆదివాసీ గిరిజన దళిత సంబంధం పోరాటం నిర్వహించిందని లక్షలాది ఎకరాల పోడుభూమిని ప్రజలకు సాధించిపెట్టిందని ప్రజల హక్కుల రక్షణ కోసం దృఢంగా పోరాడిందని ఆయన అన్నారు ఎన్నో త్యాగాలు చేసి ఈ ప్రాంతంలో ప్రజల జీవన ప్రమాణాల పెరుగుదల కోసం పాటుపడిన విప్లవ పార్టీ అభ్యర్థి మురళీకృష్ణ ను గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు చింత వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అభ్యర్థి మోకాళ్ళ మురళీక్రిష్ణ, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, మరో న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య పార్టీ నాయకులు,జడ సత్యనారాయణ,నందగిరి వెంకటేశ్వర్లు,యాకన్న,మాధంశెట్టి నాగేశ్వరరావు, మేకపోతుల నాగేశ్వరరావు,బానోత్ నర్సింహ, హెూలీ, పాయం సమ్మయ్య, తొగరు కొమరయ్య,అరెం కోటమ్మ, మేరుగుమల్ల శంకర్,అవిరే నారాయణ రామచంద్రపు మురళి,నేతకాని రాకేశ్ తదితరులు పాల్గొన్నారు..

## ఏజెన్సీలో విస్తృత ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నేతలు
### ఉపాధి హామీ కూలీలను కలిసి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ కు ఓటు వేయాలని కోరారు



బయ్యారం (**గౌతమ్ న్యూస్ ):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం పరిధిలోని గట్టు ముసలమ్మ తల్లి దేవాలయం ప్రాంతంలో బయ్యారం, కట్టుగూడెంకి సంబందించిన ఉపాధి హామీ కూలీలను కలిసి మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరామ్ నాయక్ చేతి గుర్తుకు ఓటు వెయ్యాలని కోరుతూ ప్రచారం చేసిన బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి బయ్యారం కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అయ్యింది అని,కాంగ్రెస్ పార్టీ చెప్పిన విధంగా 6 గ్యారంటీలని 100 రోజుల్లో అమలు చేసిన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని, రేపు జరిగే ఎన్నికలలో దేశంలో రాబోయేది ఇండియా కూటమి అని రాహుల్ గాంధీని ప్రధాని చేయడం కోసం అందరు చేతి గుర్తుకు మీ ఓటు వేసి బలరామ్ నాయక్ ని భారీ మెజార్టీ తో గెలిపించి పార్లమెంటు కి పంపించాలనీ అని అన్నారు,ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు కంబాల ముసలయ్య,గుగులోత్ కిషన్ నాయక్, జిల్లా కార్యదర్శులు ములుకూరి వీరారెడ్డి, భూక్యా ప్రవీణ్ నాయక్ ,బయ్యారం ఎంపీటీసీ,తిరుమల శైలజ రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు తిరుమల ప్రభాకర్ రెడ్డి,చెరుకుపల్లి నాగమణి, వేల్పుల శ్రీనివాస్, పార్వతి, కొండపల్లి లక్ష్మి,మూల ఉషారాణి,తగిర నిర్మలా రెడ్డి,మండ రేణుక, సూరం లక్ష్మి, పగడాల శ్రీనివాస్,చెరుకుపల్లి నర్సయ్య,వెంకటపతి,రామానాదం,చల్ల గోవర్ధన్,గంగావత్ రవి నాయక్, జయమ్మ,నందిపాటి బావాని.తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ కు కంచుకోట కందనూలు!!

## నల్లమల్ల పులి ఎవరు ,,,?
## 15 సార్ల ఎన్నికల్లో 9 సార్లు కాంగ్రెస్

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో,(**గౌతమ్ న్యూస్ ):** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాలకు గాను నాగర్ కర్నూల్ పార్లమెంటు స్థానం లో 15 సార్లు ఎన్నికల నిర్వహించగా తొమ్మిది సార్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయకేతనం ఎగరవేసి రికార్డ్ సృష్టించారు, ఉమ్మడి జిల్లాల్లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సెగ్మెంట్ చేశారు, 1952 నుంచి 1957 వరకు ద్విసభ్య నియోజకవర్గంగా ఉన్న నాగర్ కర్నూల్ 1962 నుంచి లోకసభ నియోజకవర్గంగా ఏర్పడింది, అప్పటినుంచి నిర్వహించిన పార్లమెంటు



ఎన్నికల్లో 9 సార్లు కాంగ్రెస్ పార్టీ 4 సార్లు తెలుగుదేశం పార్టీ, ఆ తర్వాత భారత రాష్ట్ర సమితి అభ్యర్థులు గెలుపొందారు, నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం లో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి, నాగర్ కర్నూల్, గద్వాల, అల్లంపూర్, వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గాలు గాను మొత్తం 16 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు, ఇప్పటివరకు నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం లో ఎంపీ అభ్యర్థిగా 1962లో జె రామేశ్వరరావు ఇందిరా కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందగా 1967లో జేబీ ముత్యాలరావు తెలంగాణ ప్రజా సమితి పార్టీ నుంచి గెలుపొందారు, అదేవిధంగా 1971లో భీష్మ దేవ్ తెలంగాణ ప్రజా సమితి పార్టీ నుంచి ఎంపీగా గెలుపొందగా 1977లో తిరిగి భీష్మ దేవ్ రెండవసారి ఇందిరా నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందారు, ఆ



తర్వాత 1980లో కాంగ్రెస్ పార్టీ నుంచి మల్లు అనంత రాములు ఎంపీగా గెలుపొందారు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుంచి 1984లో వి తులసి రామ్ తెలుగుదేశం పార్టీ నుంచి గెలుపొందారు, తిరిగి 1989లో ఎన్నికల్లో మల్లు అనంత రాములు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుంచి పార్లమెంటుకు ఎన్నికయ్యారు, ఆ తర్వాత 1991లో డాక్టర్ మల్లు రవి కాంగ్రెస్ పార్టీ నుంచి విజయకేతనం ఎగురవేయగా 1998 ఎన్నికల్లో తిరిగి నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుంచి మళ్లీ డాక్టర్ మల్లు రవి రెండోసారి ఎంపిక గెలుపొందారు, 2004, 2009 ఎన్నికల్లో మంద జగన్నాథం తెలుగుదేశం పార్టీ నుంచి గెలుపొందారు, ఆ తర్వాత జరిగిన 2014 ఎన్నికల్లో తిరిగి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నంది ఎల్లయ్య ఎంపీగా గెలుపొందారు చివరిగా 2019 ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి టిఆర్ఎస్ పార్టీ నుంచి పోతుగంటి రాములు భారత పార్లమెంటు సభ్యులుగా ఎన్నిక కావడం జరిగింది , మొత్తంమీద నాగర్ కర్నూల్ ఎస్సీ పార్లమెంటు నియోజకవర్గం లో 2024 సంవత్సరంలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బిజెపి పార్టీ అభ్యర్థి పోతుగంటి భరత్ కుమార్ పోటీలో ఉన్నారు, ఈసారి ఎన్నికల్లో పోటీ రసవత్తరంగా మూడు పార్టీల మధ్య త్రిముఖ పోరు



కొనసాగుతుంది, ప్రచారంలో నువ్వా నేనా అనే రీతిలో మూడు పార్టీలు డి అంటే డి అంటున్నాయి, ఒకపక్క తీవ్రమైన ఎండలకు ప్రచారానికి బ్రేక్ పడుతున్న నాయకులలో ఆందోళన నెలకొన్నది దారుణమైన ఈ ఎండలకు ప్రజలు ఇండ్ల నుంచి బయటికి రాలేకపోతున్నారని ఎన్నికల్లో తమ కోర్టు హక్కును కూడా వినియోగించుకునే పరిస్థితి లేకపోలేదని అంటున్నారు, ఏది ఏమైనా అతి తొందరలోనే పార్లమెంటు ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా అందరిలో ఉత్కంఠ నెలకొన్నది

# అలా మొదలైన ఆపద్బాంధవుల ప్రయాణం

## 4వ ఆవిర్భావ దినోత్సవం

మరిపెడ (**గౌతమ్ న్యూస్ ):** ఏప్రిల్ 28 ..2020 రోజున ..నాలుగేళ్ల క్రితం రాజేంద్ర నగర్ లోని లింబ్రా హెూటల్ దగ్గర పికెట్ డ్యూటీ చేస్తున్న క్రమంలో ఇద్దరు దంపతులు(మేస్త్రి ). నా డ్యూటీ దగ్గరకు వచ్చి,సర్ ఇక్కడెక్కడో బియ్యం ఇస్తారంట కదా సారు,నేను నా భార్య పిల్లలు,అమ్మ నాన్న రోజుకు ఒక పూట తింటూ రెండు పూటలు నీళ్లు తాగి పడుకుంటున్నాం.కరోన మహమ్మారి వలన రోజు చేస్తే మేస్త్రి పని లేకుండాపోవడంతో ఇలా రోడ్డున పడ్డాము అన్నారు.ఒక్కసారిగా నాకు కళ్ళలో నీళ్ళు తిరిగి వారిని అక్కడే ఉంచి,దగ్గరలో ఉన్న ఒక దుకాణం దగ్గరకు వెళ్లి బియ్యం,పప్పు,గోదుమపిండి,రవ్వ,నూనెసుమారుగా 1500 రూపాయల సరుకులు తీసుకొని వారికి అందచెయ్యడం జరిగింది.వారి కన్నీళ్లు పెట్టుకుంటూ ఇంత కష్ట కాలంలో మా ఆకలి తీర్చిన వ్యక్తివి. నిన్ను మా జన్మలో ఎప్పటికి నిన్ను మరువము సారు, అంటూ,మీరు చల్లగా బ్రతకాలని ఆశీర్వాదిస్తూ వెళ్లిపోయారు.వారికి సహాయం చేస్తూ ఫోటో తీయించుకొని ,మీరు మీ చుట్టుపక్కల ఒక్క కుటుంబానికైనా సహాయం చెయ్యాలి అంటూ స్టేటస్లో ఇదే నా చాలంజ్ అంటూ పెట్టడం జరిగింది,చాలా మంది గుడ్ జాబ్,నేను స్వీకరిస్తున్న లాంటి సమాధానాలు వచ్చయి.మరో అడుగు ముందుకు వేసి నేవి ఉద్యోగి కాగుల వెంకటేష్ తమ్ముడు నేను బయటకు రాలేని పరిస్థితి నేను ఓ కుటుంబానికి అయ్యే ఖర్చు భరిస్తాను అని డబ్బులు పంపుతున్న, మిరే నా తరుపున సహాయం చేయండి అన్నాడు,నెక్స్ట్ గోవర్ధన్ అన్న,పల్లె అంజి,ఏడ్పుల వెంకటేష్ అన్న(గ్రూపు క్రియేట్ చేద్దాం అని సలహా ఇస్తు), నీలం శేఖర్ అన్న అలా మూడు రోజులు గడిచిన తరువాత మే -2 -2020 రోజు నాకు వచ్చిన ఆలోచన "మన చుట్టూ మానవత్వం కలిగిన వ్యక్తులు ఉన్నారు" వేదిక లేదు,నేనే



ఎందుకు స్టార్ట్ చేయొద్దు అంటూ ,మన ఆపద్బాంధవులు ఫౌండేషన్ గ్రూప్ స్టార్ట్ చెయ్యడం జరిగింది,అలా మొదలై 950 మంది మానవత్వం కలిగిన సైన్యం,సుమారుగా 80 మంది మహిళలు( రైతులు,ఉద్యోగులు,నిరుద్యోగులు,ప్రవేట్ జాబ్ చేసేవాళ్ళు,ఇలా ఇలా అన్ని కులాలు మతాలు,జాతులు,ఒక్క మాటలో చెప్పాలి అంటే పక్కవాడు ఆపదలో ఉంటే ఆదుకోవాలని గొప్ప మనసు కలిగిన వాళు ్ర అందరూ) నెల నెల ,వారి-వారి పిల్లల పుట్టిన,పెళ్లి రోజులు ఎలాంటి మంచినైనా సహాయం పంపుతూ,సుమారుగా 48 నెలల్లో 40లక్షల పై చిలుకు డబ్బులతో నాలుగు వెయ్యిలు కుటుంబాలకు సహాయం. ఇదంతా ఆపద్బాంధవుల వలనే సాధ్యం అయ్యింది.ఆ జంటను భగవంతుడే పంపి మరో నలుగువేయిలు మందికి సహాయం చేసేలా చేశాడేమో.రిజిస్ట్రేషన్ సభ్యుల గొప్ప సపోర్ట్ కొండంత బలం దత్తు అన్న సైదులు అన్న రాంమూర్తి సర్ మహేష్,హరికృష్ణ,నేనావత్ శివ.ఇలా చెప్పుకుంటూ పోతే ఎంతో ఎంతో మంది..జయహెూ ఆపద్బాంధవుల మేము కంటికి కనిపించకపోయినా మా సహాయం పేదవారికి అందలి అని నెల నెల డబ్బులు పంపిన ప్రతి ఒక్కరికీ ఆకలితో అలుమటిస్తున్న వారు కనిపిస్తే సమాచారం ఇస్తు,సమయం చెయ్యడం కోసం ఒక రోజు పూర్తి సమయాన్ని కేటాయించిన ప్రతి ఒక్కరికీ ప్రతి సహాయాన్ని భుజస్కందలపై వేసుకొని ప్రపంచానికి తెలిసేలా స్టేటస్ పెట్టిన ప్రతి ఒక్కరికీ - రిజిస్ట్రేషన్ సభ్యులకు





తొమ్మిది వందలయాభై మంది సైన్యం ప్రతి ఒక్కరికీ సహాయాన్ని మానవత్వ కోణంలో సమాజానికి చూపిన పాత్రికేయ మిత్రులకుఈ నాలుగేళ్ల ప్రయాణం లో తోడు నడిచిన ప్రతి కాలుకు ,ప్రతి చేతికి,ప్రతి మనిషికి ప్రత్యేక కృతజ్ఞతలు జయహెూ మన ఆపద్బాందవులు ఫౌండేషన్ (మే 02 4వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 3 కుటుంబాలకు జీవనోపాధి కలిగించే మార్గంలో 950 సైన్యం వెళ్తున్నమని తెలియచెయ్యడానికి సంతోషంగా ఉంది

# రెడ్ జోన్ లోకి మహబూబ్ నగర్!!

## పొంచి ఉన్న ప్రమాదం వడదెబ్బకు విలవిల!!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(**గౌతమ్ న్యూస్ ):** రాష్ట్రంలో రోజురోజుకు పగటి ఉష్ణోగ్రతను మితిమీరి పోవడంతో గతంలో ఎన్నుండలేని విధంగా ఎండలు తీవ్ర రూపం దాల్చడంతో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని వనపర్తి, గద్వాల, నాగర్ కర్నూల్, నారాయణపేట జిల్లాలతో సైతం రెడ్ జోనుగా వాతావరణ శాఖ ప్రకటించింది, అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడమే ఇందుకు కారణం గత రెండు రోజుల నుంచి 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కావడం ఎండ కొలిమికి ప్రజలు విలవిలలాడుతూ ఇంట్లో నుంచి బయటికి రాలేని పరిస్థితి నెలకొన్నది ఒకపక్క ముందే పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నేపథ్యంలో తప్పని పరిస్థితుల్లో రాజకీయ పార్టీల నాయకులు ప్రజలను ప్రచారం కోసం తిప్పుకోవడం వల్ల ఎంతో మంది వడదెబ్బ బారిన పడి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి, రాజకీయ పార్టీల నాయకుల స్వార్థం కోసం పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు ఈ ఎండ వేడిమికి తినడానికి తిండి లేక ఎక్కడ గత్యంతరం లేక ఉపాధి లేక జీవనోపాధి కోసం ప్రచారంలో పాల్గొని ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఇప్పటికైనా ప్రజలు మండుతున్న ఎండల వల్ల తగు జాగ్రత్తలు పాటించాలని





ఉదయం 11 గంటలనుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఎట్టి పరిస్థితుల్లో ఎవరు బయటకు వెళ్లకుండా తమ తమ ఇండ్లలో సేద తీర్చుకోవాలని పలువురు వైద్యులు డాక్టర్లు సూచిస్తున్నారు, రానున్న రోజుల్లో ఈ ఉష్ణోగ్రతలు మరింత పెరిగి ప్రజలు వడ దెబ్బ బారిన పడే ప్రమాదం ఉందని గ్రామాలలో ఉపాధి హామీ పథకం పనులను నిలిపివేయాలని వ్యవసాయ పొలాలలో పనులకు కూడా రైతులు ఉదయం సాయంత్రం వేళ్లలో మాత్రమే పనులు చేసుకోవాలని గ్రామాలలో త్రాగు నీటి కొరత లేకుండా వెంటనే ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ప్రభుత్వం తక్షణమే స్పందించి గ్రామీణ ప్రాంతాలలో చల్లదనం కోసం పేద ప్రజలు ఏసీలు, కూలర్లు ఇన్వర్టర్లు ఉపయోగించుకోలేకపోతున్నారని కనీసం పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని గ్రామీణ ప్రాంతాల ప్రజల స్థితిగతులు పైన ప్రభుత్వం పునరాలోచన చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు, వడదెబ్బ బారిన పడకుండా పేద ప్రజలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లతోపాటు నిమ్మరసం తదితర వసతులు కల్పించాలని మార్కెట్లో మండిపోతున్న ఏసీ కూలర్ల ధరలను తగ్గించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రతి పేద వాడి ఇంటికి ఉచితంగా కూలర్లను సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు, ఎన్నికల ముందు తప్పుడు హామీలు ఉచిత హామీలు ఇవ్వడం ఆ తర్వాత మర్చిపోవడం ప్రభుత్వాలకు అలవాటయింది అని చిత్తశుద్ధితో నా పేద ప్రజలను అన్ని విధాలు ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు,



## బ్యాలెట్ యూనిట్ల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ పూర్తి

జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి.



ఏటూరునాగారం(ములుగు)(**గౌతమ్ న్యూస్ ):** ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: జిల్లాకు కొత్తగా వచ్చిన



200 బ్యాలెట్ యూనిట్ల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షం లో జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి , అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ పి శ్రీజ లతో కలిసి జిల్లాకు కొత్తగా వచ్చిన 200 బ్యాలెట్ యూనిట్ల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. ములుగు అసెంబ్లీ సెగ్మెంట్, మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో 23 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, మొత్తం 2 బ్యాలెట్ యూనిట్లు అవసరం అవుతాయని, 200 బ్యాలెట్ యూనిట్లు కొత్తగా వచ్చాయని, ఫస్ట్ లెవల్ చెకింగ్ పూర్తి చేసి సంప్లమెటరీ ర్యాండమైజేషన్ పూర్తి చేశామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారిని మాట్లాడుతూ పోలింగ్ సందర్భంగా సాంకేతిక సమస్యలు తలెత్తిన కూడా ఓటింగ్ కు అంతరాయం ఏర్పడకూడదనే ఉద్దేశ్యంతో అదనపు బ్యాలట్ యూనిట్ కంట్రోల్ యూనిట్లను కేటాయించడం జరుగుతోందని ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా రిజర్వ్ లో వున్న బ్యాలట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ల, వి వి పాట్ లు, ర్యాండమైజేషన్ ప్రక్రియ గుర్తిపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్ లైన్ విధానం ద్వారా చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సత్యాపాల్ రెడ్డి, స్థానిక ఎమ్మార్వో విజయభాస్కర్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ విజయ్ కుమార్, తహసిల్దార్ రవీందర్ , వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత ఆశయాల సాధనకు కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



ఏటూరునాగారం(ములుగు)(**గౌతమ్ న్యూస్ ):** ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు అవార్డులు ప్రదానం చేసిన జిల్లా కలెక్టర్. విద్యార్థులు ఉన్నత ఆశయాలను ఎంచుకొని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా



కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 2023 – 24 పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శబరీష్ , ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ లతో కలిసి అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థి దశలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఎంతో కీలకపాత్ర పోషిస్తుందని ఈ దశలోనే విద్యార్థులు తమ ఉన్నత జీవిత ఆశయాలను ఎంచుకొని వాటి సాధన కోసం కృషి చేయాలని తెలిపారు. నేటి విద్యార్థులే రేపటి దేశాన్ని ముందుకు నడిపించే మేధోసంపత్తిగా ఉండాలని, విద్యార్థులు ఉన్నత ప్రతిభను కనబరిచి వారి తల్లిదండ్రుల పేరును, ఉపాధ్యాయుల పేరు నిలబెట్టాలని అన్నారు. ఇంటర్మీడియెట్ ఫలితాలలో ములుగు జిల్లాను మొదటి స్థానం లో నిలిపిన విద్యార్థిని, విద్యార్థులకు, ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ అభినందించారు. జిల్లా విద్యార్థిని, విద్యార్దులు భవిష్యత్తులో ఇదే జిల్లాలో ఒక కలెక్టర్ గా, ఎస్పీ గా , ఉన్నత అధికారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో రాష్ట్రంలో రెండవ ర్యాంక్ సాధించిన టి ఎస్ ఆర్ జె సి కి చెందిన పి.చరణ్ తేజ , రెండవ సంవత్సరం ఫలితాలలో జిల్లా మొదటి స్థానం లో నిలిచిన ఆకుల ఆకాశ్ , వీరి తొ పాటు ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 12 మంది విద్యార్థులను , పదవ తరగతి ఫలితాలలో జిల్లాలో 10/10 ఉత్తీర్ణత సాధించిన 11 మంది పదవ తరగతి విద్యార్థులకు ,ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ ప్రశంసాపత్రం, మెమోంటో ప్రదానం చేసి శాలువ తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ సత్యాపల్ రెడ్డి , జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి వెంకటేశ్వర్లు, డి ఈ ఓ పాణిని, జిల్లా మైనారిటీ అధికారిని ప్రేమలత , ఉపాధ్యాయులు , విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా

## అవార్డు అందుకున్న కావిరి రజినీకాంత్ స్వేరో




ఏటూరునాగారం(**గౌతమ్ న్యూస్ ):** ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన కావిరి రజినీకాంత్,కావిరి సమ్మయ్య పద్మల కుమారుడు ఏటూరునాగారం ప్రభుత్వం జూనియర్ కళాశాల లో చదివాడు, గత నెలలో విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో మొదటి సంవత్సరంలో 409/500 మార్కు రెండు రెండో సంవత్సరంలో 343/500 మర్కు సాధించి ఏటూరు నాగారం కళాశాల నుంచి హెచ్ ఇసీ ములుగు జిల్లా టాప్పర్ గా రావడం జరిగింది . కావిరి రజినీకాంత్ మొదటి స్థానం లో నిలిచిన సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమం లో కలెక్టర్, జిల్లా ఎస్పీ చేతులమీదుగా అవార్డు అందుకోవడం జరిగింది. తాను ఇంకా భవిష్యత్తులో మరేన్నో అవార్డులు అందుకోవాలని కలెక్టర్,ఎస్పీ అభినందించడం జరిగింది, తన యొక్క ఇన్స్పిరేషన్ డా.ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ అని ఇంకా తాను భవిష్యత్తులో అనుకున్న లక్ష్యాన్ని తప్పకుండా చేరుతానని తెలియజేయడం జరిగింది.

# నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వహణ

### సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్.



ఏటూరునాగారం(ములుగు) (**గౌతమ్ న్యూస్ ):** ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: అదనపు బ్యాలెట్ యూనిట్ల ఎఫ్.ఎల్.సి, ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలి. వంద శాతం ప్రతి ఓటరుకు ఓటర్ సమాచార స్లిప్పు పంపిణీ చేయాలి. పోలింగ్ సిబ్బందికి అవసరమైన మౌళిక వసతులు కల్పించాలి. డబ్బు, మద్యం పంపిణీ జరగకుండా పక్కా నిఘా ఏర్పాటు. సి విజిల్ యాప్ ను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకుని వెళ్ళాలి. లోక్ సభ ఎన్నికల పోలింగ్ పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్. లోక్ సభ ఎన్నికల విధులను ప్రతి ఒక్కరు నిష్పక్షపాతంగా నిర్వహించాలని, పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థిని ఒకే తరహాలో చూడాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ అన్నారు. గురువారం న్యూ ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో



సమావేశంలో హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసిపాల్గొనగా, ములుగు జిల్లా వీడియో కాన్ఫరెన్స్ సమావేశం హాలు నుంచి జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి, ఎస్పి శబరిష్, ఐటిడిఏ పి.ఓ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అదనపు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని పి. శ్రీజ లతో కలిసి పాల్గొన్నారు. సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల సమయంలో పారదర్శకంగా విధులు నిర్వహించాలని, అందరినీ సమానంగా చూడాలని ఎవరి పట్ల పక్షపాతంతో వ్యవహరించడం చేయవద్దని తెలిపారు. ఎన్నికల విధులు భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పక్కాగా జరగాలని, ఎక్కడా ఏచిన్న పొరపాటు రాకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పోటీలో ఎక్కువ మంది అభ్యర్థులు ఉన్న నియోజకవర్గాలకు అదనపు బ్యాలెట్ యూనిట్లు చేరుకున్నాయని, ఈవిఎం బ్యాలెట్ యూనిట్ల ఎఫ్.ఎల్.సి, ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని, హెూమ్ ఓటింగ్ ప్రక్రియను నిబంధనల ప్రకారం మే 8 నాటికి పూర్తి చేయాలని, హెూమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల వివరాలను పోటీలో ఉన్న అభ్యర్థులకు తెలియజేయాలని ఆయన సూచించారు. లోక్ సభ ఎన్నికల పోలింగ్ కంటే ముందుగానే వంద శాతం ఓటర్ సమాచార స్లిప్పులు ప్రతి ఒక్క ఓటర్ కు అందేలా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ కేంద్రం లొకేషన్ ఓటర్లకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ కేంద్రం వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఆహారం, ఇతర వసతులు కల్పించాలని అన్నారు. సకాలంలో పోలింగ్ ప్రారంభం కావాలని, పోలింగ్ కంటే ముందు మాక్ పోల్ నిర్వహించాలని, పోలింగ్ సిబ్బందికి పూర్తి స్థాయిలో అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. సెక్టార్ అధికారులు విజయవంతంగా పోలింగ్ నిర్వహించడంలో కీలక పాత్ర పోషించాలని, ఈవీఎం యంత్రాలు పనిచేయని పక్షంలో నూతన ఈవిఎం యంత్రం ఏర్పాటు చేసే సమయంలో పాటించాల్సిన నిబంధనలపై సెక్టార్ అధికారులకు పూర్తిస్థాయిలో శిక్షణ అందజేయాలని తెలిపారు. పోలింగ్ రోజున జిల్లా కేంద్రాలలో నిపుణులైన అధికారులచే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ తేది దగ్గరపడుతున్న సమయంలో డబ్బు, మద్యం పంపిణీ జరగకుండా పటిష్ట నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని, సి విజిల్ యాప్ వినియోగంపై ప్రజలు విశిష్ట ప్రచారం కల్పించాలని, పోలింగ్ శాతం పెరిగే విధంగా ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సైలెన్స్ పీరియడ్ లో ఎటువంటి డబ్బు, మద్యం పంపిణీ జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలన్స్, వీడియో సర్వేలెన్స్, అకౌంటింగ్ బృందాలు, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ డబ్బు, మద్యం పంపిణీ కాకుండా చూడాలని అన్నారు. లోక్ సభ ఎన్నికలు సజావుగా నిర్వహించాలని, పోలింగ్ నిర్వహణ పట్ల సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారాలు జరిగే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న, చిన్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు అధిగమిస్తూ ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు 55 శాతం ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని, మిగిలిన ఓటర్లకు సైతం పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ఎన్నికలలో డబ్బు, మద్యం ప్రభావం లేకుండా అప్రమత్తంగా ఉంటూ తనిఖీలు చేపట్టామని అన్నారు. సి విజల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని, జిల్లాలో పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు సన్నద్ధంగా ఉన్నామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాటు చేశామని, ఈవీఎం యంత్రాల తరలింపు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఎన్నికలలో డబ్బు, మద్యం ప్రభావం ఉండకుండా నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నామని, అక్రమ డబ్బు, మద్యం పంపిణీ కాకుండా గట్టి వ్యవస్థ ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ వీడియో సమావేశంలో ఆర్డీఓ కే. సత్యపాల్ రెడ్డి, డి.ఎస్.పి.రవిందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లోక్ సభ ఎన్నికల పోలింగ్ పై జిల్లా ఎన్నికల అధికారులతో


# వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన

### సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ ఎ(**గౌతమ్ న్యూస్ ):** కొత్తగూడెం కలెక్టరేట్ : లోక్ సభ ఎన్నికల విధులను ప్రతి ఒక్కరు నిష్పక్షపాతంగా నిర్వహించాలని, పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థిని ఒకే తరహాలో చూడాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ అన్నారు. న్యూ ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసిపాల్గొనగా, ఐ డి ఓ సి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా , ఎస్పీ రోహిత్ రాజ్ , వ్యయ పరిశీలకులు రామ్ కుమార్ గోపాల్ ఐ ఆర్ ఎస్ లతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ మాట్లాడుతూ,పార్లమెంట్ ఎన్నికల సమయంలో పారదర్శకంగా విధులు నిర్వహించాలని, అందరినీ సమానంగా చూడాలని ఎవరి పట్ల పక్షపాతంతో వ్యవహరించడం చేయవద్దని తెలిపారు. ఎన్నికల విధులు భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పక్కాగా జరగాలని, ఎక్కడా ఏచిన్న పొరపాటు రాకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పోటీలో ఎక్కువ మంది అభ్యర్థులు ఉన్న నియోజకవర్గాలకు అదనపు బ్యాలెట్ యూనిట్లు చేరుకున్నాయని, ఈవిఎం బ్యాలెట్ యూనిట్ల ఎఫ్.ఎల్.సి, ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని, హెూమ్ ఓటింగ్ ప్రక్రియను నిబంధనల ప్రకారం మే 8 నాటికి పూర్తి చేయాలని, హెూమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల వివరాలను పోటీలో ఉన్న అభ్యర్థులకు తెలియజేయాలని ఆయన సూచించారు. లోక్ సభ ఎన్నికల పోలింగ్ కంటే ముందుగానే వంద శాతం ఓటర్ సమాచార స్లిప్పులు ప్రతి ఒక్క ఓటర్ కు అందేలా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ కేంద్రం లొకేషన్ ఓటర్లకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ కేంద్రం వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఆహారం, ఇతర వసతులు కల్పించాలని అన్నారు. సకాలంలో పోలింగ్ ప్రారంభం కావాలని, పోలింగ్ కంటే ముందు మాక్ పోల్ నిర్వహించాలని, పోలింగ్ సిబ్బందికి పూర్తి స్థాయిలో అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. సెక్టార్ అధికారులు విజయవంతంగా పోలింగ్ నిర్వహించడంలో కీలక పాత్ర పోషించాలని, ఈవీఎం యంత్రాలు పనిచేయని పక్షంలో నూతన ఈవిఎం యంత్రం ఏర్పాటు చేసే సమయంలో పాటించాల్సిన నిబంధనలపై సెక్టార్ అధికారులకు పూర్తిస్థాయిలో శిక్షణ అందజేయాలని తెలిపారు. పోలింగ్ రోజున జిల్లా కేంద్రాలలో నిపుణులైన అధికారులచే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ తేది దగ్గరపడుతున్న సమయంలో డబ్బు, మద్యం పంపిణీ జరగకుండా పటిష్ట నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని, సి విజిల్ యాప్ వినియోగంపై ప్రజలు విశిష్ట ప్రచారం కల్పించాలని, పోలింగ్ శాతం పెరిగే విధంగా ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సైలెన్స్ పీరియడ్ లో ఎటువంటి డబ్బు, మద్యం పంపిణీ జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలన్స్, వీడియో సర్వేలెన్స్, అకౌంటింగ్ బృందాలు, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ డబ్బు, మద్యం పంపిణీ కాకుండా చూడాలని అన్నారు. లోక్ సభ ఎన్నికలు సజావుగా నిర్వహించాలని, పోలింగ్ నిర్వహణ పట్ల సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారాలు జరిగే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న, చిన్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు అధిగమిస్తూ ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక ఆల మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 71శాతం ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని, మిగిలిన ఓటర్లకు సైతం పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లా కు కొత్తగా కేటాయించిన1700 బ్యాలెట్ యూనిట్లను రెండు రోజుల్లో రాండిమైజేషన్ పూర్తి చేసి అన్ని నియోజకవర్గాలకు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ఎన్నికలలో డబ్బు, మద్యం ప్రభావం లేకుండా అప్రమత్తంగా ఉంటూ తనిఖీలు చేపట్టామని అన్నారు. సి విజల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని, జిల్లాలో పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు సన్నద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాటు చేశామని, ఈవీఎం యంత్రాల తరలింపు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఎన్నికలలో డబ్బు, మద్యం ప్రభావం ఉండకుండా నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నామని, అక్రమ డబ్బు, మద్యం పంపిణీ కాకుండా గట్టి వ్యవస్థ ఏర్పాటు చేశామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం వ్యయ పరిశీలకులు రామ్ కుమార్ గోపాల్ ఐ ఆర్ ఎస్ మాట్లాడుతూ అన్ని చెక్పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని నిశితంగా పరిశీలన చేపట్టాలని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు జిపిఎస్ ట్రాకింగ్ ద్వారా నిరంతరంగా నిఘా ఏర్పాటు చేయాలని, ఎం సి సి లో ఎఫ్ ఎస్ టి, వి ఎస్ టి లో మోడల్ కండక్ట్ కోడ్ ఉల్లంఘించిన వారిపై తీసుకున్న చర్యలను నివేదికలను సమర్పించాలని ఆయన తెలిపారు.ఎటువంటి సంఘటననైనా సీసీ కెమెరాలు ద్వారా పరిశీలన చేయాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా డబ్బు మద్యం తదితర వస్తువులు పట్టుబడిన సందర్భంలో వీడియో రికార్డింగ్ తప్పనిసరిగా రికార్డు చెయ్యాలని ఆయన తెలిపారు. రాజకీయ పార్టీలు మీటింగ్స్, బ్యానర్లు మొదలైన సామాగ్రిపై వీడియో సర్వే లైన్స్ టీం రికార్డు చేపట్టాలని తెలిపారు. ఈ వీడియో సమావేశంలో ఏ ఆర్ ఓ లు ప్రతిక్ జైన్, వేణుగోపాల్, మధు, దామోదర్ రావు, కాశయ్య, ఎలక్షన్ సూపర్డెంట్ ధారా ప్రసాద్ , డి సి ఓ ఖుర్షిత్, తదితరులు పాల్గొన్నారు.

## కోరం పుల్లయ్య భౌతికదేహాన్ని సందర్శించిన నివాళులర్పించిన బయ్యారం కాంగ్రెస్ నాయకులు



బయ్యారం (**గౌతమ్ న్యూస్ ):** ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య తండ్రి కోరం పుల్లయ్య వారి స్వగ్రామం కోయగూడెం టేకులపల్లి మండలం నందు స్వర్గస్తులైనారని తెలిసి వారి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ,ఈ కార్యక్రమం లో బయ్యారం మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, బయ్యారం పాక్స్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు ములుకూరి వీరారెడ్డి, భూక్యా ప్రవీణ్,జాగత్రావ్ పేట



ఎంపీటీసీ బానోత్ మోహన్,మండల ప్రధాన కార్యదర్శి గట్ల గణేష్, మాజీ వైస్ చైర్మన్ వేల్పుల శ్రీనివాస్,ఎస్ టి సెల్ జిల్లా నాయకులు బానోత్ రాము నాయక్,రాసామళ్ళ నాగేశ్వర్రావ్,బయ్యారం పట్టణ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి,జిల్లా యూత్ కార్యదర్శి వెంకటపతి, పగడాల శ్రీనివాస్,పెద్దిని వెంకటేశ్వర్లు, భూక్య రవి నాయక్ చెరుకుపల్లి నర్సయ్య, ఆర్ సి పురం మాజీ ఉపసర్పంచ్ తొట్టి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ ప్రచారంలో పలుచనైన బిఆర్ఎస్

నాడు వందల్లో నేడు పదుల్లో.

ప్రచారానికి దూరమవుతున్న కార్యకర్తలు.

పార్టీ మారెందుకు సిద్ధంగా ఉన్నా లీడర్లు.



కొండాపూర్(**గౌతమ్ న్యూస్ ):** మండల కేంద్రంలో గల కొండాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ మండల నాయకులు గడప గడప ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పార్టీ ప్రచారానికి వందల్లో పాల్గొనేవారు అధికారం కోల్పోయాక వందల నుండి పదికి పడిపోయింది. బి ఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి కి మద్దతుగా కొండాపూర్ మండలంలో పలు గ్రామాలలోబుధవారం ప్రచారం చేశారు. కొండాపూర్ మండల కేంద్రం లో ప్రచారం చేసేటప్పుడు కార్యకర్తలు గ్రామస్తులు కలిసి వందల్లో ఉండేవారు. కొండాపూర్ గ్రామ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రసంగించేటప్పుడు పదిమందితోనే ప్రచారం కొనసాగించారు.ఈ పార్లమెంటు ఎన్నికల్లో కొండాపూర్ మండలం నుండి బిఆర్ఎస్ పార్టీకి ఓటింగ్ తగ్గే అవకాశం ఉన్నట్లు కనిపిస్తుంది.

## అనకాపల్లి జిల్లా పోలీసు విభాగంలో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన ఆర్ఎస్సై కె.సూరిబాబు కి ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించిన జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఐపిఎస్.,



అనకాపల్లి,(**గౌతమ్ న్యూస్** ): ఈ ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి, పదవీ విరమణ పొందిన ఆర్ఎస్సై కె.సూరిబాబు కి జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఐ.పి.ఎస్., ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో అంకితభావంతో మంచి సేవలు అందించారని, సుదీర్ఘకాలం పాటు విధులు నిర్వర్తించారన్నారు. విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఎక్కడ రాజీ పడకుండా ఉద్యోగ బాధ్యతలు చక్కగా నిర్వర్తించారని ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు. పోలీసు ఉద్యోగం చాలా ఒత్తిడితో కూడుకున్నదన్నారు. ప్రజలకు నేరుగా సేవలు అందించడం పోలీసు ఉద్యోగంలోనే జరుగుతుందన్నారు. అలాంటి ఉద్యోగంలో మనం చేరడం చాలా గొప్ప అదృష్టంగా భావించాలన్నారు. ఏ.ఆర్ కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలో ప్రవేశించి సుమారు 40 సంవత్సరాల పాటు విశేష సేవలు అందించి ఆర్ఎస్సైగా పదవీవిరమణ పొందడం అభినందనీయమన్నారు. సుదీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖకు సేవలు అందించుటకు సహాయ సహకారాలు అందించిన వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పదవీ విరమణ తరువాత జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతూ, ఆరోగ్యం పై దృష్టి సారిస్తూ ఆహ్లాదకరంగా గడపాలని కాంక్షించారు. పదవీ విరమణ పొందినప్పటికీ జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుందని, ఎటువంటి సమస్యలు ఉన్న నేరుగా వచ్చి కలవవచ్చునని ఎస్పీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు బి.విజయభాస్కర్, పి.సత్యనారాయణ రావు, ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, ఏ.ఓ బి.శారద, ఇన్స్పెక్టర్లు సతీష్, మన్మధరావు, ఆర్ఎస్ఐ లు దిల్లేశ్వరరావు, ఆదినారాయణ, ఇతర అధికారులు సిబ్బంది పదవీ విరమణ పొందిన పోలీసు అధికారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి,సాంప్రదాయాలను యువత కాపాడడం అభినందనీయం



మెట్టుపలి(**గౌతమ్ న్యూస్** ): "రేగుంట ఆల్ యూత్ అసోసియేషన్-స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో అలరించిన సాంస్కృతిక, డ్యాన్స్,ఆర్కెస్ట్రా పాటల కార్యక్రమం..తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను తెలంగాణ కళలను



రేగుంట ఆల్ యూత్ అసోసియేషన్-స్పోర్ట్స్ క్లబ్ యువత కాపాడటంలో ముందుండటం అభినందనీయమని జానపద గాయని మామిడి మౌనిక, సినీ రచయిత కవి గాయకులు ఎస్వి మల్లిక్ తేజ, సంగీత దర్శకులు రచయిత వేములవాడ మహిపాల్ అన్నారు.. శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి జాతర సందర్భంగా రేగుంట ఆల్ యూత్ అసోసియేషన్-స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం రేగుంటలో నిర్వహించిన సాంస్కృతిక, ఆర్కెస్ట్రా,డ్యాన్స్ పాటల కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జానపద గాయకులు మామిడి మౌనిక, ఎస్వి మల్లిక్ తేజ, మహిపాల్ లు పాల్గొని తమ ఆట పాటలతో ఉర్రుతలుగించి రేగుంట ప్రజలను అలరించారు.. ఈ సందర్భంగా మల్లిక్ తేజ, మౌనిక లు మాట్లాడుతూ కుల మతలకు అతీతంగా ఆల్ యూత్ అసోసియేషన్-స్పోర్ట్స్ క్లబ్ ఏర్పడి యువత చెడు మార్గాల వైపు మళ్లకుండా క్రికెట్ పోటీలు నిర్వహించడం ,



గంజాయి లాంటి మహమ్మారీ వైపు యువత వెళ్లకుండా అవగాహనా కల్పించడం , యువత అంటే కేవలం ఆటలు మాత్రమే కాకుండా దురదృష్ట వసత్తు ఇంటి పెద్దదిక్కును కోల్పోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించడం ఆల్ యూత్ అసోసియేషన్ స్పోర్ట్స్ క్లబ్ సభ్యుల గొప్పతనం అని తెలిపారు.. అనంతరం తమ డ్యాన్స్ లతో అలరించిన విద్యార్థిని విద్యార్థులకు ఆల్ యూత్ సభ్యులు జ్ఞాపికలను అందించారు.. ఈకార్యక్రమంలో... రేగుంట ఆల్ యూత్ అసోసియేషన్-స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు ఏలేటి శేఖర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి వేములవాడ దేవరాజం క్యాషియార్ చెన్నూరి రమేష్ స్పోర్ట్స్ ఇంచార్జి నిమ్మల అశోక్ రెడ్డి కార్యదర్శి కుక్కుదూగు అశోక్ సంయుక్త కార్యదర్శి సిరికొండ మహిపాల్ ఆల్ యూత్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

## హజ్ యాత్రికులకు శిక్షణ సదస్సు...

**ప్రతి ఒక్కరు తమ జీవితంలో ఒక్కసారైనా హజ్ యాత్ర చేయాలి.మౌలానా బధి ఉజ్జామ.**




మరిపెడ (**గౌతమ్ న్యూస్** ): హజ్ యాత్రకు వెళ్ళే వారికి మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని అరేబియా ఇమ్మద్దులుం మదర్స లో మౌలానా బది ఉజ్జమ ఆధ్వర్యంలో గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మదర్సా మౌలానా బది ఉజ్జమ మాట్లాడుతూ ఇస్లాం ధర్మం లోని ఒక నియమం దైవ దర్శనం (మక్కా మూనార్వ) దర్శించడం అనేది ఒక భాగమని, ఇస్లాం ధర్మం ప్రకారం నాలుగు ముఖ్యమైన అంశాలను (నమాజ్,హజ్,రోజా,జకాత్,) ప్రతి ఒక్కరూ పాటించాలని, ముస్లింగా పుట్టిన తరువాత ఒక్కసారైనా హజ్ యాత్ర చేయవలసిందిగా పవిత్ర



ఖురాన్,మరియు ఇస్లాం హదీస్ లో ఉన్నాయని,ప్రతి ఒక్కరు తమ జీవితంలో హాజ్ యాత్ర చేయాలని సూచించారు. వరంగల్ జిల్లా, ఖమ్మం జిల్లా నుండి హజ్ యాత్ర వెళ్ళే వారికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మక్కా మునర్వ లో పాటించే నియమాలు తెలిపారు. హజ్ యాత్ర వెళ్ళే సమయంలో కావాల్సిన సదుపాయాల గురించి, హజ్ యాత్రకు వెళ్ళే సమయంలో చదవాల్సిన దువాలు వాటి గురించి అవగాహన కల్పించారు. అదే విధంగా సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన కోరుట్ల మదర్సా మౌలానా ముఫ్తీ మజ్రుద్దిన్ కష్మీ కూడా పలు సూచనలు సలహాలు ఇచ్చారు. దాదాపు 50మంది హాజీలు ఈ సదస్సుకు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మరిపెడ బంగ్లా జమ మసిద్ సదర్ షైక్ రజ్జబ్ అలి, నయాబ్ సదర్ షేఖ్ జానీ మియా, మసిద్ కమిటీ సభ్యులు షేఖ్.జానీ మియా,జమ మాజిద్ యూత్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ సబ్దర్, ప్రధాన కార్యదర్శి సయ్యద్.షానవాజ్, ఉపాధ్యక్షులు సయ్యద్. అవెజ్, కోశాధికారి షేఖ్.పాషా, కమిటీ సభ్యులు మొహమ్మద్.జావేద్ ఖాన్, మొహమ్మద్ ఘని, మొహమ్మద్ ఇర్ఫాన్, మొహమ్మద్ గౌస్, షేఖ్. వాలి, షేఖ్ రహీమ్, మొహమ్మద్ యాదుల్ ఖురేషి, సయ్యద్. అఫ్రిద్, మౌలానా సయ్యద్, అబ్దుల్ కరీం, మౌలానా మొహమ్మద్ అఫ్జల్, అఫిజ్ సయ్యద్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి లో పగిడాల ప్రచారం కీలకం!!

## కొల్లాపూర్ సెటిలర్ ఓటర్ల ప్రభావం

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(**గౌతమ్ న్యూస్** ): నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని వనపర్తి జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ సెటిలర్ ఓటర్లు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం కీలకము కానున్నాయి, గత కొన్ని రోజుల నుంచి నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలుపు కోసం వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచారంలో స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన మార్నింగ్ వాక్ లో భాగంగా జిల్లా కేంద్రంలోని అన్ని వార్డులలో ప్రచారాన్ని వేగవంతం చేశారు, ముఖ్యంగా కొల్లాపూర్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా డాక్టర్ పగిడాల శ్రీనివాసరెడ్డి గత కొన్ని రోజుల నుంచి వనపర్తి జిల్లా కేంద్రంలో గత కొన్ని సంవత్సరాల నుంచి కొల్లాపూర్ ప్రాంతానికి చెందిన సెటిలర్ ఓటర్లను ఆకట్టుకోవడంలో ఆయన పాత్ర కీలకంగా మారింది, ఇక్కడ స్థానిక ప్రజల ఓటర్ల కంటే సెటిలర్ ఓటర్ల సంఖ్య అధికంగా ఉంది అది కూడా కొల్లాపూర్ ప్రాంతానికి చెందిన ప్రజలు వనపర్తిలో నివాసం ఉంటున్నారు, అందుకే ప్రజల ఆధార అభిమానాలు పొందిన నాయకునిగా ప్రజా డాక్టర్ గా వనపర్తి కొల్లాపూర్ ప్రాంతంలో ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న డాక్టర్ పగడాల శ్రీనివాస్ రెడ్డి





వనపర్తిలో ప్రచారం నిర్వహించడం ప్రధాన కారణం మల్లు రవి గెలుపు కోసం వనపర్తి ఎమ్మెల్యే తో పాటు పగిడాల శ్రీనివాసరెడ్డి ప్రతి ఇల్లు చుట్టుముట్టి ప్రజా సమస్యలు తెలుసుకోవడం గత ప్రభుత్వం ఆరంభించిన ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల పథకాలను వివరిస్తూ ఆయన ముందుకు సాగుతున్నారు, వనపర్తి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం రోజురోజుకు వేగవంతంగా కొనసాగుతుంది, బిజెపి ,టిఆర్ఎస్ పార్టీల పరిపాలనలో జరిగిన మోసాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని మల్లు రవి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ఆ తర్వాత తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలమవుతుందని ఇందుకోసం ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని వేడుకుంటున్నారు, జిల్లా కేంద్రంలోని హరిజనవాడ, పేట గడ్డ, మారెమ్మ కుంట, ఇంద్రనగర్, కుమ్మరిగిరి, పాత బజార్ తదితర ప్రాంతాలలో కాంగ్రెస్ ప్రచారం భారీ ఎత్తున కొనసాగుతుంది ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షులు సి ,చందర్ తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు,

## హెూమ్ ఓటింగ్ పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలి

### అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ చిత్రా మిశ్రా.



ఏటూరునాగారం(ములుగు)(**గౌతమ్ న్యూస్** ): ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: హెూమ్ ఓటింగ్ పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రా మిశ్రా అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో హెూమ్ ఓటింగ్, కమిషనిగ్, ఓటర్ ఫెసిలియేట్ సెంటర్ నిర్వహణ ల పై సెక్టోరల్ అధికారులకు, మైక్రో అబ్జర్వర్ లకు , అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రా మిశ్రా ,



అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ తో కలిసి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ శుక్రవారం నుంచి హెూమ్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు.హెూమ్ ఓటింగ్ లో భాగంగా 12డి ఫామ్ ద్వారా జిల్లాలో 77 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని వీరి కోసం ప్రత్యేకంగా 14 రూట్స్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. హెూమ్ ఓటింగ్ లో విధులు నిర్వర్తించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని , ప్రక్రియ మొత్తం వీడియో చిత్రీకరించాల్సి ఉంటుందని , ఓటు మాత్రం రహస్య పద్ధతిలో వేసేలా చూడాలని అన్నారు.హెూమ్ ఓటింగ్ సిబ్బంది ముందుగా స్థానిక బి ఎల్ ఓ , పంచాయతీ కార్యదర్శి సమాచారం అందించాలని , ఎలాంటి తప్పులు జరిగినా కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఫారం 13ఏ, 13 బి,13 సి లలో పోస్టల్ బ్యాలెట్ పేపర్ సీరియల్ నెంబర్, అసిస్టెంట్ సంతకం తో పాటు వివరాలను సరైన విధంగా జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. హెూమ్ ఓటింగ్ సిబ్బందికి శుక్రవారం ఉదయం కలెక్టరేట్ కార్యాలయంలో పోలింగ్ సామాగ్రి అందించడం జరుగుతుందని ఎవరికి కేటాయించిన టీం సభ్యులు సమయపాలన పాటిస్తూ ఉదయం ఎనిమిది గంటలకు చేరుకోవాలని, టీంకు కేటాయించిన ప్రత్యేక వాహనాల ద్వారా వారి హెూం ఓటింగ్ ఓటర్ల వద్దకు చేరుకోవాలని అన్నారు. ఫారం 12 ద్వారా జిల్లా సంక్షేమ భవన్ లో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లో జిల్లాలో 2470 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారని , సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ,పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. ఎన్నికలలో మైక్రో అబ్జర్వర్ల విధులు కీలకంగా ఉంటాయని పోలింగ్ టీంకు ఎన్నికల నిర్వహణపై తగు సూచనలు చేస్తూ పోలింగ్ ఆరంభం నుండి ముగిసే వరకు సంఘటనలు అన్ని ఎప్పటికప్పుడు తెలియజేయాలని అన్నారు. మైక్రో అబ్జర్వర్లు మాక్ పోలింగ్, పి ఓ డైరీ చెక్ చేయాల్సి ఉంటుందని, వెబ్ కాస్టింగ్, వీడియోగ్రఫీ, గ్రీన్ పేపర్ సీడ్ మొదలైన వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, పోస్టల్ బ్యాలెట్ నోడల్ ఆఫీసర్ శ్రీపాల్ , స్థానిక ఎమ్మార్వో విజయభాస్కర్, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ విజయ్ కుమార్, మైక్రో అబ్జర్వర్లు, సెక్టర్ ఆఫీసర్లు, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## అవయవ దానం చేసేందుకు ముందుకు వచ్చిన తల్లి, తనయుడు

### అన్ని దానాల్లో.. అవయవదానం గొప్పది..
### తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల సంఘం జిల్లా అధ్యక్షుడు సీనియర్ జర్నలిస్ట్ పరకాల రవీందర్ రెడ్డి



మహబూబాబాద్ జిల్లా (**గౌతమ్ న్యూస్** ): మానుకోట జిల్లా కేంద్రంలో పుట్టినరోజు సందర్భంగా యాళ్ల మురళీధర్ రెడ్డి పలు సేవా కార్యక్రమాలు చేశారు. అన్ని దానాల కంటే అవయవ దానం చాల గొప్పది అని తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల సంఘం జిల్లా అధ్యక్షుడు పరకాల రవీందర్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ యువ నేత యాళ్ల మురళీధర్ రెడ్డి 40వ పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. అందులో భాగంగా యాళ్ల మురళీధర్ రెడ్డి, ఆయన తల్లి, వార్డు కౌన్సిలర్ యాళ్ల పుష్పాలత రెడ్డిలు వారి అనుచరులు భరత్, జెన్నె నవీన్, జిట్టబోయిన వంశీ తదితరులు అవయవ దానం చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ మేరకు పరకాల రవీందర్ రెడ్డికి వారు తమ అంగీకారపత్రాలను అందచేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ నిత్యం మన చుట్టూ జరుగుతున్న అనేక ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చేరి ప్రాణాపాయ స్థితికి చేరుకుంటూ బ్రెయిన్ డెడ్ అయ్యి మరణిస్తున్న ఘటనలు అనేకం అన్నారు. బ్రెయిన్ డెడ్ అయిన వారు కోలుకోవడం చాలా అరుదు అని పేర్కొన్నారు. అలా బ్రెయిన్ డెడ్ అయిన వారి కుటుంబ సభ్యులు ముందుకు వేస్తే వారి అవయవాలు సేకరించి చివరి క్షణంలో ఉన్నవారికి అమర్చి వారికి పునర్జన్మ ప్రసాదించే అవకాశం ఉంటుందన్నారు. మరణించిన తరువాత కూడా మరో ఎనిమిది మందికి ప్రాణం పోసే అవకాశం అవయవాల దానం వల్ల ఉంటుందని వెల్లడించారు. ఈ మేరకు తల్లి, తనయుడితో పాటు వారి అనుచరులు కూడా అవయవదానం చేసేందుకు ముందుకు రావడం ఎందరికో స్ఫూర్తిదాయకం అని అభినందించారు. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ పీ.వీ ప్రసాద్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రాల సేకరణ ముమ్మరంగా చేపడుతున్నామన్నారు. అవయవ, శరీర దానాలకు కూడా ముందుకు రావాలని పిలుపునిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యాళ్ల సాధన, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, సీనియర్ వైద్యులు డాక్టర్ వి.జగన్మోహన్ రావు, గోపాల్ ఝువర్, దీపక్ ఝువర్, లయన్స్ క్లబ్ సెక్రటరీ నాయిని శ్రీనివాస్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ చిట్యాల జనార్ధన్, డౌలాగర్ శంకర్, కొండపల్లి కరుణాకర్ రెడ్డి, జమ్ముల హేమలత, అంబాల శివకుమార్, కె.నీలేష్ రాయ్, మాలిని రంగారెడ్డి, కొచ్చెర్ల సూచన్ రాయ్, మొగిలి దినేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బలరాం నాయక్ ని అత్యధిక మెజార్టీ గెలిపించి సోనియాగాంధీకి బహుమతిగా ఇద్దాం

### బుజ్జి వెంకన్న

మహబూబాబాద్ జిల్లా (**గౌతమ్ న్యూస్** ): మహబూబాబాద్ జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు నందు మానుకోట శాసనసభ్యులు భూక్యా మురళి నాయక్, డిసిసి మానుకోట జిల్లా అధ్యక్షులు జన్నారెడ్డి భరత్చంద్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం మానుకోట మున్సిపాలిటీ నందు మానుకోట పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను అత్యధిక మెజారిటీతో ఇంటింటికి గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించిన స్థానిక వార్డు కౌన్సిలర్ బుజ్జి వెంకన్న. బుజ్జి వెంకన్న మాట్లాడుతూ సోనియా గాంధీ ఆశీస్సులతో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిగా చేయడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ఐదు గ్యారెంటీలను అమలు చేసిన సందర్భంగా, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించండి. గత ప్రభుత్వాలు పాలకులు మహబూబాద్ జిల్లాలో



ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదు. మానుకోటలో మిషన్ భగీరథ నీళ్లు ఇచ్చా అని చెప్పారు ఏ ఇంటికి రావడం లేదు, రోడ్లు అధ్వాన స్థితిలో ఉన్నాయి, ఐదు గ్యారెంటీలలో ప్రతి గ్యారెంటీ పేదవాడికి అమలు అయ్యే దిశగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. గడపగడపకు తిరుగుతూ ప్రతి ఇంటికి నల్ల నీళ్లు వస్తున్నాయా, కరెంట్ బిల్లు జీరో వస్తుందా, మిగతా గ్యారెంటీలు కూడా అమలు చేసే దిశగా కృషి చేస్తాము అని అన్నారు. ఆగస్టు 15వ తారీకు లోపు రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతాం. కుల, మతాలకు అతీతంగా ముందుకు వచ్చి బలరాం నాయక్ చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని కోరుతున్నాం. ఇంటింటి ప్రచారంలో బొల్ల మల్లారెడ్డి, అంబాల లక్ష్మయ్య, దిండు వినోద్, తుమ్మ మహేష్, గౌండ్ల వెంకన్న, నర్సిరెడ్డి, రంగాపురం శ్రీధర్, అడిగాల శ్రీకాంత్, తుమ్మ యేసు, వార్డు సభ్యులు, స్థానికులు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేశారు.

## ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



టేకులపల్లి **(గౌతమ్ న్యూస్ ):** ఇల్లెందు ఎమ్మెల్యే శ్రీ కోరం కనకయ్య గారి తండ్రి శ్రీ మల్లయ్య గారు ఈరోజు పరమపదించారు. వారి స్వగ్రామం టేకులపల్లి మండలం కోయగూడెంలో వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాలతో వారికి ఘన నివాళి అర్పించి, శ్రీకరం కనకయ్య గారిని పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీ దిండిగాల రాజేందర్ గారు, లక్కినేని సురేందర్ గారు, రంగనాథ్ గారు, గౌస్ గారు, కిరణ్ గారు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లో ఎన్నికల పట్ల అత్మవిశ్వాసం కలిగేలా ఫ్లాగ్ మార్చ్








టేకులపల్లి **(గౌతమ్ న్యూస్ ):** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మండలంలోని తాసిల్దార్ కార్యాలయం నుండి బోడు ఎక్స్ రోడ్ వరకు ఫ్లాగ్ మార్చ్ గురువారం నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా, ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునెలా వారిలో నమ్మకం, భరోసా, భద్రత కలిగేలా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు ఫ్లాగ్ మార్చ్ కవాతు నిర్వహించడం జరిగిందని ఇల్లందు డిఎస్పి చంద్రభాను తెలిపారు. మండల కేంద్రంలో పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు ఫ్లాగ్ మార్చ్ కవాతును తాసిల్దార్ కార్యాలయం నుండి బోడు ఎక్స్ రోడ్ కూడలి లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లలో ఎలాంటి భయాందోళనకు తావు లేకుండా చేయడంలో భాగంగా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు ఫ్లాగ్ మార్చ్ ద్వారా ప్రజలందరికీ ఎన్నికల పట్ల భద్రత, భరోసా కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా సమస్యత్మక గ్రామాల పై ప్రత్యేక దృష్టి సారించి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని, పార్లమెంట్ ఎన్నికలలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా పారదర్శకంగా ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు జిల్లా పోలీసు సిబ్బందితో పాటు కేంద్ర సాయుధ బలగాలు కలిసి విధులు నిర్వర్తిస్తాయని తెలిపారు. బందోబస్తు మాత్రమే కాకుండా డబ్బు, మద్యం, ఇతర విలువైన వస్తువులు అక్రమ రవాణా అరికట్టేందుకు చెక్ పోస్టుల్లో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ తాటిపాముల సురేష్, సబ్ ఇన్స్పెక్టర్ సైదర్ రాహుఫ్ , పోలీస్ సిబ్బంది , ఎస్.ఐలు సిబ్బంది, కేంద్ర సాయుధ బలగాలు పాల్గొన్నారు.

## గౌడ జాతి కి సర్దార్ సర్వాయి పాపన్న జీవితమే ఆదర్శం

### రాజ్యాధికారం దిశగా పయనిద్దాం

### గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్



మహబూబాబాద్ కేసముద్రం మండల**(గౌతమ్ న్యూస్ ):** శ్రీ కంఠమహేశ్వర విగ్రహం ప్రతిష్టాపన,కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని 20116 రూపాయలు విరాళంగా ఇచ్చిన సమ్మి గౌడ్. నా కులమే నా బలగం. గౌడ కులస్థులందరు ఒకే తాటి పై ఉండి భవిష్యత్తులో మన సత్తా చాటుదాం అని సమ్మిగౌడ్ అన్నారు. గౌడ జాతి కి సర్దార్ సర్వాయి పాపన్న జీవితమే ఆదర్శం, అతని మార్గంలోనే రాజ్యాధికారం దిశగా పయనిద్దామని గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ అన్నారు. కేసముద్రం మండల కేంద్రంలోని కాట్రపల్లి గ్రామంలో కల్లుగీత కార్మిక సంఘం సొసైటీ అధ్యక్షులు పుట్ట ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ కంఠమహేశ్వర విగ్రహం ప్రతిష్టాపన, కల్యాణ మహోత్సవంకు హాజరైన గోపా మహబూబాబాద్ డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ మన కులమే మన బలగం, మనందరం ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చని సూచించారు. విగ్రహ ప్రతిష్టాపను కి తన బాధ్యతగా 20116 రూపాయలు విరాళంగా ఇచ్చారు. గౌడ కులస్థులలో ఏ ఆపద వచ్చిన నా దృష్టికి తీసుకురావాలని తెలియజేసారు. కేజీకేఎస్ అధ్యక్షులు పుట్ట ప్రభాకర్ మాట్లాడుతూ గత 20సంవత్సరంలుగా మా కాట్రపల్లి సొసైటీ కి అండ దండగ ఉంటూ ఏ ఆపద వచ్చిన నేనున్నా అంటూ భరోసాగా ఉండే సమ్మన్న దిన దిన అభివృద్ధి చెందాలని ఆకాక్షించారు. అనంతరం గౌడ పెద్ద మనిషి పుట్ట ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో గీత కార్మికులు, గౌడ యువత కలిసి చిలువేరు సమ్మి గౌడ్ ను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుర్ర బిక్షపతి, నల్లగొప్పుల సాయిలు, బుర్ర యాకయ్య, నల్లగొప్పుల వెంకన్న, నల్లగొప్పుల రాజేష్ , పూజల సుధాకర్, గడ్డం శ్రీనివాస్, అనంతుల నాగరాజు, అనంతుల రాజు, మారగొని సైదులు, మారగోని వెంకన్న, చీకటి ప్రశాంత్, గంగాపురం కిరణ్, పూజల తరుణ్, గుణగంటి సతీష్, అనంతల సతీష్, వడ్లకొండ సుధాకర్, మారగోని నరేష్, బీసి నాయకులు సామల నర్సయ్య, గండి వేరేందర్ గౌడ్, రాజా, కళాధర్ లు పాల్గొన్నారు.

## భువనగిరి బి జె పి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలిపించాలి



తిరుమలగిరి **(గౌతమ్ న్యూస్ ):** సూర్యాపేట జిల్లా ఈ నెల 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న "భారతీయ జనతా పార్టీ " అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు" గుర్తుకు ఓటు వేసి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి మీరంతా సహకరించవలసిందిగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వై దినాల కోరారు. గురువారం ఆయన మున్సిపల్ పరిధిలోని సుందరయ్య కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ముఖ్యంగా డాక్టర్గ వృత్తి నైపుణ్యం సాధించి అనేకమంది పేద వర్గ ప్రజలకు ఆసుపత్రులలో ముఖ్యంగా హైదరాబాదు నగరంలో అన్ని ఆసుపత్రులలో పేషంట్లకు తగువిధంగా సహకరించి ఆరోగ్యాన్ని అందించి సహకరిస్తున్న తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే ఒక మంచి మృదు స్వభావి అజాతశత్రువు అయినటువంటి బూర నర్సయ్య గౌడ్ గారిని గెలిపించాల్సిన చారిత్రక అవసరము ఉందని ఆయన అన్నారు .మీరందరూ కూడా మే 13వ తేదీన పోలింగ్లో కచ్చితంగా పాల్గొని మీయొక్క అమూల్యమైన ఓటు వేసి ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పాటు అందించవలసిందిగా విజ్ఞప్తి చేశారు

## నర్సాపూర్ నియోజకవర్గం బిజెపి పార్టీ లో భారీ చేరికలు

### భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళి యాదవ్ ఆధ్వర్యంలో



నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్ ):** శివ్వంపేట మండలంలోని గౌతోజీగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు మరియు యువకులు భారీ ఎత్తున భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళి యాదవ్ గారి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలోకి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ రమణ రావు , మండల అధ్యక్షులు పెద్దపులి రవి, మండల ప్రధాన కార్యదర్శులు అశోక్ సాదుల , సుదర్శన్ మరియు నాగరాజు, స్వామి, అనిల్, సురేష్, నరేష్, భారత్, జశ్వంత్ ఆంజనేయులు, మహేష్, పి.మహేష్, శ్రీకాంత్, నాగరాజు, సురేష్, నరేష్ పెంటేష్, విష్ణు, శ్రీకాంత్, శేఖర్, హాజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## కొంతన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు మృతదేహానికి ఘన నివాళులర్పించిన

### మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్

### నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి




నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్ ):** శివ్వంపేట్ మండలం కొంతన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు గుండె పోటుతో ఉదయం మరణించగా వారి మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి నివాళులర్పించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా శివంపేట్ మండల అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, కర్ణాకర్ రెడ్డి, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి హాకిం, శివంపేట్ పి ఎస్ సి ఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి నర్సాపూర్ నియోజకవర్గ యుత్ కాంగ్రెస్ అధ్యక్షులు రియజ్, శివ్వంపేట్ మండలం యుత్ కాంగ్రెస్ అధ్యక్షులు మన్నె శ్రీనివాస్ ముదిరాజ్,ఉపాధ్యక్షులు నర్సింహ చారి,మహేష్,ఎస్టీ సెల్ అధ్యక్షులు తిరుపతి, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు ప్రశాంత్ తదితరులు


## అనకాపల్లి మండలంలో వైసిపికి బిగ్ షాక్ ...



అనకాపల్లి **(గౌతమ్ న్యూస్ ):** టీడీపీలోకి చేరిన అనకాపల్లి మండలం, లిమాకవరం గ్రామానికి చెందిన వైకాపా సీనియర్ నాయకులు రావి వెంకటరావు (బాబుల్ దొర) లి , అతని అనుచరులు. పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి లిపీలా గోవింద సత్యనారాయణ లి రాష్ట్రాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం అవసరం అని, జగన్ మోహన్ రెడ్డి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా టీడీపీలొకి చేరామని చెప్పిన బాబుల్ దొర.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గొంతిన శ్రీనివాసరావు, మొయ్యా నూకరాజు, వసాది సుదీర్, ఎంపీటీసీ నారపిన్ని చంద్ర శేఖర్, చల్లం నాయుడు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లెందు ఎమ్మెల్యేకు పితృవియోగం

### ఎమ్మెల్యే ను పరామర్శించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





టేకులపల్లి **(గౌతమ్ న్యూస్ ):** ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తండ్రి కోరం పుల్లయ్య అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మధ్యాహ్నం మరణించాడు. గురువారం టేకులపల్లి మండలం కోయగూడెం గ్రామానికి చెందిన ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తండ్రి కోరం పుల్లయ్య (91) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మధ్యాహ్నం తన ఇంటివద్ద మరణించాడు. కోరం పుల్లయ్య, సింగమ్మ దంపతులకు 6 కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.పుల్లయ్య పార్థీవదేహానికి రాష్ట్ర రెవిన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మృత దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కోరం కనకయ్య ను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ ముఖ్య నాయకులు చీమల వెంకటేశ్వర్లు, భూక్య దల్సింగ్ నాయక్, డాక్టర్ జి.రవి, మళ్లీ బాబు యాదవ్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఏలూరి కోటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు బండ్ల రజిని,టేకులపల్లి చెందిన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు నివాళి అర్పించారు.

## తెలంగాణ సోషల్ మీడియా పై కేసు పెట్టిన బీజేపీ ను పార్లమెంట్ ఎన్నికలలో బొంద పెట్టాలి

### ఇల్లందు నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగేంద్ర



టేకులపల్లి **(గౌతమ్ న్యూస్ ):** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికారం లో రావడాన్ని బీజేపీ పార్టీ జీర్ణించుకోలేకపోతున్నారు ఎందుకు అంటే కాంగ్రెస్ పార్టీ ను అధికారం లోకి రావడానికి మరియు బీజేపీ యొక్క పాలన లో ప్రజలకు జరిగిన మోసపూరిత హామీలపై తెలంగాణ సోషల్ మీడియా ప్రశ్నించినందుకు. బిజెపి ప్రభుత్వం తెలంగాణ వాదులపై కావాలని కేసు లు పెట్టి భయపెట్టాలని చూస్తుంది . యావత్ దేశం అంతా కూడా గమనిస్తుంది బాడ బడ నాయకులపై ఈడి సిబిఐ లను తన స్వ ప్రయోజనాల కోసం వాడుకుంటుంది . తెలంగాణ సోషల్ మీడియా మరియు మా ముఖ్య మంత్రి రేవంత్ అన్న జోలికి వస్తే కాబ్బద్దర్ బీజేపీ నాయకులు . రాహుల్ గాంధీ ప్రధాని అయిన వెంటనే మీ భవిషత్తు నిర్ణయించుకోండి అని హెచ్చరిస్తున్నం అని ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగేంద్ర నాయక్ పేర్కొన్నారు.

## సిపిఐలో చేరిన కొత్తగూడెం మున్సిపల్ 25వ వార్డు కౌన్సిలర్

### సిపిఐ జాతీయ నాయకులు నారాయణ, కూనంనేని సమక్షంలో 50 కుటుంబాలు సిపిఐలో చేరిక.

### కమ్యూనిస్టు పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారు సిపిఐ జాతీయ నేత డాక్టర్ కె. నారాయణ.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్ ):** కొత్తగూడెం : కొత్తగూడెం మున్సిపాలిటీ 25వ వార్డు కౌన్సిలర్ సాహెరాబేగం దంపతులతోపాటు కొత్తగూడెం పట్టణానికి పట్టణానికి చెందిన నేరెళ్ల రమేష్, మాదాసు మాధవ్, పద్మప్రియ, పైడిపల్లి లక్ష్మి, పాల్వంచకు చెందిన ఎస్ కె గౌస్, ఎస్ ఏ రహమాన్, మహమ్మద్ అహ్మద్ జానీ, ఎస్ కె కరీం, మహమ్మద్ యాకూబ్, ఇట్టి వెంకట్ రావు తదితరులు సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ, కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సమక్షంలో గురువారం సీపీఐలో చేరారు. ఖమ్మంలోని ఎస్ ఆర్ గార్డెన్స్లో జరిగిన ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని మండలాలు, పట్టణాల సిపిఐ సమితి సభ్యుల సమావేశం సందర్భంగా వారి సిపిఐలో చేరారు. వీరికి నారాయణ, కూనంనేని పార్టీ కండువాకప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన స్థానిక ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ప్రజా సంఘాల భాద్యతలు స్వీకరించి ప్రజా సమస్యల పరిస్కారంకోసం పనిచేయాలని, తద్వారా పార్టీని కొత్తగూడెం నియోజకవర్గంలో విస్తరించాలని సూచించారు. కొత్తగూడెం నియోజకవర్గంతోపాటు, రాష్ట్రంలో సిపిఐకి జనాదరణ పెరుగుతోందని ప్రజలకోసం పనిచేసే పార్టీలను ప్రజలు ఎన్నటికీ ఆదరిస్తారని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, భద్రాద్రి, ఖమ్మం జిల్లా కార్యదర్శులు ఎస్ కె సాబీర్ పాషా, పోటు ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, చంద్రగిరి శ్రీనివాసరావు, దుర్గరాసి వెంకన్న, సలిగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు బియ్యం అందజేత : ధరవత్ లక్ష్మణ్



టేకులపల్లి**(గౌతమ్ న్యూస్ ):** టేకులపల్లి మండలంలో తడికలపూడి గ్రామ పంచాయితీ కోక్యతండ గ్రామం నందు అనారోగ్యం తో మృతి చెందిన భూక్యా చిన్య కుటుంబానికి దశ దిన కర్మ లకు కోరం కనకయ్య యూత్ నాయకుడు ధరావత్ లక్ష్మణ్ 50 కెజీల బియ్యం ను నిత్యా అవసర వస్తువులను అందజేశారు ఈ కార్యక్రమ లో బోడ భీముడు నాయక్ , భూక్యా లాల్యానాయక్ ,భూక్యా బాలు, బోడా గన్య ,మాలోత్ రాములు, బోడా బిచ్చు ,మాలోత్ చినేస్ పాల్గొన్నారు.

## నేడు ఆస్తమా వ్యాధి రోజు



అన్నపురెడ్డిపల్లి**(గౌతమ్ న్యూస్ ):** అన్నపురెడ్డిపల్లి మండల పరిది లో ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ప్రియాంక డాక్టర్ ఆస్తమా వ్యాధి గురించి ఇలా చెప్పారు అంటు) వ్రాయం నాళాల జరా ఉసిరి వత్తులు (అక్కపెద్ద కూ) ది. స్క్నుకొని కార్బవాడైక్సిడిని బయటకు పంపుతాయి. ఐతే కొన్ని సార్లు ఊపిరితిత్తులు (లేదా) శరీరంలో కి సరిపడని మనాత్మ ఉదార్మాలు తమీద ఆవారం దాకా వెళ్తాయి. వాటికి పూతి చర్యగా శభరం వివిధ రకాల రసాయనాలను 8 లో చేస్తుంది. అలాగే కొన్ని సాజ్జజ్వాసమార్థ పు గోడలలో మృతుడైన కండరాలు ఎక్కువ అవుతాయి. ఈ ఉండింటి పాల్గొ వాంచి నాళాల లోపలి బాగుల వాపు వస్తోంది. డాంట యుట్టూ వుండే కండరాలు బిగుసుకుంటాయి. పలితంగా అన్ సరఫరా తగ్గుతుంది . కార్బవాడైఆక్సైడ్ బయిటకు రావడం కష్టం అవుతుంది. లక్షణాలు : ఆస్తమా ఎటాక్ పోతే ఉ వీరి మట్టినప్పుడు, నగలనప్పుడు దణ్ణం ఇస్తుంది ) చాతి బరువు అనిపిస్తోంది తెమడదగ్గు ఇబ్బందిపెడుతుంది. ముక్కులు బిరుసుకు పోతాయి స్వాస తీసుకోవడం కష్టమవుతుంది. కొందరిలో ఒంటిపై దద్దుర్లు, ఏగుక్కు కనిపిస్తాయి, ఐదే అవే ఫైనల్కాలు అవునోవాడో తెల్సుకోవడానికి స్పైరోమెట్రీ" అని హోక్ష చేయించు కోవాలి కారణాలేంటి :- ఆస్తమాకీ తోనే ఎల్లర్జీలు రావడానికి టే వీరణాలున్నాయి. వాటిల్లో ముఖ్యమై నది ఉస్టామైన్, ఇది ఒక రకమైన సూక్ష్మజీవి, మన చర్మం నుండి ఏడిపోయి రాలిన కణాలపై ఇదిఅతుకు - తుంది. ఇవి ఎక్కువగా పరుపులు, ఉండ్లపై ఉంటాయి. అలాగే ఎన్య - పరమైని' కొళరిశాలు, వాతావరణ పరిస్థితులము అస్తమా వస్తుంది. తల్లి దండ్రులకు ఆస్తమా వుంటే పిల్ల లకు వచ్చే అవకాశం వుంది ఇంతువుల వెంట్రుకలు, బొద్దింకలు, బూఖవంటివి ఎల్ల కి 37 ళణం అశ్వతాయి. ఆల్కహాల్, సిగరెట్ త్రాగడం, కెమికల్స్ ఎక్కువగా వచ్చి - ధం ఉల్లి ఆస్తమా వచ్చే అవకాశంవుంది. వాలుబు లాంటి వైరర్ ఇటెక్షను. ఏదైనా టాన్స్ వడకి. పోవడం కూడా ఈ వ్యాధికి కారణం అశ్వరాయి నివారణ వార్యలు. 2) త్థిలేరు "ఏ హాఅరేయ్ తో ముడుచుకు వచి వాయునాళాలు, రిలాక్స్ అయ్యేలా చెమ ) దరు, దూళికి ఎక్స్ పోజ్ కాకూడదు వస్తువ్వలు తినకూడదు.. శరీరానికి పడ ఏ ) వీర్రె సొంత వరకు చల్లటి వాతాఆధానికి అయటకువెళు రాజల్ ఆల్కహాల్, సిగరెట్ పోటుగా బందువులు డోర్ ఓనో దొర డస్ట్ మైని రాకుండా ఉండ్లు, జెవి పిటాలని పూతి వారం వేడిఖం ఎమోషన్స్ని బ్యాలన్సు చేసుకోవాలి ు ఎక్సరీపై బాయి ఎక్కువ సేపు చేయరాదు) ఐస్క్రీం, కూల్ డ్రింక్స్ కు దూరంగా ఉండాలి. 2) పరిస్థిలు అశ్రమైడీ డాక్టరి వారిని సంప్రదించాం. " ఆప్తత అనగా. శ్వాస నాళాలాలో ఇబ్బందికర పర్తి- స్థితిని ఆపరూ అంట్టూ ప్రియాంక డాక్టర్ తెలియజేశారు.

## క్యామ మల్లేష్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి



తిరుమలగిరి**(గౌతమ్ న్యూస్ ):** సూర్యాపేట జిల్లా భువనగిరి పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్ ను గెలిపించాలని కోరుతూ తిరుమలగిరి మండల పరిధిలో మామిడాల కోక్యా నాయక్ తండా లో ఇంటి0టా ప్రచారం లో పాల్గొన్న తిరుమలగిరి మండల బి ఆర్ ఎస్ ముఖ్య నాయకులు , ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్య క్రమం లో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు తిరుమలగిరి మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్ మండల ప్రధాన కార్యదర్శి తెడ్డు భాస్కర్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాకూబ్ నాయక్ నాయకులు దుపటి రవీందర్ కొమ్ము బిక్షం పి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కేంద్రంలో అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ..!

## డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ





హన్మకొండ (గౌతమ్ న్యూస్ ): హనుమకొండ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండల కేంద్రంలో శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో పార్లమెంట్ సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డా. పెరుమండ్ల రామకృష్ణ హాజరై మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలో దాదాపుగా 15 సీట్లు గెలిచి సోనియా గాంధీ గారికి కానుకగా ఇస్తామని, ఇండియా కూటమి ద్వారా విడుదల చేసిన మేనిఫెస్టోలో పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసే విధంగా మేనిఫెస్టో ఉందని దేశం మొత్తం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఎదురు చూస్తుందని రామకృష్ణ అన్నారు. పాంచ్ న్యాయ్, పచ్చీస్ గ్యారెంటీలు తప్పకుండా కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని బిజెపి లా అబద్ధాలడి ధనవంతులకే దేశాన్ని కట్టబెట్టడం బిజెపికే సాధ్యమని భారత దేశాన్ని భారత రాజ్యాంగాన్ని కాపాడాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తప్పకుండా రావాల్సి ఉందని దేశ ప్రజలందరూ రాహుల్ గాంధీ గారిని జూడో యాత్ర ద్వారా గమనించారు. ప్రధానిగా రాహుల్ గాంధీ దేశాన్ని కాపాడతారని రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో కడియం శ్రీహరి స్టేషన్ ఘన్పూర్ శాసనసభ్యులు, ఎంపీ పసునూరి దయాకర్, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు స్వర్ణ, వరంగల్ లోక్సభ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య, డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి శేఖర్ రావు, పర్వతగిరి మండల అధ్యక్షులు అనిల్ , హనుమకొండ జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ యం వి లాజరెస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పొన్నం అశోక్ ను సత్కరించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే





హన్మకొండ(గౌతమ్ న్యూస్ ): హనుమకొండ సుబేదారి లోని వర్ధన్నపేట ఎమ్మెల్యే కార్యాలయంలో ఆర్టిఐ, హ్యూమన్ రైట్స్ అండ్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్టేట్ కాంగ్రెస్ లీగల్ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు గారు, మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు మన్నే బాబురావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, ఐనవోలు మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, కూనూరు రంజిత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఆశీర్వదిస్తే.. ప్రజా సేవ చేస్తా...

కాంగ్రెస్,బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలను చిత్తుగా ఓడించాలి

పార్టీలు మారుతున్న రాజకీయ నాయకులను ప్రజలు నమ్మొద్దు.

నన్ను ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజా సేవ చేస్తా

కాకతీయ యూనివర్సిటీలో గురువారం విద్యార్థి నిరుద్యోగ యువతతో కలిసి ప్రచారం

వరంగల్ స్వతంత్ర ఎంపీ అభ్యర్థి మంద నరేష్





హన్మకొండ, కాకతీయ యూనివర్సిటీ(గౌతమ్ న్యూస్ ): హనుమకొండ కాకతీయ యూనివర్సిటీలో వరంగల్ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి మంద నరేష్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ.. గత 15 సంవత్సరాల నుంచి విద్యార్థి నాయకుడిగా ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు చేసి విద్యార్థుల,నిరుద్యోగుల పక్షాన నిలబడ్డానని, వారికున్న సమస్యలపై పోరాడానని వరంగల్ పార్లమెంటు ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాకు మద్దతుగా విద్యార్థులు, నిరుద్యోగ యువత, వారి తల్లిదండ్రులు మద్దతు తెలిపాలని కోరారు. మే 13 జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో తమకు కూలర్ గుర్తును కేటాయించడం జరిగిందని వరంగల్ ప్రజలు కూలర్ గుర్తుపై ఓటు వేసి బి ఆర్ ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలను చిత్తుగా ఓడించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

# సహాయం కోసం పోలీస్ స్టేషన్ వెళ్తే..

### 100కు కాల్ చేయడమే పొరపాట..?

### విచక్షణారహితంగా కొట్టారు...

### సూసైడ్ నోట్ రాసి సదరు వ్యక్తి అదృశ్యం

హన్మకొండ(గౌతమ్ న్యూస్ ): హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం వంగపహాడ్ గ్రామానికి చెందిన ప్రశాంత్ అనే వ్యక్తి సూసైడ్ నోట్ రాసి అదృశ్యం అవడం జిల్లాలో కలకాలం రేపింది. అదే గ్రామంలో వీరేశం అనే వ్యక్తి ప్రశాంతకు డబ్బులు ఇవ్వాల్సి ఉండగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసేందుకు వెళితే పోలీసులు విచక్షణారహితంగా కొట్టారని, హసన్పర్తి సీఐ, ఎస్ఐ మరో ఐదుగురు కానిస్టేబుల్స్ కారణమని సూసైడ్ నోట్లో ప్రశాంత్ పేర్కొన్నారు. పోలీసుల వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకుంటున్నానని లేఖ రాసి ప్రశాంత్ అదృశ్యం అయ్యాడు. అయితే తన భర్తను కాపాడి, సంబంధిత పోలీసులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ బాధితుడు భార్య మాధవి వరంగల్ పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. సాయం కోసం వెళితే హసన్పర్తి పోలీస్ స్టేషన్ పోలీసులు అవమానించారని.. ఆ బాధ భరించలేక తన భర్త ఎటో వెళ్లిపోయాడని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్తకు ఏదైనా జరిగితే దానికి కారణం సిఐ,ఎస్ఐలే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

# యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో 300వ రోజు అన్నదాన కార్యక్రమం



వరంగల్ (గౌతమ్ న్యూస్ ): యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాకు చెందిన పాక కీ.శే సదానందం - సుధ దంపతుల కుమారుడు " పాక సూర్య వంశీ " పుట్టినరోజు సందర్భంగా పాక సూర్య వంశీ - సింధు దంపతుల సహకారంతో స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం ములుగు రోడ్డు , హనుమకొండ లో ఉన్న వృద్ధులకు 300వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాక సుధ , పాక సూర్య వంశీ - సింధు , పాక స్పందన , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వీ , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెళ్ళి కార్తిక్ పాల్గొన్నారు.

# గొడవలకు దూరంగా ఉండాలి

## ఎస్ ఐ చంద్రశేఖర్



కమాన్పూర్(గౌతమ్ న్యూస్ ): కమాన్పూర్ మండలంలో కాంగ్రెస్ టిఆర్ఎస్ , బిజెపి కార్యకర్తలు ఎన్నికల ప్రచారం ఎలాంటి ఘర్షణలకు తావులేకుండా చూసుకోవాలని ఎస్ ఐ చంద్రశేఖర్ పార్టీ నాయకులకు సూచించారు. బస్టాండ్ సెంటర్ లో వివిధ పార్టీల నాయకులతో ఎస్ ఐ మాట్లాడుతూ పార్టీ విభేదాలు పెట్టుకొని గొడవలకు దూరంగా ఉండాలని ఎవరి ప్రచారం వారు చేసుకోవాలన్నారు. ఇబ్బందులు తలపెట్టే కార్యక్రమం చేయవద్దని పార్టీ వాళ్ల గొడవలకు దూరంగా ఉండాలని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన నియమాలన్ను పాటించాలని తెలిపారు.

# పెద్దపల్లి బిజెపి ఎంపీ గోమాస శ్రీనివాస్ ఇంటింటా ప్రచారం






కమాన్పూర్(గౌతమ్ న్యూస్ ): కమాన్పూర్ మండలంలో బిజెపి ప్రచార యాత్ర రతన్ ద్వారా పెద్దపల్లి బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ , జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి చల్ల నారాయణరెడ్డి బిజెపి మండల నాయకులు జిల్లా నాయకులతో ఎస్బీఐ బ్యాంక్ దగ్గర ప్రారంభమై ఈ రోడ్ షో కమాన్పూర్ పలు వీధుల గుండా తిరుగుతూ ఇంటింటా ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అక్రమాలకు పాల్పడుతుందన్నారు. ఓట్ల కోసమని అనేక వాగ్దానాలు చేసి ప్రజలను మోసం చేస్తుందని తెలిపారు. బిజెపి ఎన్నడు మోసం చేయదని తెలిపారు. మోసం చేయని పార్టీ ఒక బీజేపీ అని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద ప్రజలకు సేవలు అందించాలని ఉద్దేశంతో అధికారంలో ఉన్నదని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అనేక మోసపూరిత వాగ్దానాలు చేసి ప్రజలను మోసం చేస్తుందని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా బిజెపి పార్టీని నమ్ముకొని ఉన్న జంగాపల్లి అజయ్ మచ్చ గిరి రాము శ్రీనివాస్ , బిజెపి కార్యకర్తలతో సన్నిహితంగా ఉండి వారితో ఉన్న ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ ,చల్ల నారాయణరెడ్డి ,సునీల్ రెడ్డి తిరుగుతూ అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన గోమాస శ్రీనివాస్ అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళిత చైతన్య వేదిక ఆధ్వర్యంలో నందిగామలో ఉచితంగా చల్లని త్రాగునీరు అందజేత...




నందిగామ (గౌతమ్ న్యూస్ ): దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకులు కన్నె కంటి సజ్జన్ రావు ఆధ్వర్యంలో అంబేద్కర్ కాంటీన్ ద్వారా పేదలకు ఉచితంగా భోజనం అందజేస్తున్న విషయం విధితమే అంతేకాక వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే ప్రజల సౌకర్యార్థం ఉచితంగా చల్లని మంచినీరు ప్రతిరోజు అందించడం జరుగుతున్నది దీనివలన గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే ప్రజలు వేసవి తాపానికి ఉపశమనంగా మంచినీరు తాగి తమ దప్పిక తీర్చుకుంటున్నారు..

# వేసవిలో కొబ్బరి నీళ్లు మంచివని తాగేస్తున్నారా ఐతే వాళ్లు మాత్రం..

వేసవిలో కొబ్బరి నీళ్లుకు మించిన డ్రింక్ లేదని చాలామంది దీనికే ప్రాధాన్యత ఇస్తారు. అందులోనూ ఈ కాలంలోని ఎండల తాపం నుంచి బయటడేందుకు కొబ్బరిబోండాలే తోడ్పడతాయి. ఇది దాహార్తిని తీర్చడమే గాక వడదెబ్బ నుంచి రక్షిస్తుంది. పైగా ఆరోగ్యానికి మంచిది. చర్మానికి మంచి నిగారింపును కూడా ఇస్తుంది. ఈ కొబ్బరి నీటితో ముఖం కడుక్కుంటే కాంతివంతంగా కనిపిస్తుంది. అన్ని ప్రయోజనాలు ఉన్న ఈ కొబ్బరినీళ్లు వల్ల కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా అలాంటి వాళ్లు అస్సలు తాగొద్దని హెచ్చరిస్తున్నారు నిపుణులు. కొబ్బరి నీళ్ల వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా బరువుని అదుపులో ఉంచుతుంది. కడుపులో మంటను తగ్గిస్తుంది. శరీరానికి చలువ చేస్తుంది కూడా. అలాంటి కొబ్బరి నీళ్లను అతిగా తీసుకుంటే మాత్రం చాలా నష్టాలను ఫేస్ చేయాల్సిందే. ఈ కొబ్బరి నీళ్లు ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తాయో అలా అని అతిగా తాగారో అంతే దుష్ప్రభావాలు ఉంటాయిని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అవేంటంటే..



### పక్షవాతం..

కొబ్బరి నీళ్లలో సోడియం, పొటాషియం మరియు మాంగనీస్ వంటి ఎలక్ట్రోలైట్స్ ఉంటాయి. అందుకే కొబ్బరినీళ్లను పరిమితంగా తీసుకంటే బాడీకి చాలా మంచిది. కానీ దీనిని ఎక్కువగా తీసుకోవడం వల్ల శరీరంలో పొటాషియం పరిమాణం పెరిగి.. పక్షవాతానికి గురయ్యే అవకాశం ఉంది.

### అతిసారం..

కొబ్బరి నీళ్లలో మోనోశాకరైడ్లు, పులియబెట్టే ఒలిగోశాకరైడ్లు మరియు పాలియోల్స్ ఉంటాయి. ఇవి షార్ట్ చైన్ కార్బోహైడ్రేట్లు. శరీరంలో ఈ మూలకాల పరిమాణం పెరిగితే... అవి బాడీ నుండి నీటిని పీల్చుకోవడం ప్రారంభిస్తాయి, దీని కారణంగా విరేచనాలు, వాంతులు, గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి కొబ్బరి నీళ్లను రోజూ తాగడం మానేసి అప్పుడప్పుడు మాత్రమే తీసుకోండి.

### లో బీపీ రావచ్చు

కొబ్బరి నీళ్లలో పొటాషియం ఎక్కువగా ఉండటం వల్ల దీన్ని ఎక్కువగా తాగడం వల్ల బీపీ పడిపోయే అవకాశం ఉంది. దీని వల్ల బాధితుడి ప్రాణం ప్రమాదంలో పడుతుంది.

### అలాంటి వాళ్లు..

మధుమేహం ఉన్నవారు కొబ్బరినీళ్లు ఎక్కువగా తాగకూడదు. ఇది చక్కెర మరియు అధిక కేలరీలను కలిగి ఉంటుంది, దీని కారణంగా శరీరంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. అమితు వీటిలో ఆర్టిఫిషియల్ స్వీట్ కాంపౌండ్స్ లేకపోయినా, కొబ్బరి నీళ్లలో చాలా కేలరీలు, కార్బోహైడ్రేట్లు ఉంటాయి. రక్తంలో చక్కెర ఎక్కువగా ఉన్నవారికి ఇది సమస్యగా మారుతుంది. కాబట్టి, రక్తంలో చక్కెర ఎక్కువగా ఉంటే, కొబ్బరి నీళ్లు చాలా మితంగా తాగాలి. బ్లడ్ షుగర్ మందులు తీసుకునేవారికి డేంజర్. అలాగే రక్తపోటుకు సంబంధించి మందులు తీసుకుంటుంటే, కొబ్బరి నీళ్లకు వీలైనంత దూరంగా ఉండాలి. ఈ వ్యాధు ఉన్నవారు కొబ్బరి నీళ్లు తాగాలనుకుంటే వైద్యుడిని సంప్రదించి తీసుకోవడం మంచిది.

గమనిక: ఈ కథనం కేవలం అవగాహన కోసం మాత్రమే ఇచ్చాం. అనుసరించాలనుకుంటే మాత్రం వైద్యులను మీ వ్యక్తిగత ఆరోగ్య నిపుణుల సలహాలు, సూచనలు మేరకు అనుసరించడం ఉత్తమం.

# ఆరు నెలల మారణహోమం.. వేల మరణాలు..




ఇజ్రాయెల్-హమాస్ యుద్ధానికి ఈరోజుతో ఆరు నెలల కాలం పూర్తైంది. గతేడాది అక్టోబర్ 7వ తేదీన ఒక్కసారిగా ఇజ్రాయెల్పైకి వేలాది రాకెట్లు దూసుకొచ్చిన ఘటన ఒక్కసారిగా తీవ్ర కలకలం సృష్టించింది. ఈ దాడికి ఇజ్రాయెల్ ప్రతీ దాడులు చేస్తూ.. హమాస్ నిర్మూలనే లక్ష్యంగా గాజాపై యుద్ధాన్ని కొనసాగిస్తోంది. ఈ యుద్ధం కారణంగా గాజాలో దాదాపు 33వేల మంది ప్రాణాలు కోల్పోయారు. యుద్ధంతో పాలస్తీనీయుల వెతలు.. యావత్ ప్రపంచాన్ని ఆందోళనలకు గురి చేస్తున్నాయి. గాజా ప్రజలు ప్రాణాలు అర చేతిలో పట్టుకుని కాలం వెల్లదీస్తున్నారు. ఈ నేపథ్యంలో నెతన్యాహుకు వ్యతిరేకంగా వేల సంఖ్యలో ఇజ్రాయెల్ ప్రజలు నిరసనలకు పిలుపునిచ్చారు. నెతన్యాహు తీరును తీవ్రంగా ఖండిస్తూ ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాగా, ఇజ్రాయెల్-హమాస్ యుద్ధానికి నేటితో ఆరు నెలలు పూర్తయింది. 'ఆపరేషన్ అల్-అక్సా స్ట్రామ్' పేరిట గతేడాది అక్టోబర్ 7వ తేదీ తెల్లవారుజామున మెరుపుదాడికి పాల్పడిన హమాస్ మిలిటెంట్లు.. దాదాపు 1200 మందిని బలిగొన్నారు. 250 మందికిపైగా బందీలుగా చేసుకుని, గాజాకు తీసుకెళ్లారు. ఈ పరిణామంతో ఉలిక్కిపడిన ఇజ్రాయెల్.. ప్రతి దాడులను మొదలుపెట్టింది. హమాస్ అంతంతోపాటు బందీల విడుదలే లక్ష్యంగా దాడులను ప్రారంభించింది. ఇజ్రాయెల్ ప్రతి దాడుల కారణంగా ఇప్పటివరకు 109 మంది బందీలు సురక్షితంగా విడుదలయ్యారు. ముగ్గురిని సైన్యం నేరుగా కాపాడింది. 36 మంది వరకు బందీలు చనిపోయి ఉండొచ్చని ఇజ్రాయెల్ భావిస్తోంది. ఆ దేశ వైమానిక దాడుల్లో చాలామంది ప్రాణాలు కోల్పోయారని హమాస్ చెబుతోంది. తమవారిని విడిపించాల్సిందిగా ప్రధాని నెతన్యాహుపై బాధితుల కుటుంబీకులు, పౌరుల నుంచి ఒత్తిడి పెరుగుతోంది. మరోవైపు.. దాదాపు 500 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న హమాస్ సొరంగాల్లో చాలావరకు ధ్వంసం చేశామని, 13 వేల మంది ఉగ్రవాదులను హతమార్చామని ఇజ్రాయెల్ చెబుతోంది.

### గాజాలో విపత్కర పరిస్థితులు..

ఇదిలా ఉండగా.. ఇజ్రాయెల్ దాడుల కారనంగా గాజాలో దారుణ పరిస్థితులు నెలకొన్నాయి. సామాన్య పౌరులకు కూడా రక్షణ లేకుండా పోయింది. విపత్కర పరిస్థితుల్లో ఇప్పటివరకు 33 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక ఆరోగ్య విభాగం వెల్లడించింది. మృతుల్లో 70 శాతం మంది మహిళలు, చిన్నారులేనని పేర్కొంది. ఐరాస వివరాల ప్రకారం.. దాదాపు 17 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. స్థానికంగా 56 శాతానికిపైగా భవనాలు ధ్వంసమయ్యాయి. యుద్ధం కారణంగా ఆహారం, ఇంధనం, ఔషధాలు, మంచినీరు, నిత్యావసర సామగ్రి కొరతతో పౌరులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం పరిస్థితులు మరింత దిగజారాయి. ప్రతిఒక్కరూ ఆహారం కోసం ఇబ్బందులు పడుతున్నారని, ఉత్తర ప్రాంతంలో 2 లక్షల మంది విపత్కర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నట్లు ఐరాస ఆహార సంస్థ ఆందోళన వ్యక్తంచేసింది.

### అమెరికా అసంతృప్తి..

గాజాపై దాడులను ఇజ్రాయెల్ వెంటనే ఆపాలని అనేక దేశాలు కోరుతున్నాయి. గాజాలో కాల్పుల విరమణ పాటించాలని ఐరాస భద్రత మండలి, మానవహక్కుల మండలిలు తీర్మానం రూపంలో గొంతెత్తాయి. నవంబరులో ఓసారి కాల్పుల విరమణ సాధ్యమైనప్పటికీ.. మరోసారి ఈ అంశం చర్చల దశలోనే నిలిచిపోయింది. మరోవైపు, హమాస్ను అంతం చేసేవరకు యుద్ధాన్ని ఆపే ప్రసక్తే లేదని నెతన్యాహు స్పష్టం చేస్తున్నారు. ద్విదేశ పరిష్కారాన్ని వ్యతిరేకిస్తోన్న ఆయన తీరుపై మిత్రదేశం అమెరికా సైతం పలుమార్లు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇటీవల కాల్పుల విరమణ విషయంలో జో బైడెన్.. నెతన్యాహును హెచ్చరించారు కూడా. పౌరుల రక్షణ విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని వార్నింగ్ ఇచ్చారు.

### నేడు మరో రౌండ్ చర్చలు..

కాల్పుల విరమణ, బందీల విడుదల కోసం ఆదివారం జరగనున్న మరో రౌండ్ చర్చలకు హమాస్ బృందం కైరో వెళ్తోంది. గతేడాది అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదులు.. దక్షిణ ఇజ్రాయెల్లోకి ప్రవేశించి 1200 మందిని హత్య చేసి 250 మందిని బందీలుగా పట్టుకున్న సంగతి తెలిసిందే. ఇందులో 109 మంది విడుదలయ్యారు. మిగిలిన వారిని విడిపించేందుకు చర్చలు జరుగుతున్నాయి. హమాస్ చెరలోనే 36 మంది వరకు బందీలు ప్రాణాలు కోల్పోయారు. ఇక, ఇజ్రాయెల్ దాడుల్లో హమాస్ చెందిన కమాండర్లు, కీలక నేతలు కూడా చనిపోయిన విషయం తెలిసిందే.

# ఏపీలో మా మద్దతు ఆ పార్టీకే.. తేల్చేసిన ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ



ఢిల్లీ : ఏపీలో సార్వత్రిక ఎన్నికల వేళ రాజకీయాలు తారాస్థాయికి చేరాయి. ఇప్పటికే పలు ప్రధాన పార్టీలు ఎన్నికల కదనరంగంలో దూకాయి. ఓ వైపు టీడీపీ, జనసేన, బీజేపీలు కూటమిగా ఏర్పడి అధికార పార్టీని ఓడిచేందుకు ప్రజాక్షేత్రంలోకి వెళ్లాయి. మరోవైపు వైసీపీ తాము రాష్ట్రంలో చేపట్టిన సంక్షేమ పథకాలే తమను గెలిపిస్తాయనే నమ్మకంతో ప్రచారంలో ముందుకెళ్తోంది. ఈ క్రమంలోనే ఎంఐఎం చీఫ్ చేసిన ప్రకటన సీఎం జగన్‌కు ఊరట కలిగిస్తోంది. తాజాగా, ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో ఏపీలో తమ మద్దతు కచ్చితంగా సీఎం జగన్‌కే ఉంటుందని స్పష్టం చేశారు. వైసీపీ గత ఐదేళ్ల కాలంలో పేదల అభ్యున్నతికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని పేర్కొన్నారు. మైనారిటీల హక్కులను పరిరక్షించేది జగన్ మాత్రమేనని అన్నారు. ఆంధ్రాలో టీడీపీ, జనసేన నటులైతే.. దేశం మొత్తానికి మోడీ మహా నటుడని ఎద్దేవా చేశారు. మోడీని ప్రశ్నించే దమ్ము చంద్రబాబకు ఉందా అని ప్రశ్నించారు. ఒకవేళ రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వస్తే.. మోడీ చేతిలో బాబు కీలుబొమ్మ అవుతాడని సంచలన వ్యాఖ్యలు చేశారు. మోడీని ఢీకొట్టే సత్తా కేవలం జగన్‌కు మాత్రమే ఉందని, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ముస్లీం మైనారిటీలు అంతా వైసీపీకే ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

# ఏపీలో వెలుగు చూపిన పొలిటికల్ ట్రయాంగిల్ లవ్ స్టోరీ



అమరావతి : ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు వేడెక్కాయి. ముఖ్యంగా ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల అటు పాలకపక్షం మీద ఇటు ప్రతిపక్షాల మీద విరుచుకుపడుతున్నారు. తాజాగా ఆమె మాట్లాడుతూ.. వైసీపీ అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై, అలానే టీడీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తెలంగాణ నుండి విడిపోయి నేటికి పది సంవత్సరాలు అయిందని, కానీ ఇప్పటికీ మనకు ప్రత్యేక హోదా లేదని మండిపడ్డారు. పది సంవత్సరాల క్రితమే మనకు ప్రత్యేక హోదా వచ్చి ఉంటే నేడు ప్రతి నియోజకవర్గంలో 50 నుండి వంద కొత్త కంపెనీలు వచ్చేవని అని పేర్కొన్నారు. అదే జరుగుంటే ఇవాళ మన బిడ్డలకు ఎన్ని ఉద్యోగాలు వచ్చేవి, రాష్ట్రం ఎంత అభివృద్ధి చెందేది అని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాలేదు అంటే దానికి కారణం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, చంద్రబాబు నాయుడు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రత్యేక హోదా గురించి పట్టించుకోలేదని, అలానే వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా ముఖ్యమంత్రి అయ్యాక ప్రత్యేక హోదా గురించి ఊసెత్తలేదని షర్మిల దుయ్యబట్టారు. నేడు పాలక పక్ష నాయకుడైన జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడైన చంద్రబాబు ఇద్దరు కూడ బీజేపీకి గులాంగిరీ చేస్తున్నారని మండిపడ్డారు. ఇద్దరూ మోడీతో పొత్తులు తొత్తులుగా తప్ప ఎవరైనా ప్రజల గురించి ఆలోచిస్తున్నారా అని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడుకి మోడీతో బహిరంగ పొత్తు ఉందని, ఇక వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మోడీతో ఉన్నది అక్రమ పొత్తు అని, ఇద్దరికీ ఏం తేడా లేదని దుయ్యబట్టారు. నరేంద్ర మోడీకి చంద్రబాబు నాయుడు, జగన్మోహన్ రెడ్డి రెండు కళ్ళుగా మారారని ఆరోపించారు. స్వప్రయోజనాల కోసం ప్రజల ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టి, నేడు చంద్రబాబు, జగన్ మోడీ కొంగు పట్టుకుని తిరుగుతున్నారని మండిపడ్డారు. మన రాష్ట్రంలో ట్రయాంగిల్ లవ్ స్టోరీ నడుస్తోందని ఎద్దేవ చేశారు. మోడీ మనకు ప్రత్యేక హోదా, రాజధాని, పోలవరం, కడప స్టీల్ ఫ్యాక్టరీ ఏదీ ఇవ్వలేదని, అయినా అయనకు చంద్రబాబు, జగన్ గులాంగిరీ చేస్తున్నారని మండిపడ్డారు.

# బీజేపీకి ఓటేయడం మంచిది.. కాంగ్రెస్ చీఫ్..



ఢిల్లీ : దేశవ్యాప్తంగా ఎక్కడ చూసినా ఎన్నికల గురించిన చర్చ జరుగుతోంది. కాగా రానున్న ఎన్నికల నేపథ్యంలో దేశ రాజకీయాలు వేడెక్కాయి. ఓవైపు పొత్తు పెట్టుకోని మరోవైపు పొత్తు పార్టీలను ప్రత్యర్థులుగా చూస్తూ విమర్శలు కురిపిస్తున్నారు కాంగ్రెస్ నేతలు.

వివరాల్లోకి వెళ్తే..

పశ్చిమ బెంగాల్‌లో టీఎంసీతో కాంగ్రెస్ పార్టీ పొత్తు పెట్టుకున్న విషయం అందరికీ తెలిసిందే. అయితే మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు బహరంపూర్ లోక్‌సభ నియోజకవర్గం అభ్యర్థి అధిర్ రంజన్ చౌదరి మాట్లాడుతూ.. కాంగ్రెస్ కూటమిలో భాగమైన టీఎంసీ పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రానున్న ఎన్నికలు దేశ భవిష్యత్తును నిర్ణయిస్తాయని ఆయన అన్నారు. కనుక ప్రజలు ఆలోచించి లౌకికవాద శక్తులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ వామపక్షాలను ప్రజలు గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ గెలవకపోతే లౌకికవాదానికి ముప్పు తప్పదని ఆయన పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్‌లో భాగమైన టీఎంసీకి ఓటు వేసే కంటే బీజేపీకి ఓటు వేయడం మంచిదని ఆయన అన్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. టీఎంసీతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకున్న నేపథ్యంలో, పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు టీఎంసీకి వ్యతిరేకంగా మాట్లాపై డడం ప్రస్తుతం చర్చినీయాంసంగా మారింది. కాగా పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ చీఫ్ వ్యాఖ్యలటీఎంసీ ఘాటుగా స్పందించింది. రాష్ట్ర కాంగ్రెస్ నేతలు బీజేపీకి బీటీంగా పనిచేస్తున్నారని టీఎంసీ మండిపడింది. ఈ నేపథ్యంలో పశ్చిమ బెంగాల్ చీఫ్ చేసిన వ్యాఖ్యలను సమర్థించేందుకు కాంగ్రెస్ ప్రయత్నించింది. టీఎంసీ కాంగ్రెస్ మిత్రపక్షమని, అలానే ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో ఎవరో ఎడిట్ చేసిన వీడియో అని, పశ్చిమ బెంగాల్ చీఫ్ అలా వ్యాఖ్యానించలేదని కాంగ్రెస్ చెప్పుకొచ్చింది.

# కవితకు మళ్లీ నిరాశే.. బెయిల్ పిటిషన్ తీర్పు వాయిదా




ఢిల్లీ : లిక్కర్ స్కామ్ సీబీఐ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై తీర్పు వాయిదా పడింది. ఈ నెల 6కి న్యాయమూర్తి వాయిదా వేశారు. కవిత బెయిల్ పిటిషన్‌పై తీర్పును మే 6కు స్పెషల్ కోర్టు జడ్జి కావేరి బవేజా వాయిదా వేశారు. అయితే కవిత బెయిల్ పిటిషన్‌పై ఏప్రిల్ 22న కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. రౌస్ అవెన్యూ కోర్టు నేడు తీర్పును రిజర్వ్ చేసింది. ఇక, ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ మార్చి 15న కవితను అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆమె 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీలో భాగంగా తీహార్ జైలులో ఉన్నారు.

# మాజీ ఐఏఎస్‌కు గడ్డుకాలం.. ఓటమి అంచుల్లో వైసీపీ



అమరావతి : మాజీ ఐఏఎస్‌కు గడ్డు పరిస్థితులు ఎదురవుతున్నాయా ?, ఓటమి అంచున వైసీపీ అభ్యర్థి ఏఎండీ. ఇంతియాజ్ అహ్మద్ ఉన్నారా?, ఎమ్మెల్యే హఫీజ్ లోటు స్పష్టంగా కనిపిస్తోందా?, అన్ని వర్గాల నేతలు, ప్రజలను కలుపుకునిపోవడంలో ఇంతియాజ్ విఫలమయ్యారా?

అంటే అవుననే సమాధానం వస్తోంది.

సార్వత్రిక ఎన్నికలకు కేవలం 12 రోజులు మాత్రమే మిగిలి ఉండడం.. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేవలం మైనార్టీల వరకే పరిమితం కావడంతో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. మాజీ ఐఏఎస్ వెంట మాజీ ఎమ్మెల్యే ఎస్వీ ఉన్నప్పటికీ ఆశించిన స్థాయిలో ప్రచారం సాగడంలేదనే విమర్శలున్నాయి. ఈ క్రమంలో ఇంతియాజ్ వర్గీయులు ఎస్వీపై గుర్రుమంటున్నారు. మరోవైపు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి టీజీ.భరత్ మాత్రం అన్ని వర్గాల ప్రజలను, నేతలను కలుపుకునిపోతూ విజయ తీరాలకు చేరువగా ఉన్నారు. ఇలాంటి పరిణామాల నేపథ్యంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దిక్కుతోచనిస్థితిలో పడ్డారు. ర్నూలు నియోజకవర్గం 1951లో ఏర్పడింది. ఈ నియోజకవర్గంలో మొత్తం 2,70,942 మంది ఓటర్లున్నారు. అందులో పురుష ఓటర్లు 1,31,150 మంది, మహిళా ఓటర్లు 1,39,760 మంది ఉన్నారు. థర్డ్ జెండర్ ఓటర్లు 32 మంది ఉన్నారు. ఈ నియోజకవర్గంలో పురుష ఓటర్ల కంటే 8,610 మంది మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. ఈ సెగ్మెంట్ కు ఇప్పటిదాకా 15 సార్లు ఎన్నికలు జరిగాయి. అందులో కాంగ్రెస్ పార్టీ 8 సార్లు విజయం సాధించింది. టీడీపీ రెండు సార్లు, వైసీపీ ఒకసారి, సీపీఎం ఒకసారి, ఇండిపెండెంట్ అభ్యర్థి ఒక సారి విజయం సాధించారు. 1952లో కాంగ్రెస్ తరపున దామోదరం సంజీవయ్య, 1955లో మహబూబ్ అలీఖాన్, 1962లో టీకేఆర్.సమ ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలుపొందారు. 1967లో కేఈ మాదన్న, 1972లో పి.రహిమాన్ ఖాన్, 1978లో మహమ్మద్ ఇబ్రహీం ఖాన్ లు కాంగ్రెస్ తరపున గెలుపొందారు. 1983లో వి.రాంభూపాల్ చౌదరి టీడీపీ తరపున గెలుపొందారు. 1985, 1989లో వి.రాంభూపాల్ చౌదరి కాంగ్రెస్ తరపున గెలు పొందారు. 1994, 2004లో ఎంఏ.గఫూర్ సీపీఎం తరపున గెలుపొందారు. 1999 లో టీడీపీ తరపున, 2009లో కాంగ్రెస్ తరపున టీజీ.వెంకటేష్ ఎమ్మెల్యేగా గెలు పొందారు. 2014లో వైసీపీ తరపున ఎస్వీ మోహన్ రెడ్డి, 2019లో అబ్దుల్ హఫీజ్ ఖాన్ లు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. ప్రస్తుతం 2024 ఎన్నికల్లో వైసీపీ తరపున మాజీ ఐఏఎస్ అధికారి ఏఎండీ. ఇంతియాజ్ అహ్మద్, టీడీపీ తరపున టీజీ.భరత్, కాంగ్రెస్ ఉమ్మడి అభ్యర్థిగా సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ బరిలో ఉన్నారు. అందులో వైసీపీ, టీడీపీ అభ్యర్థులు ప్రధాన పోటీదారులుగా ఉన్నారు.

టీడీపీకి ప్లస్‌గా వైసీపీ ప్రచారాలు

వైసీపీ ప్రచారాలు టీడీపీ అభ్యర్థి టీజీ.భరత్ కు ప్లస్‌గా మారాయి. ఉద్యోగాన్ని వదిలి అప్పటికప్పుడు పార్టీలో చేరిన మాజీ ఐఏఎస్ అధికారి ఏఎండీ.ఇంతియాజ్ అహ్మద్ కు వైసీపీ అధిష్టానం ఎమ్మెల్యే టికెట్ కేటాయించింది. ఈయన ప్రకటన తర్వాత కర్నూలులో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. ఎలాంటి రాజకీయ అనుభవం లేని ఈయన ప్రజలను, నేతలను కలుపుకునిపోవడంలో విఫలమయ్యారనే విమర్శలున్నాయి. ప్రచార సభల్లో హఫీజ్ ఖాన్ లోటు స్పష్టంగా కనిపిస్తోంది. హఫీజ్ ఖాన్ ప్రచారానికి వస్తే ఇబ్బందులు వస్తాయన్న ఉద్దేశంతో మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి అధిష్టానంతో మాట్లాడి ఆయనను ప్రచారానికి రాకుండా అడ్డుపడినట్లు హఫీజ్ వర్గీయులు చర్చించుకుంటున్నారు. అయితే ఎస్వీ మోహన్ రెడ్డి మైనార్టీ కాలనీల్లో మాత్రమే ప్రచారం చేసి పరోక్షంగా ఇతర వర్గానికి దూరం చేస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. దీన్ని అదునుగా భావించి టీడీపీ అభ్యర్థి టీజీ భరత్ ప్రచారానికి మరింత పదును పెట్టారు. మైనార్టీలు ఇంతియాజ్ వెనుక ఉంటే భవిష్యత్తులో తనకు రాజకీయ భవిష్యత్తు ఉండదని భావించిన ఎస్వీ ప్రచారాన్ని కూడా చప్పగా చేస్తున్నారని హఫీజ్ వర్గీయులు ఆరోపిస్తున్నారు. ప్రత్యేకించి ఇంతియాజ్ కార్యాలయం వద్ద మైనార్టీలు తప్ప ఇతర సామాజిక తరగతికి చెందిన వారు కనిపించకపోవడం దురదృష్ట కరం. ఏదేమైనా మాజీ ఐఏఎస్ కర్నూలు రాజకీయాల్లో పాస్ అవుతారో లేదో వేచి చూడాలి.

# కూటమిలో కుమ్ములాటలు.. మూడు పార్టీల్లో భగ్గుమన్న విభేదాలు...



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో మూడు పార్టీల పొత్తుతో ఎన్నికల్లోకి వెళ్తున్న కూటమిలో రచ్చ మొదలైంది. ఎవరికి వారే ఆధిపత్యం కోసం ప్రయత్నిస్తున్నారు. ఏకంగా ప్రచార సమయంలోనే వీరి మధ్య రగడ బయట పడిపోతోంది. కూటమిలో కుమ్ములాటలు మొదలయ్యాయి. టీడీపీలోనే వర్గపోరు కొనసాగుతుంటే, అటు తెలుగుదేశం, బీజేపీ, జనసేన మధ్య కూడా ఆధిపత్యపోరు నడుస్తోంది. కొన్నిచోట్ల జనసేన ప్రచారానికి రావొద్దంటూ టీడీపీ నేతలు హుకుం జారీ చేస్తున్నారు. నంద్యాల జిల్లాలో కోట్ల వర్గం, ధర్మవరం సుబ్బారెడ్డి వర్గం మధ్య నువ్వా..నేనా? అనే రీతిలో ఆధిపత్యపోరు నడుస్తోంది. ప్యాపిలి మండలం పెద్ద పూజర్లలో ఏకంగా రాళ్లతో దాడి చేసుకునే వరకు వెళ్లింది వ్యవహారం. ప్రసాద్ వర్గం, తప్పెల శీను వర్గాలుగా విడిపోయి కట్టెలతో రాళ్లతో దాడి చేసుకున్నారు. టీడీపీ అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డికి మా వర్గం ముందు దండ వెయ్యాలి అంటే, మా వర్గం ముందు దండ వేయాలి అని ఇరు వర్గాలు ఘర్షణకు దిగాయి. ఎంత సముదాయించినా ఎవరూ వినకపోవడంతో దీన్ని తట్టుకోలేక కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి కారు ఎక్కి అక్కడి నుంచి వెనక్కి వెళ్లిపోవాల్సి వచ్చింది. విశాఖపట్నం జిల్లా భీమిలి నియోజకవర్గంలో జనసేన పార్టీ నేతలకు ఘోర అవమానం ఎదురైంది. టీడీపీ ప్రచార రథంపై నుంచి జనసేన నేతలను బలవంతంగా గెంటేశారు. గల్లాలు పట్టి కిందకు లాగేశారు టీడీపీ నేతలు. టీడీపీ ప్రచార రథంపై జనసేన జెండాలు లేకుండా ప్రచారం చేయడాన్ని జనసేన పార్టీ శ్రేణులు ప్రశ్నించాయి. దీంతో ఆగ్రహించిన టీడీపీ నేతలు, జనసేన నేతలను, ఆపార్టీ జెండాలు పట్టుకుని ప్రచార రథం ఎక్కిన వారిని బలవంతంగా దించేశారు. ప్రచార రథం దిగిపోవాలని హెచ్చరించారు. దెందులూరు మాజీ ఎమ్మెల్యే, ఇప్పుడు అదే నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున బరిలో నిలిచిన చింతమనేని ప్రభాకర్ కూడా జనసేన పార్టీ నేతలపై అసహనం వ్యక్తం చేశారు. తమతో కలిసి ప్రచారానికి వస్తే రండి..లేదంటే వద్దు అని కామెంట్ చేశారు. దీంతో అటు పోలింగ్ తేదీ దగ్గర పడుతున్న వేళ కూటమిలో కుమ్ములాటలు మూడు పార్టీల అగ్రనేతలకు తలనొప్పిగా తయారయ్యాయి.

# అది ఊహించలేని విధ్వంసం.. 72 నిమిషాల్లో 300కోట్ల మంది మృత్యువాత



ఢిల్లీ : రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో నాటో దళాలు ప్రవేశించాయి. అమెరికా, ఫ్రెంచ్ మెరైన్ కమాండోలు నేరుగా ఉక్రెయిన్ యుద్ధంలోకి ప్రవేశించారని.. ఇప్పుడు %చీూుూ% వైమానిక దళ పైలట్లు కూడా సైనిక కార్యకలాపాలను ప్రారంభించవచ్చని రష్యన్ ఇంటెలిజెన్స్ నివేదించింది. ఇది కేవలం ప్రపంచ యుద్ధ హెచ్చరిక అని అర్థం. అణు దాడికి రష్యా సన్నాహాలు పూర్తయ్యాయని రష్యా కోసం గూఢచర్యం చేస్తున్న జర్మన్ మిలటరీ అధికారి ఒకరు తెలిపారు. వ్లాదిమిర్ పుతిన్ ఎప్పుడైనా హైపర్‌సోనిక్ క్షిపణులతో అణు దాడికి ఆదేశాలు జారీ చేయవచ్చు. అణుయుద్ధం చెలరేగితే 72 నిమిషాల్లోనే భూమిపై 5 వేల అణు విస్ఫోటనాలు జరుగుతాయి.. ఊహకందని విధ్వంసం జరుగుతుందని భయాం దోళన వ్యక్తం చేశారు. 72 నిమిషాల్లో భూమి ఎలా కూలిపోతుందో అర్థం చేసుకోండి. రష్యా క్షిపణిని ప్రయోగించిన వెంటనే అది 25వ నిమిషంలో న్యూయార్క్ చేరుకుంటుంది. న్యూక్ మ్యాప్ అంచనాల ప్రకారం, ఈ మొదటి దాడిలోనే 16 లక్షల మంది చనిపోగా, 30 లక్షల మంది గాయపడతారు. దీని తరువాత, భూమిపై అణు యుద్ధం 25 నుండి 50 నిమిషాల్లో ప్రారంభమవుతుంది. ఐరోపాపై రష్యా దాడులు ప్రారంభమవుతాయి. అమెరికా, ఫ్రాన్స్‌లు కలిసి రష్యాపై అణుదాడులు చేయనున్నాయి. అమెరికా, బ్రిటన్‌లు కలిసి చైనాపై అణుదాడి చేయనుండగా, చైనా కూడా ప్రతీకారం తీర్చుకుంటుంది. రష్యా కూటమిలో ఉన్న ఉత్తర కొరియా కూడా అమెరికా, యూరప్‌లపై దాడికి దిగనుంది. 50వ నిమిషం నుంచి 72వ నిమిషం వరకు భారీ విధ్వంసం జరుగుతుంది. అంటే ఈ 22 నిమిషాల్లో భూమిపై 5,000 అణు విస్ఫోటనాలు జరిగినట్లు అంచనా. ఈ పేలుళ్లలో 300 కోట్ల మందికి పైగా మరణిస్తారు. 74,000 సంవత్సరాల క్రితం సుమత్రా అడవులలో అగ్నిపర్వత విస్ఫోటనం జరిగింది. ఇది అత్యంత వినాశకరమైనది. 74,000 సంవత్సరాల క్రితం సంభవించిన అగ్నిపర్వత విస్ఫోటనాన్ని టోబా సూపర్ ఎరప్షన్ అని పిలుస్తారు. ఈ విస్ఫోటనం 1,000 అణు బాంబుల శక్తితో కూడిన పేలుడుగా పరిగణించబడింది. ఆ సమయంలో 220 కోట్ల టన్నుల సల్ఫర్ డై ఆక్సైడ్ వాతావరణంలోకి వ్యాపించి భూమి గడ్డకట్టడం ప్రారంభించింది. ఇప్పుడు, 5,000 అణు విస్ఫోటనాల కారణంగా,



1,100 కోట్ల టన్నుల సల్ఫర్ డయాక్సైడ్ భూమి, పర్యావరణాన్ని కప్పివేస్తుంది. ఈ దట్టమైన పొగ మేఘం వల్ల సూర్యరశ్మి భూమికి చేరదు. ఇది భూమిపై అణు శీతాకాలం ప్రారంభమవుతుంది. 'ఎ సినారియో' పుస్తకంలో విధ్వంసం 100 ఏళ్లపాటు కొనసాగుతుందని అంచనా వేసింది. రష్యా అణు దాడుల ముప్పును యూరప్ చాలా తీవ్రంగా పరిగణిస్తోంది. రష్యా కోసం గూఢచర్యం చేస్తున్న ఓ జర్మన్ సైనికుడు ఈ మేరకు సమాచారం ఇచ్చాడు. జర్మన్ భద్రతా ఏజెన్సీ జర్మన్ సాయుధ దళాల అధికారిని అరెస్టు చేసింది. ఆ అధికారి రష్యా గూఢచర్యానికి పాల్పడ్డారని ఆరోపించారు.

జర్మనీపై అణుదాడి జరుగుతుందా?

ఆ అధికారి డ్యూసెల్డార్ఫ్ కోర్టులో తన వాంగ్మూలాన్ని నమోదు చేశారు. జర్మనీ గూఢచారి ప్రకారం, రష్యా అణు విస్ఫోటనం చేయబోతోంది. త్వరలో జర్మనీపై అణుదాడి జరిగే అవకాశం ఉందని చెప్పారు. ఉక్రెయిన్ యుద్ధం యూరప్‌లోని అనేక దేశాలకు విస్తరించబోతోందని అతనికి చెప్పారు. అతని కుటుంబం భద్రతకు హామీ ఇవ్వడం ద్వారా రష్యా అతనిని తన గూఢచారిగా చేసింది. జర్మన్ గూఢచారి నివేదిక ప్రకారం, ఇప్పుడు నిజం బయటకు రావడం ప్రారంభమైంది. ఎందుకంటే ఉక్రెయిన్ వెలుపల కూడా రష్యన్ దాడులు ప్రారంభమయ్యాయి. ఏప్రిల్ 30న, చెక్ రిపబ్లిక్‌లోని వెర్బాటిమ్ ఆయుధాల డిపోలో పేలుళ్లు సంభవించాయి. ఈ పేలుళ్లకు రష్యా ఏజెంట్లు పాల్పడ్డారని చెక్ ఏజెన్సీ పేర్కొంది. ఐరోపాలో యుద్ధ విస్తరణ భయం వ్యాపిస్తోంది, అందుకే అమెరికా అణు సహకార కార్యక్రమంలో చేరడానికి పోలాండ్ కూడా దరఖాస్తు చేసుకుంది. అమెరికా అణ్వాయుధాలను త్వరలో పోలాండ్‌లో మోహరించవచ్చు. ఇది కాకుండా, యూరోపియన్ యూనియన్ అణు సహకార బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ బృందంలో యూరోపియన్ దేశాలకు చెందిన ఇంటెలిజెన్స్ అధికారులు ఉన్నారు. రష్యా అణు కార్యకలాపాలపై నిఘా ఉంచారు. ఉక్రెయిన్ యుద్ధం అణు విస్ఫోటనం అని ఐరోపా దేశాల గూఢచార సంస్థలు ఖచ్చితంగా చెబుతున్నాయి. ఇది జరిగితే అనూహ్యమైన విధ్వంసం ఖాయం.

## 2025 పద్మ అవార్డుల నామినేషన్ ప్రక్రియ ప్రారంభం




హైదరాబాద్: పద్మ అవార్డులు 2025 కోసం ఆన్లైన్ నామినేషన్ ప్రక్రియ బుధవారం ప్రారంభమైంది. సెప్టెంబర్ 15వ తేదీ నామినేషన్ స్వీకరణకు ఆఖరి గడువు. అవార్డుల కోసం నామినేషన్లు లేదా సిఫార్సులను 'రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్'లో ఆన్లైన్ ద్వారా స్వీకరించడం జరుగుతుంది. అలాగే నామినేషన్లు రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్లో అందుబాటులో ఉన్న ఫార్మాట్లో పేర్కొన్న అన్ని సంబంధిత వివరాలను కలిగి ఉండాలి. అవార్డులకు సిఫార్సు చేయబడిన వ్యక్తుల విశిష్టమైన, అసాధారణమైన విజయాలను స్పష్టంగా తెలియజేయాలి. దీనికి సంబంధించిన వివరాలు హోం మంత్రిత్వ శాఖ వెబ్సైట్లోని పద్మ అవార్డుల పోర్టల్లో 'అవార్డ్స్ అండ్ మెడల్స్' శీర్షికలో కూడా అందుబాటులో ఉంచడం జరిగింది. ఇక పద్మ అవార్డులు భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న తర్వాత అత్యంత ముఖ్యమైన గౌరవాలు. వీటిని మూడు విభాగాలలో ఇవ్వడం జరుగుతుంది. పద్మవిభూషణ్, పద్మభూషణ్, పద్మశ్రీ. పద్మ పురస్కారాలను భారత ప్రభుత్వం 1954లో ప్రారంభించింది. 1955లో దీనికి పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ అని పేరు పెట్టారు. అప్పటి నుంచి ప్రతియేటా భారత రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మ అవార్డుల ప్రధానం జరుగుతోంది. వివిధ రంగాలలో విశిష్టమైన సేవ చేసిన వారికి పద్మ అవార్డులు ఇవ్వడం జరుగుతుంది. కళ, సాహిత్యం, విద్య, క్రీడలు, వైద్యం, సామాజిక సేవ, సైన్స్, ఇంజనీరింగ్, పబ్లిక్ అఫైర్స్, సివిల్ సర్వీస్, వాణిజ్యం, పరిశ్రమలు ఇలా అన్ని రంగాలలో విశిష్టమైన సేవలకు పద్మ పురస్కారాలు అందించబడతాయి. జాతి, వృత్తి, స్థానం, లింగ భేదం లేకుండా వ్యక్తులందరూ ఈ అవార్డులకు అర్హులే. అయితే, వైద్యులు, శాస్త్రవేత్తలు మినహా పీఎస్యూలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు పద్మ అవార్డులకు అర్హులు కాదు. ఇదిలాఉంటే.. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం పద్మ అవార్డులను 'పీపుల్స్ పద్మ'గా మార్చే యోచనలో ఉన్నట్టు తెలుస్తోంది.

## కేసీఆర్కు ఈసీ షాక్ 48 గంటల నిషేధం

- కాంగ్రెస్ నేతలపై అసభ్య వ్యాఖ్యల పట్ల ఎన్నికల సంఘం సీరియస్
- ఎలాంటి రోడ్ షోలు, ఇంటర్వ్యూలు ఇవ్వోద్దని ఆదేశాలు




న్యూఢిల్లీ : బీఆర్ఎస్ అధినేత కే చంద్ర శేఖర్ రావు ఎన్నికల ప్రచారానికి కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీఐ) బ్రేక్ వేసింది. కాంగ్రెస్ నేతలపై కేసీఆర్ చేసిన అసభ్యకర వ్యాఖ్యలపై ఆ పార్టీ రాష్ట్ర నేతలు చేసిన ఫిర్యాదుపై చర్యలు చేపట్టింది. ఇతర రాజకీయ పార్టీలు, ఆ పార్టీల నేతలపై అసభ్యకర వ్యాఖ్యలు చేయకూడదన్న ఎన్నికల నియమావళిని కేసీఆర్ ఉల్లంఘించారని పేర్కొంది. అందుకు గాను ఆర్టికల్ 324 ప్రకారం బుధవారం రాత్రి 8 గంటల నుంచి తదుపరి 48 గంటలు ఎలాంటి రోడ్ షోలు, ఇంటర్వ్యూలు ఇవ్వొద్దని నిషేధం విధించింది. ఎలాంటి బహిరంగ సభలు, ప్రజల ఊరేగింపులు, ర్యాలీలు, షోలు, మీడియాలో ఇంటర్వ్యూలు, పబ్లిక్ ప్రచారాలు చేపట్టవద్దని స్పష్టం చేసింది. ఈ మేరకు బుధవారం ఈసీఐ ప్రిన్సిపల్ సెక్రెటరీ మలై మల్లిక్ నాలుగు పేజీల ఉత్తర్వులను విడుదల చేశారు. ఏప్రిల్ 5న సిరిసిల్లలో మీడియా సమావేశంలో కేసీఆర్ మాట్లాడుతూ 'ప్రజలను బతకడానికి పాపడాలు, నిరోధులు అమ్ముకోమని చెప్పడానికి కాంగ్రెస్ నేతలు కుక్కల కొడుకులా?. నీళ్లివ్వడం చేతకాని లత్కోర్లు రాజ్యమేలుతున్నరు. అసమర్థులు, చవటలు, దద్దమ్మలు ఈ రాజ్యంలో ఉన్నరు. అబద్ధాలతో కేవలం 1.8 శాతం ఓట్లు సాధించి అధికారంలోకి వచ్చారు. పంటలకు రూ.500 బోనస్ ఇవ్వకపోతే మీ గొంతు కోస్తం, చంపేస్తాం' అని కేసీఆర్ అసభ్యకర వ్యాఖ్యలు చేశారు. ఈ కామెంట్స్ పై ఏప్రిల్ 6న టీపీసీసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జీ నిరంజన్ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించిన వీడియో ఫుటేజీ, ఇతర సాక్ష్యాధారాలను అందించారు. అలాగే ఈసీ.. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ద్వారా నివేదిక తెప్పించుకుంది. కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను జిల్లా ఎన్నికల అధికారి ఇంగ్లీష్లోని అనువదించి పంపించారు. ఈ వ్యాఖ్యలను పరిశీలించిన ఈసీ కేసీఆర్ పై చర్యలు తీసుకుంది. సిరిసిల్ల లో కాంగ్రెస్పై కేసీఆర్ చేసిన అసభ్యకర వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబడుతున్నట్లు స్పష్టం చేసింది. ఆయన ఎన్నికల ప్రచారం పై తాత్కాలిక నిషేధం విధించింది.

## కోవిషీల్డ్ ముప్పు కారణాలపై దర్యాప్తునకు మెడికల్ ప్యానెల్

న్యూఢిల్లీ : కొవిషీల్డ్ వ్యాక్సిన్ భద్రతా అంశాలపై వివాదం బుధవారం సుప్రీంకోర్టుకు చేరింది. ఈ వ్యాక్సిన్ వేసుకున్నందు వల్ల తలెత్తే రిస్క్ కారణాలపై అధ్యయనం చేసేందుకు నిపుణులతో కూడిన మెడికల్ కమిటీని ఏర్పాటు చేయాలని కోరుతూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. 'దేశంలో 175కోట్లకు పైగా కొవిషీల్డ్ డోస్లు వేశారు. కోవిడ్ వచ్చిన తర్వాత గుండెపోటుతో, అకస్మాత్తుగా వ్యక్తులు కుప్పకూలి మరణించడం వంటి సంఘటనలు పెరిగాయి. యువకుల్లో కూడా గుండెపోటు కేసులు పెరిగాయి. తాజాగా కొవిషీల్డ్ డెవలపర్ బ్రిటన్ కోర్టులో దాఖలు చేసిన డాక్యుమెంట్ నేపథ్యంలో పెద్ద సంఖ్యలో ప్రజలకు వేసిన కొవిషీల్డ్ వ్యాక్సిన్ ప్రమాదకర పర్యవసానాల ముప్పుపై ఆలోచించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. 'అని న్యాయవాది విశాల్ తివారీ దాఖలు చేసిన పిటిషన్ పేర్కొంది.అత్యంత అరుదైన కేసుల్లో రక్తంలో ప్లేట్లెట్ల సంఖ్య తగ్గిపోవడం, రక్తం గడ్డ కట్టడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం వుండవచ్చని ఈన్ వేసుకున్న తర్వాత రక్తం గడ్డ కట్టడం, గుండెవాపు వంటి సమస్యలు పెరిగాయని వ్యాక్సిన్ను రూపొందించిన ఆస్ట్రాజెనికా కంపెనీ పేర్కొందని ఆ పిటిషన్ తెలిపింది. కోవిడ్ వ్యాక్సిఅంతర్జాతీయంగా జరిగిన అధ్యయనాల్లో వెల్లడైంది. ఎయిమ్స్కు చెందిన నిపుణిడి నేతృత్వంలో మెడికల్ ప్యానెల్ను ఏర్పాటు చేయాలని, రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి పర్యవేక్షణలో విచారణ సాగాలని పిటిషన్ పేర్కొంది. వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నవారు లేదా మరణించిన వారి కుటుంబాలకు లేదా ఆ వ్యక్తులకు వ్యాక్సిన్ నష్టపరిహార చెల్లింపు వ్యవస్థను ఏర్పాటు చేయాలని, ఈ మేరకు కేంద్రానికి ఆదేశాలు జారీ చేయాలని తివారీ కోరారు.

## బలరాం నాయక్ గారి గెలుపు తథ్యం

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి భూక్య బాలు నాయక్.



మహబూబాబాద్ ప్రతినిధి, గౌతమ్ న్యూస్, ఎప్రిల్02: మహబూబాబాద్ పార్లమెంటు ఎన్నికల్లో మాజీ కేంద్ర మంత్రి వర్యులు మహబూబాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపు నల్లేరు మీద నడకె అని తెలిపి సంతోష వ్యక్తం చేసిన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి భూక్య బాలు నాయక్ తెలిపారు వారు ఎన్నికల ప్రచారంలో బాగంగా మహబూబాబాద్ లోని పలు చోట్ల పొరిక బలరాం నాయక్ గెలుపు కోరకు విస్తృతంగా ప్రచారం చేశారు వారు మాట్లాడుతూ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవం కోసం సోనియా గాంధీ గారి కృషితో మనం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం, తెలంగాణ రాష్ట్రం లో బీ.ఆర్. యస్ ప్రభుత్వం తప్పుడు వాగ్ధానంతో రెండు సార్లు అధికారం చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని దుయ్యపట్టారు. కాంగ్రెస్ పార్టీ లౌకిక పార్టీ అని బి. జె. పి. పార్టీ మతతత్వ పార్టీ అని బి. ఆర్.యస్. బెవర్స్ పార్టీ అని ఈ రెండు పార్టీలు దేశాన్ని , రాష్టాన్ని అప్పుల పాలు చెసిందన్నారు.ఈ య్నొక్క రెండు పార్టీ లకు డిపాజిట్ గల్లంతు చెసి కాంగ్రెస్ పార్టీని అఖండ మెజారిటీ తో గెలిపించి రాహూల్ గాంధీ ని ప్రధాన మంత్రి చేసి దేశాన్ని రాక్షించుకోవాలి ప్రజలకు విన్నవించారు.



కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జెన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి, మహబబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ బలరాం నాయక్ గారి గెలుకు కోరకు తీవ్రంగా శ్రమిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

# 70 లక్షల మంది మహిళల పేర్లు మిస్సింగ్

- పెండ్లి అయ్యాక.. యూపీ ఓటర్ల జాబితా నుంచి ఓట్లు గల్లంతు
- వివాహం తర్వాత పలు ఆంక్షలు, సమస్యలు
- ఓటరు ఐడీ కోసం అత్తింటి వారి అనుమతి అవసరం




లక్నో : యూపీలో ఓటరు జాబితా నుంచి పెండ్లైన మహిళల ఓట్లు గల్లంతవుతున్నాయి. ఇలా దాదాపు 70 లక్షల మంది మహిళల పేర్లు ఓటరు జాబితాలో లేకపోవటం చర్చనీయాంశంగా మారుతున్నది. ఓటు వేయటానికి వారు అర్హులే అయినప్పటికీ.. ఓటరు జాబితాలో వారి పేర్లు కనిపించటం లేదు. దీంతో సదరు మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకోలేకపోతున్నామని వాపోతున్నారు. పెండ్లైన తర్వాత మహిళలపై పలు ఆంక్షలు వస్తున్నాయి. సమస్యలూ ఉంటున్నాయి. అత్తమామల అనుమతితోనే వారు ఓటరు ఐడీలను పొందాల్సి వస్తున్నది. 'పెండ్లికి ముందు, నేను నా సోదరులను ఓటింగ్ అడిగినప్పుడల్లా, వారు నాకు పెండ్లి తర్వాత ఓటు వేయాలని చెప్పారు. నాకు పెండ్లయ్యాక అధికారులు మా ఇంటికి స్వయంగా వెళ్లి ఓటరు గుర్తింపు కార్డు ఇస్తారని నా భర్త చెప్పేవాడు. కానీ ఎప్పుడూ అలా జరగలేదు. నా కుటుంబంలో, ఓటు వేయాలనే నా కోరికను ఎవరూ సీరియస్గా తీసుకోరు. కానీ ఈ సంవత్సరం ఓటు గురించి నేనే బాధ్యత తీసుకున్నాను. ఓటర్ ఐడీ కార్డును ఎలా పొందాలో తెలుసుకున్నాను. జనవరిలో పని నుంచి ఒక రోజు సెలవు తీసుకున్నా. నగరంలోని ఒక ప్రాథమిక పాఠశాలకు వెళ్లి, చివరకు దానిని పొందాను' అని పశ్చిమ యూపీకి చెందిన నిర్మల అనే మహిళ ఒకరు తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం యూపీలో 18 ఏండ్లు పైబడిన మహిళలు దాదాపు 7.7 కోట్ల మంది ఉన్నారు. అయితే భారత ఎన్నికల సంఘం(ఈసీఐ) గణాంకాల ప్రకారం రాష్ట్రంలో కేవలం 7 కోట్ల మంది మహిళా ఓటర్లు మాత్రమే నమోదయ్యారు. అంటే, దాదాపు 70 లక్షల మంది మహిళా ఓటర్ల పేర్లు గాయబ్ అయ్యాయి. యూపీలోని ఒక్కో నియోజకవర్గం నుంచి సగటున 87,500 మంది మహిళా ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోతున్నారు. ప్రణరు రారు, దొరబ్ ఆర్ సోపరివాలా రాసిన ది వెర్డిక్ట్ అనే పుస్తకంలో మహిళా ఓటర్ల మిస్సింగ్ విషయం కూడా ప్రస్తావించబడింది. పుస్తకం డేటా ప్రకారం.. 2019 ఎన్నికలకు ముందు, భారత్ అంతటా 2.1 కోట్ల మంది మంది మహిళా ఓటర్లు జాబితా నుంచి మిస్స య్యారు. ఇందులో యూపీ నుంచి అధికంగా ఉన్నారు. ఆ తర్వాతి స్థానాల్లో మహారాష్ట్ర (23 లక్షలు), రాజస్థాన్ (12 లక్షలు), బీహార్ (8 లక్షలు), మధ్యప్రదేశ్ (80 లక్షలు)లు ఉన్నాయి. 2019 లోక్సభ ఎన్నికలలో జాతీయ సగటు పరంగా పురుషులు, మహిళా ఓటర్లలో దాదాపు సమాన శాతం పోలింగ్ నమోదు కాగా.. యూపీ వంటి కొన్ని రాష్ట్రాలు వెనుకబడి ఉన్నాయి. యూపీలో ఓటర్ల సంఖ్య 2021లో 14.71 కోట్ల నుంచి 15.02 కోట్లకు పెరిగింది. ఇందులో దాదాపు 7 కోట్ల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. 2022లో, అప్పటి యూపీ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ అజరు కుమార్ శుక్లా మాట్లాడుతూ.. ఓటర్ల జాబితాల సవరణ సమయంలో మహిళలు పెద్ద సంఖ్యలో నమోదు చేసుకోవడం వల్ల లింగ నిష్పత్తి 11 పాయింట్లు మెరుగుపడిందనీ, నవంబర్ 1, 2021 నాటికి 1,000 మంది పురుష ఓటర్లకు 857 మంది మహిళలు ఉన్నారనీ, డిసెంబర్ 5, 2021 నాటికి అది 868కి చేరిందని వివరించారు. 'నా ఓటరు గుర్తింపు కార్డును నా భర్త పొందాడు. ఒకరోజు నా ఆధార్ కార్డు తీసుకుని దరఖాస్తు చేశాడు. నేను ఏ రాజకీయ పార్టీకి లేదా గుర్తుకు ఓటు వేయాలో అర్థం కావడం లేదు. ఆయన సూచించే పార్టీకే నా ఓటు వేస్తాను' అని కవిత(25) అన్నారు. ఓబీసీలు అధికంగా ఉండే యూపీలోని ఖేరా గ్రామంలో అమత కశ్యప్(35) మాట్లాడుతూ.. ఒక పంచాయతీ సభ్యుడు తన మామగారిని తట్టి లేపిన తర్వాతే తనకు ఓటరు ఐడీ కార్డు వచ్చిందని చెప్పారు.'ఇక్కడి మహిళలు, అత్తమామలు అనుమతించిన తర్వాతే ఓటరు గుర్తింపు కార్డులు పొందడం ఆనవాయితీ. మేము వెళ్లి దానిని ఎలా డిమాండ్ చేస్తాము?' అని ఆమె వాపోయారు.

'మాకు రోడ్డు ఎందుకు లేదు?'

బాగ్పత్ గ్రామాల్లోని మహిళా ఓటర్లకు, మద్యపానం నుంచి మహిళల భద్రత వరకు సంక్షేమ పథకాల పంపిణీ వరకు అన్నీ సమస్యాత్మకంగానే ఉన్నాయని అక్కడి స్థానికులు చెప్తున్నారు. ఖేరాకు చెందిన ఒక ఇంటి పనిమనిషి(40) డాలీ కశ్యప్ మాట్లాడుతూ.. బాగ్పత్లో అక్రమ మద్యం కారణంగా ఇటీవల నలుగురు మరణించారని చెప్పారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో, యూపీ ఎక్సైజ్ ఆదాయంలో ఆల్ టైమ్ హై రికార్డ్తో కర్నాటకను అధిగమించింది. 2017లో రూ.14,000 కోట్ల నుంచి రూ.42,250 కోట్లకు చేరుకున్నది. 'మా ప్రాంతంలో మద్యం దుకాణాలు పెరుగుతున్న కారణంగా ఎక్కువ మంది పురుషులు దానికి బానిసలవుతున్నారు. గత ఆరు నెలల్లో నలుగురు వ్యక్తులు మరణించారు. భర్త చనిపోయిన తర్వాత ఇంటి నిర్వహణ భారం భార్యదే. కానీ వచ్చే కొద్దిపాటి సంపాదనతో పిల్లలను ఎలా చదివించగలుగుతాం?' అని డాలీ ప్రశ్నించారు. మల్కాపూర్లోని ఇటుక బట్టీల వద్ద ఉన్న మహిళలు కొందరు కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం తమకు ఇంకా అందలేదని మల్కాపూర్ గ్రామస్తులు చెప్పారు. 'పోలింగ్ రోజున, మా గ్రామం నుంచి ఒక ట్రాక్టర్ పోలింగ్ బూత్కు వెళ్తుంది. కానీ అది పురుషులతో నిండి ఉంటుంది. మేము వారితో ఎలా ప్రయాణించగలం? ఇది మమ్మల్ని ఓటు వేయకుండా నిరుత్సాహపరుస్తుంది' అని మహిళా ఓటర్లు వాపోయారు. ఖాస్పురా గ్రామంలో మహిళలు కనెక్టివిటీ సరిగా లేదని కొందరు మహిళలు ఫిర్యాదు చేశారు.లక్ష్మి త్యాగి అనే 65 ఏండ్ల వృద్ధుడు మాట్లాడుతూ.. గ్రామాన్ని పోలింగ్ స్టేషన్కు కలిపే రహదారి లేదు అని చెప్పాడు. వైశాలి త్యాగి అనే యువతి(24) మాట్లాడుతూ.. 'ఈ గ్రామంలోని చాలా మంది యువతులలాగే నేను కూడా గ్రాడ్యుయేట్. కానీ రవాణా సౌకర్యం లేకపోవడంతో కెరీర్ను కొనసాగించలేక పోతున్నాం. అలాంటప్పుడు మన చదువు వల్ల ఉపయోగం ఏమిటి? మోడీ ప్రభుత్వం మాలాంటి మహిళల కోసం ఎందుకు రహదారిని నిర్మించలేదు?' అని సదరు యువతి ప్రశ్నించారు.

# అణచివేతల భారతం


- ముస్లిం సమాజంపై పెరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు
- గో రక్షణ, లవ్ జిహాద్ పేరుతో దాష్టీకాలు
- దిగజారుతున్న మైనారిటీల ఆర్థిక పరిస్థితులు
- క్రైస్తవులనూ వేధిస్తున్న హిందూత్వ శక్తులు




న్యూఢిల్లీ : నరేంద్ర మోడీ పాలనలో ముస్లింలు, క్రైస్తవులు, దళితులు, ఇతర వెనుకబడిన తరగతుల వారు అన్ని రకాలుగా అణచివేతకు గురయ్యారు. 2011 జనాభా లెక్కల ప్రకారం దేశ జనాభాలో 14.2 శాతం మంది ముస్లింలు ఉన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సబ్కా సాత్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్ వంటి పెద్ద పెద్ద మాటలు ఎన్ని చెబుతున్నప్పటికీ వారి అణచివేత స్పష్టంగా కన్పిస్తోంది.

బీజేపీలో ఒక్క ముస్లిం ఎంపీ లేరు

ప్రస్తుతం పార్లమెంట్ ఉభయసభల్లో బీజేపీకి 395 మంది సభ్యులు ఉన్నారు. అయితే వీరిలో ఒక్క ముస్లిం కూడా లేరు. మోడీ క్యాబినెట్లోని 57 మందిలో ఒక్కరు కూడా ముస్లిం మంత్రి లేరు. ఇక గత పది సంవత్సరాల్లో ముస్లింలపై జరిగిన దౌర్జన్యాల విషయానికి వస్తే 2019లో దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన హింసను ప్రధానంగా ప్రస్తావించాలి. అప్పుడు నూతన పౌరసత్వ సవరణ చట్టానికి (సీఏఏ) వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన జరిగింది. హ్యూమన్ రైట్స్ వాచ్ సంస్థ ప్రకారం ఆ నిరసన అనంతరం చెలరేగిన హింసాకాండలో 53 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో 38 మంది ముస్లింలే.




లెక్కే లేని 'లవ్ జిహాద్' ఉదంతాలు

ఇక 'లవ్ జిహాద్' ఉదంతాలకైతే లెక్కే లేదు. హిందూ బాలికలను వివాహం చేసుకున్న ముస్లిం యువకులు, వారి కుటుంబాలను లక్ష్యంగా చేసుకొని పెద్ద ఎత్తున దాడులు జరిగాయి. బీజేపీ ప్రభుత్వం హిందూ జాతీయతావాద గ్రూపులకు పెత్తనం ఇచ్చిందని, అవి ముస్లింలను బెదిరించడం, వేధించడం, వారిపై దాడి చేయడం వంటి చర్యలకు పాల్పడ్డాయని హ్యూమన్ రైట్స్ వాచ్ సంస్థ తెలిపింది. పోలీసులు, న్యాయస్థానాలు వంటి స్వతంత్ర సంస్థలు కూడా అధికార పార్టీ చెప్పినట్లు నడుచుకున్నాయని ఎత్తిచూపింది.

దిగజారిన ఆర్థిక స్థితిగతులు

మైనారిటీ ముస్లింల ఆర్థిక పరిస్థితులను గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరమే లేదు. మోదీ పాలనలో వారి ఆర్థిక స్థితిగతులు బాగా దిగజారాయి. 2006లో రాజేందర్ సచార్ కమిటీ ముస్లింల ఆర్థిక పరిస్థితిని ఓ పద్ధతి ప్రకారం మదింపు చేసింది. ఆ కమిటీ ఏం చెప్పిందంటే%ొ%దేశంలో ముస్లింలు అత్యంత పేదరికంలో జీవిస్తున్నారు. మొత్తం మీద వారి పరిస్థితి ఎస్సీ, ఎస్టీల కంటే కొంచెం మెరుగ్గా ఉంది. పట్టణ ప్రాంతాల్లో మాత్రం దారుణంగా ఉంది. ఎన్ఎస్ఎస్ఓ గణాంకాల ప్రకారం 2004-05లో దేశ జనాభాలో 22.7 శాతం మంది అంటే 25.1 కోట్ల మంది పేదలే. ఎస్సీ, ఎస్టీల్లో 35 శాతం మంది, ముస్లింలలో 31 శాతం మంది పేదరికంతో బాధపడుతున్నారు. అన్ని మతాల వారు జీవించే ప్రాంతాల్లో ముస్లింలకు నివాస గృహాలు దొరకడమే కష్టమవుతోంది'%ొ% 2006 కంటే ఇప్పుడు పరిస్థితులు మరింత దిగజారాయని వేరే చెప్పాల్సిన అవసరం లేదు.

హిందూత్వ శక్తుల ఆగడాలు

క్రైస్తవ సమాజం కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. 1999లో గ్రహం స్టీవర్ట్ స్టెయిన్స్ అనే పాస్టర్ను సజీవ దహనం చేశారు. ఒడిషాలోని కాంధమాల్లో 2008లో అత్యంత క్రూరమైన ఘటనలు జరిగాయి. హిందూత్వ శక్తులు బరితెగించి క్రైస్తవ సమాజంపై దాడి చేశాయి. దీనిపై విచారణ కోసం రిటైర్డ్ న్యాయమూర్తి ఏపీ షా నేతృత్వంలో నేషనల్ పీపుల్స్ ట్రిబ్యునల్ ఒక జ్యూరీని నియమించింది. కాంధమాల్లో జరిగిన ఘటనలు దేశానికే తలవంపులు తెచ్చాయని, అక్కడ మానవత్వం పూర్తిగా మంటగలిసిందని జ్యూరీ తెలిపింది. ఆ హింసాకాండలో సుమారు 100 మంది క్రైస్తవులు ప్రాణాలు కోల్పోగా 300 చర్చిలు ధ్వంసమయ్యాయి.

23 రాష్ట్రాల్లో ఈ తరహా హింసాత్మక ఘటనలు జరిగాయని, మూడు రాష్ట్రాల్లోని 13 జిల్లాల్లో భయానక వాతావరణాన్ని సృష్టించారని, క్రైస్తవాన్ని ఆచరించాలంటేనే భయపడే పరిస్థితి కల్పించారని సిటిజన్స్ ఫర్ జస్టిస్ అండ్ పీస్ సంస్థ తెలిపింది. క్రైస్తవులు నివసించడానికి అత్యంత ప్రమాదకరంగా పరిణమించిన దేశాల్లో భారత్ 10వ స్థానంలో ఉన్నదని ఓపెన్ డోర్స్ సంస్థ చెప్పింది.

బుజ్జగింపు రాజకీయాలు

క్రైస్తవుల్లో నెలకొన్న భయాందోళనలను తొలగించేందుకు ప్రధాని మోడీ గత సంవత్సరం బుజ్జగింపు ప్రయత్నాలు ప్రారంభించారు. కొందరు క్రైస్తవ మత గురువులను డిసెంబర్ 25న ఆహ్వానించి వారితో చర్చలు జరిపారు. క్రైస్తవ సమాజం చేస్తున్న సేవలను కొనియాడారు. దేశంలో అట్టడుగు వర్గాల వారిని వలలో వేసుకోవడానికి బీజేపీ పలు అనుబంధ సంస్థలను ఏర్పాటు చేసింది. దళితులను ఆకర్షించడానికి ఏర్పాటు చేసిన సామాజిక్ సంరాష్ట్ర మంచ్ వాటిలో ఒకటి. ముస్లింలలోని షియాలు, పస్మందాలు, సూఫీ తెగల వారి ఓట్ల కోసం రాష్ట్రీయ ముస్లిం మంచ్ అనే సంస్థను కూడా స్థాపించింది. బీజేపీ నేతలు ఎన్ని హామీలు ఇచ్చినప్పటికీ అట్టడుగు వర్గాల వారు వాటిని పెద్దగా పట్టించుకోవడం లేదు. వారి ఆగ్రహం లోక్సభ ఎన్నికల్లో ప్రతిబింబిస్తుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

గో రక్షణ పేరుతో%ొ

%మాంసం రవాణా, విక్రయాలు చేసిన ముస్లింలపై గో సంరక్షణ పేరిట దేశంలో పెద్ద ఎత్తున దాడులు జరిగాయి. దాద్రీ నుండి జునాయిడ్ వెళుతున్న ఓ రైలులో ఓ వ్యక్తిపై దాడి చేసి హింసించారు. ఆ తర్వాత ఇలాంటి కేసులు సుమారు వంద వరకూ నమోదయ్యాయి. ఇలాంటి దాడుల్లో 97 శాతం నరేంద్ర మోడీ ప్రభుత్వం 2014 మేలో అధికారంలోకి వచ్చిన తర్వాతే జరిగాయని బిజినెస్ స్టాండర్డ్ పత్రిక తెలిపింది. గో సంబంధమైన 63 కేసులు నమోదైతే వాటిలో 32 ఘటనలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో చోటుచేసుకున్నవేనని ఆ పత్రిక వివరించింది.



# మృణాల్ .. డిజైనర్ లుక్ మైండ్ బ్లాక్

మృణాల్ .. డిజైనర్ లుక్ మైండ్ బ్లాక్ రంగుల ప్రపంచంలో కెరీర్ కావాలనుకుంటే ఔత్సాహిక తారలు ఎలా ఉండాలో నిన్ననే ఓ ఇంటర్వ్యూలో చెప్పింది మృణాల్ ఠాకూర్. ఇక్కడ ముద్దు పెట్టుకోవడానికి లేదా ఘాటైన సన్నివేశాల్లో నటించడానికి వెనకాడితే అవకాశాలు రావని కూడా చెప్పింది. ఈ విషయంలో తన పేరెంట్ ని ఒప్పించేందుకు చాలా ప్రయాసలు పడ్డానని, చివరికి ట్రాక్ లోకి వచ్చారని కూడా వెల్లడించింది. / ముద్దు సన్నివేశాలకు నో చెప్పడం వల్లనే తాను చాలా అవకాశాలు కోల్పోయానని మృణాల్ వెల్లడించింది. ఈ రంగంలో రాణించాలంటే పట్టు విడుపు ఉండాలని చెప్పింది. అంతేకాదు.. ఇటీవల తనలోని ఫ్లెక్సిబిలిటీ సోషల్ మీడియాల్లో బహిర్గతమవుతూనే ఉంది. ఫోటోషూట్ల పరంగాను తనలోని పట్టు విడుపు బయటపడింది. మునుపటితో పోలిస్తే మృణాల్ లోని హాట్ కంటెంట్ ఎలివేషన్ అమాంతం పెరిగిందని అభిమానులు గ్రహిస్తున్నారు. ప్రపంచంలో ఎలా ఉండాలో మృణాల్ ని చూసి నేర్చుకోవాలి. ఈ బ్యూటీ గతంలో కంటే హాట్ ఫోటోషూట్లతో విరుచుకుపడుతోంది. తాజాగా సిల్వర్ కలర్ బ్లౌజ్.. సిల్వర్ గోల్డ్ మిశ్రమ కాంతితో రూపొందించిన ప్రత్యేక చీరలో తళతళా మెరిసిపోతున్న ఫోటోలను షేర్ చేసింది. మృణాల్ ఈ ప్రత్యేకమైన డిజైనర్ శారీ లుక్ లో ఎంతో స్పెషల్ గా కనిపిస్తోంది. మిలమిలా మెరుస్తున్న ఆ అందమైన కళు ్ల... చెవులకు ఎంపిక చేసిన డ్రెస్ తో పాటుగా కాంబినేషన్ జూకాలు కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. - ఉఫ్.. మృణాల్ ఖచ్చితంగా అందరికంటే అందంగా ఉంటారు.. కైసా లాగా యే లుక్?- చేసిఅంటూ ఈ ఫోటోషూట్ న వ్యక్తి సరదాగా వ్యాఖ్యానించారు.అమీర్ అసఖ్రానీ మృణాల్ ని ఇలా కెమెరాలో బంధించారు. దీనికి ఒక అభిమాని స్పందిస్తూ.. గ్లోరియస్ ఏంజెల్ అంటూ పొగిడేశాడు. హాయ్ నాన్న, ఫ్యామిలీ స్టార్ చిత్రాల తర్వాత మృణాల్ మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది.



# అందాల జలకన్య



అందాల జలకన్య కన్నడ మూవీ శంకర్ ఐపీఎస్ సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ కేథరిన్ తెర్సా. ఈ అమ్మడు కన్నడం తో పాటు తెలుగు మరియు తమిళం భాషల్లో కూడా సినిమాలు చేసి మంచి గుర్తింపును దక్కించుకుంది. టాలీవుడ్ లో ఎన్నో సినిమాల్లో నటించిన ఈ అమ్మడికి ఇప్పటికి కూడా మంచి క్రేజ్ ఉంది. / ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా కాలం అయినా కూడా ఈ అమ్మడు ఇంకా ఏదో ఒక భాష లో సినిమాలు చేస్తూ కెరీర్ ను నెట్టుకు వస్తుంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఒక హీరోయిన్ పదేళ్ల పాటు సినిమా ఇండస్ట్రీలో కొనసాగడం అంటే మామూలు విషయం కాదు. ఈ అమ్మడి అందమే ఇన్నాళ్ల ఇండస్ట్రీ జర్నీకి కారణం అని చెప్పుకోవచ్చు. రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ ఆకట్టుకునే ఈ అమ్మడు మరోసారి తన అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. ఈసారి జలకన్య వేషంలో కన్నుల విందు చేసింది. స్విమ్మింగ్ పూల్ లో ఈ అమ్మడు స్విమ్ చేస్తూ కనిపించింది. తడిసిన అందాలతో కేథరిన్ తెర్సా ఫోటోలకు ఇచ్చిన ఫోజ్ లకు కుర్రకారు ఫిదా అవుతున్నారు. మొదటి సినిమాతో పోల్చితే కేథరిన్ ఇప్పుడు ఇంకాస్త అందంగా ఆకర్షణీయంగా తయారు అయ్యిందని, వయసు పెరుగుతున్నా కొద్దీ ఈ అమ్మడి అందం పెరగడం విడ్డూరంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ అమ్మడి సినిమాల విషయానికి వస్తే... తెలుగు లో ఈ మధ్య కాలంలో వరల్డ్ ఫేమస్ లవర్, భళా తందానా, బింబిసార, మాచర్ల నియోజకవర్గం సినిమాలతో పాటు పలు సినిమాల్లో ముఖ్య పాత్రల్లో నటించడంతో పాటు కొన్ని సినిమాల్లో ఐటం సాంగ్స్ ని కూడా చేసింది.

# జ్యోతి రాయ్ గ్లామర్ బ్లాస్ట్.. అలా చూస్తూ!





జ్యోతి రాయ్ గ్లామర్ బ్లాస్ట్.. అలా చూస్తూ! కన్నడ బ్యూటీ జ్యోతి రాయ్.. ఒకే ఒక్క సీరియల్ తో రెండు తెలుగు రాష్ట్రాల్లో సూపర్ క్రేజ్ దక్కించుకుంది. మంచి ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. గుప్పెడంత మనసు సీరియల్ లో రిషి, వసుధార ఎంత ఫేమస్ అయ్యారో.. ఆమె పోషించిన జగతి పాత్ర కూడా అంతే ఫేమస్ అయ్యింది. చీరకట్టుతో అమ్మ పాత్రలో, టీచర్ పాత్రలో ఎంతో పద్ధతిగా కనిపించింది. తన యాక్టింగ్ తో అందరి దృష్టిని ఆకర్షించింది. అయితే సినిమాలు, వెబ్ సిరీసులతో ఫుల్ బిజీ అవడంతో ఆ సీరియల్ నుంచి తప్పుకుంది జ్యోతి రాయ్. ఆమె పాత్రను రీప్లేస్ చేయడం ఇష్టం లేని మేకర్స్.. ఆ క్యారెక్టర్ ను చంపేసి ఆమె స్నేహితురాలి పాత్ర అంటూ అనుపమ అనే మరో క్యారెక్టర్ ను క్రియేట్ చేశారు. జ్యోతి రాయ్ లాగా ఆ రోల్ కు ఇంకెవరూ సెట్ కారని అలా చేసినట్లు టాక్. ఇటీవల ఓ యంగ్ డైరెక్టర్ ను రెండో పెళ్లి చేసుకుని కొత్త లైఫ్ స్టార్ట్ చేసింది జ్యోతి రాయ్.ఇక గత కొన్ని రోజుల నుంచి జ్యోతి రాయ్ సోషల్ మీడియాను ఓ రేంజ్ లో షేక్ చేస్తోంది. నెట్టింట హీట్ పుట్టించే ఫోటో షూట్స్ తో కుర్రకారును మైమరిపిస్తుంటోంది. తన అందాల ప్రదర్శనతో నెటిజన్లను నిద్ర పట్టకుండా చేస్తుంటోంది. పొట్టి బట్టలు, ట్రెండీ ఔట్ ఫిట్స్ లో వయ్యారాలు ఒలకబోస్తుంటోంది. తన గ్లామర్ షోతో నెటిజన్లను ఫిదా చేస్తుంటోంది. ఇటీవల కొత్త ఫొటోస్ ను ఇన్ స్టాలో షేర్ చేసింది జ్యోతి రాయ్. పొట్టి నిక్కరు, చిన్న టాప్ వేసుకున్న జ్యోతి రాయ్.. సోఫాలో కూర్చుని అందాలు ఆరబోసింది. బ్యాక్ గ్రౌండ్ లో ట్రెండీ మ్యూజిక్ పెట్టింది. తన చూపులతోనే మాయ చేస్తోంది. అదిరిపోయే పోజు ఇచ్చి సెగలు పుట్టిస్తోంది. ప్రస్తుతం వైరల్ గా ఆమె ఫోటోలను చూసి నెటిజన్లు చూపు తిప్పుకోలేకపోతున్నామని కామెంట్లు పెడుతున్నారు. పర్ఫెక్ట్ హీరోయిన్ మెటీరియల్ అంటూ సందడి చేస్తూ లైకుల వర్షం కురిపిస్తున్నారు. మాట రాని మౌనమిది, శుక్ర సినిమాల డైరెక్టర్ సుకు పూర్వాజ్ ను జ్యోతి రాయ్ రెండో పెళ్లి చేసుకుంది. ఏ మాస్టర్ పీస్ సినిమాను పూర్వాజ్ తెరకెక్కించగా.. జ్యోతి రాయ్ నటించింది. మూవీ టైమ్ లో ప్రేమలో పడి ఆయనను వివాహం చేసుకుంది. పెళ్లి తర్వాత అమ్మడు నెట్టింట మరింత యాక్టివ్ గా ఉంటోంది. తన లుక్స్ తో కన్నడ ఇండస్ట్రీకి చెందిన మేకర్స్ దృష్టిని ఆకర్షిస్తోంది. మరి ఈ బ్యూటీ కెరీర్ ఎలా ఉంటుందో చూడాలి



# అందాల రకుల్ కవ్వింపులు

అందాల రకుల్ కవ్వింపులు కన్నడ సినిమా గిల్లీ తో ఇండస్ట్రీకి పరిచయం అయిన ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్ టాలీవుడ్ లో 2011 లో కెరటం అనే సినిమాతో అడుగు పెట్టింది. 2013 లో వచ్చిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ సినిమాతో సక్సెస్ ను దక్కించుకుని స్టార్ ఫిల్మ్ మేకర్స్ దృష్టిలో పడి వరుసగా పెద్ద హీరోల సినిమాలు చేసి టాప్ హీరోయిన్ గా నిలిచింది. / ఒకానొక సమయంలో మహేష్ బాబు సినిమాకు డేట్లు ఇవ్వలేనంత బిజీగా రకుల్ సినిమాలు చేసింది. అలాంటి రకుల్ మళ్లీ ఈ మధ్య అవకాశాలు లేక ఢీలా పడింది. అవకాశాలు లేకున్నా అందాల ఆరబోత విషయంలో మాత్రం ఈ అమ్మడు ఏమాత్రం తగ్గడం లేదు. ఆకట్టుకునే అందాలతో ఈ అమ్మడు నెట్టింట సందడి చేస్తూనే ఉంది. తాజాగా మరోసారి ఏంజిల్ మాదిరిగా వైట్ డ్రెస్ లో మెరుస్తూ క్లీ వేజ్ షో చేస్తూ, కవ్విస్తున్న రకుల్ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈ స్థాయిలో అందాల ఆరబోత చేస్తుంది కనుక ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్ కు నెట్టింట బాలీవుడ్ స్టార్ హీరోయిన్స్ కి ఉన్న స్థాయిలో ఫాలోయింగ్ ఉంది అనడంలో సందేహం లేదు. తాజా ఫోటో షూట్ లోని ఫోటోలు చూస్తూ ఫ్యాన్స్ మరియు సినీ జనాలు ఇంతటి అందగత్తెకు దక్కాల్సిన ఆఫర్లు దక్కడం లేదు అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ముందు ముందు అయినా రకుల్ మళ్లీ సినిమాలతో బిజీ అవుతుందనే అభిప్రాయం ను కొందరు వ్యక్తం చేస్తున్నారు. పెళ్లి తర్వాత కూడా ఈ అమ్మడు అందాల ఆరబోత విషయంలో తగ్గడం లేదు. ఇదే జోష్ తో సినిమా ఇండస్ట్రీలో కూడా ఈ అమ్మడు కొనసాగే అవకాశాలు ఉన్నాయి. కనుక పెళ్లి అయ్యింది కదా అని ఈ అమ్మడిని ఫిల్మ్ మేకర్స్ పక్కన పెట్టవద్దు అని అభిమానుల నుంచి విజ్ఞప్తి వినిపిస్తుంది. మరి రకుల్ మళ్లీ అక్కడ, ఇక్కడ బిజీ అయ్యేనా చూడాలి.

# సైడ్ యాంగిల్ అందం అదుర్స్





సైడ్ యాంగిల్ అందం అదుర్స్ బాలీవుడ్ ప్రేక్షకులకు సుపరిచితురాలైన మహిరా శర్మ ఏక్తా కపూర్ తో 2018 లో అరంగేట్రం చేసింది. గత ఏడాది వచ్చిన లెహంబర్గిన్ని లోని నటనకు గాను విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది. అంతే కాకుండా గత ఏడాది వెబ్ షో బజావో లో కూడా సందడి చేసి ఓటీటీ ప్రేక్షకులను ఉర్రూతలూగించిన విషయం అందరికి తెల్సిందే. / బుల్లి తెర సూపర్ హిట్ రియాల్టీ షో హిందీ బిగ్ బాస్ సీజన్ 13 లో కూడా ఈ అమ్మడు సందడి చేసింది. అంతే కాకుండా సీజన్ లో మహిరా ఫైనలిస్ట్ గా కూడా నిలిచింది. బిగ్ బాస్ కి ముందు కూడా బుల్లితెర ప్రేక్షకులకు మహిరా వినోదాల విందును సీరియల్స్ ద్వారా అందించి ఆకట్టుకుంది. నాగిన్, ఏక్తా కపూర్ షో లతో పాటు ఎన్నో మ్యూజిక్ వీడియోల్లో కనిపించింది. రెగ్యులర్ గా సోషల్ మీడియాలో అందాల ఆరబోత చేస్తూ నెటిజన్స్ ను ఆకట్టుకునే మహిరా మరోసారి తన క్లీ వేజ్ షో అందాలను చూపిస్తూ ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది. ఈసారి సైడ్ యాంగిల్ లో స్కిన్ షో చేసి చూపు తిప్పుకోనివ్వడం లేదు. ముద్దుగుమ్మ మహిరా శర్మ యొక్క ఈ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నటిగా మెల్ల మెల్లగా ఇండస్ట్రీలో బిజీ అవుతున్న ఈ అమ్మడు ఇప్పుడు సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం ద్వారా సినిమాలతో కూడా బిజీ అయ్యే అకవాశాలు ఉన్నాయి. ఇన్ స్టా గ్రామ్ లో ఏకంగా 7.8 మిలియన్ ల ఫాలోవర్స్ ను కలిగి ఉన్న మహిరా శర్మ ఒక్క ఫోటో షేర్ చేస్తే లక్షల మంది లైక్స్ చేయడంతో పాటు నెట్టింట ఆ ఫోటోలు తెగ షేర్ అవుతూ ఉంటాయి.ీకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్స్ జాబితాలో మహిరా ఉంది.